ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-5-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 112 పేజీలు: 10+4 వెల: 6.50


హింసను వీడుతున్న ఈశాన్యం: ప్రధాని మోడీ

రాజీనామా యోచనలో బంగ్లాచీఫ్ యూనస్

5




శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో నాస్‌కామ్‌తో ఎంఒయు ఒప్పంద పత్రాలు మార్చుకొంటున్న ఉన్నత విద్యా మండలి అధికారులు

# నైపుణ్య రాజధానిగా హైదరాబాద్

## నాస్‌కామ్‌తో ఉన్నత విద్యామండలి ఎంఒయు

### యేటా లక్ష మందికి శిక్షణ: మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీతోపాటు ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ఎమర్జింగ్ టెక్నాలజీలో స్కిల్స్ నేర్చుకోవడం ఇకపై సులభతరం కానుంది. ఎమర్జింగ్ టెక్నాలజీలలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి (టిజిసిహెచ్ఈ), నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ (నాస్‌కామ్)/ ఐటి-ఐటిఈఎస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్‌తో అవగాహన ఒప్పందం (ఎంఓయు) చేసుకుంది. తెలంగాణ ప్రభుత్వ సమాచార సాంకేతిక పరిజ్ఞానం, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్లు, పరిశ్రమలు,వాణిజ్య శాఖ >>2

# మీకోసం ఉన్నా..

## ప్రజల అభివృద్ధి కోసం రౌండ్ ది క్లాక్ పనిచేస్తున్నా..



అర్హులకు చెక్కులు పంపిణీ చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు దామోదర, సురేఖ

రాష్ట్రానికి నిధుల కోసం ప్రధానిని ఎన్నిసార్లయినా కలుస్తా

సింగూర్ ప్రాజెక్టును టూరిజం హబ్‌గా మారుస్తా

నిమ్జ్ భూనిర్వాసితులకు ఇళ్లు

జహీరాబాద్‌లో సిఎం రేవంత్



శుక్రవారం జహీరాబాద్ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం రేవంత్

**జహీరాబాద్, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధికి రౌండ్‌ద క్లాక్‌గా (24 గంటలు) ప్రజల కొరకు పని చేస్తానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్ పట్టణ శివారులో జాతీయ రహదారి పక్కలో ఏర్పాటు చేసిన విశ్వగురువు మహాత్మా బసవేశ్వర కాంస్య విగ్రహాన్ని, ఝరాసంగం మండలం మాచ్నూర్ గ్రామంలోని కేంద్రీయ విద్యాలయం నూతన భవనాన్ని సిఎం ప్రారంభించి జహీరాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా చేసిన హామీల మేరకు రైతులనుఅప్పులబాధ నుంచి విముక్తి కలిలించామని పేర్కొన్నారు. రైతు భరోసాని 12 వేలకు పెంచి సహాయం అందిస్తున్నామన్నారు. భూమి లేని రైతులకు సైతం సహాయం అందిస్తున్నామన్నారు. వరి వేసుకుంటే ఉరే అని అనాటి పాలకులు అన్నారని, నేడు వరి పంటకు బోనస్ ఇస్తున్నామన్నారు. 18 నెలల్లో మహాలక్ష్మీ పథకం కోసం 5500 కోట్లు కేటాయించామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే తమ లక్ష్యమని పునరుద్ఘటించారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్‌కి వచ్చిన వారు మన ఆడబిడ్డలు చేసిన వస్తువులను చూశారన్నారు. మహిళలే బస్సులు కొని ఆర్టీసీకి కిరాయికి ఇచ్చేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఇందిరమ్మని ఆదర్శంగా తీసుకుని సోనియమ్మ స్ఫూర్తితో ఆడబిడ్డలు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేస్తామని భరోసా ఇచ్చారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన యువతకు గత పేదళ్లగా ఉద్యోగాలు లేవని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కొరకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని ఎన్ని మార్లు అయిన కలుస్తానని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని రాజకీయలకు అతీతంగా అభివృద్ధి >>2

## నేడు నీతి ఆయోగ్‌కు సిఎం రేవంత్

### తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించే వేదిక




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే23:** ఢిల్లీలో జరిగే నీతిఆయోగ్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొనున్నారు. 2018 తర్వాత తొలిసారిగా నీతిఆయోగ్ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరవుతున్నారు. ఈ మేరకు హైదరాబాద్ నుంచి శుక్రవారం రాత్రి ఢిల్లీకి వెళ్లారు. ఢిల్లీ ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో శనివారం జరిగే నీతిఆయోగ్ సమావేశానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హాజరవుతారు. >>2



## విద్యార్థులు కోటాలోనే ఎందుకు చనిపోతున్నారు!

### రాజస్థాన్ సర్కారును నిలదీసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, మే 23:** ఉన్నత చదువు, ఉద్యోగాల కోచింగ్‌కు ప్రసిద్ధిగాంచిన రాజస్థాన్ కోటాలో విద్యార్థులు ఆత్మహత్య లకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఒత్తిడి కారణంగా గత కొంతకాలంగా విద్యార్థులు తనువు చాలిస్తున్నారు. వసతి గృహాల్లోని ఫ్యాన్లకు ఉరి వేసుకోవడం, విషం తాగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. >>2

## శ్రవణ్ రావు చంచల్‌గూడ జైలుకు

**హైదరాబాద్ మే 23, ప్రభాతవార్త:** చీటింగ్ కేసులో అరెస్టయిన ఫోన్ ట్యాపింగ్ కేసు నిందితుడు శ్రవణ్ రావును సిసిఎస్ పోలీసుల ఒకరోజు కస్టడీ శుక్రవారం ముగిసింది. ఆఖండ ఎంటర్ ప్రైజెస్ అనే సంస్థ అధిపతి ఆకర్ష్ కృష్ణను 6.58 కోట్ల రూపాయలు మోసం చేసిన నేరంపై సిసిఎస్ పోలీసులు శ్రవణ్ రావుపై చీ టింగ్ కేసు నమోదు చేసి అరెస్టు చేయడం తెలిసిందే. ఈ కేసులో రిమాండులో చంచల్‌గూడ జైల్లో వున్న శ్రవణ్ రావును మరింతగా విచారించేందుకు ఐదు రోజుల కస్టడీకి సిసిఎస్ పోలీసులు కోర్టును కోరగా న్యాయమూర్తి ఒకరోజు అనుమతించారు. కోర్టు అనుమతితో శుక్రవారం ఉదయం పది గంటల ప్రాంతంలో సిసి ఎస్ పోలీసులు చంచల్‌గూడ జైలుకు వెళ్లి యశ్రవణ్ రావుకు ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి బషీర్‌బాగ్‌లోని తమ కార్యాలయానికి తరలించారు. >>2




# కరోనా దడ

## ఢిల్లీలో 23 మందికి కొవిడ్ పాజిటివ్

### తెలంగాణలో డాక్టరుకు మహమ్మారి నిర్ధారణ

### కర్ణాటకలో 8 నెలల చిన్నారికి వైరస్

**న్యూఢిల్లీ, మే 23:** దేశంలో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. దేశరాజధాని ఢిల్లీలో ఒకరోజు ఏకంగా 23 కేసులు వెలుగులోకి వచ్చాయి. మొత్తం దేశంలో ఇప్పటివరకూ 257 మంది కరోనా లక్షణాలతో చికిత్సలుపొందుతున్నారు. వారిలో అధికంగా కేరళలో 95 మంది ఉన్నారు. తమిళనాడులో 66 మందికి సోకితే మహారాష్ట్రలో 56 మందివరకూ కరోనాసోకిన బాధితులున్నారు. జ్వరం, జలుబు, గొంతునొప్పి,దగ్గు, ఒళ్లునొప్పులతో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నవారి సంఖ్య అత్యధికంగా పెరుగుతోంది. ఈక్రమంలో కేరళలో కూడా కేసులు భారీగాపెరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోకూడా ఒక్కోకేసు వెలుగులోకి వచ్చాయి.ఇక రాగా కర్ణాటకలో 13మంది, పుదుచ్చేరిలో 10 మందికరోనా లక్షణాలతో చికిత్సలు పొందుతున్నారు. బహిరంగప్రాంతాల్లో మాస్క్‌లు ధరించడంతోపాటు కొవిడ్19ప్రామాణికాలు తప్పనిసరిగా పాటించాలని మార్గదర్శకాలు జారీచేస్తున్నారు. ఈ లక్షణాలున్న వ్యక్తులు వెంటనే వైద్యులను సంప్రదించాలనికోరారు. బెంగళూరులో అయితే ఎనిమిదినెలల చిన్నారికి కొవిడ్ పాజిటివ్ నిర్ధారణకావడంతోవెంటనే ఆసుపత్రికి తరలించి అత్యంత జాగ్రత్తలనడుమ చికిత్సచేస్తున్నారు. కర్ణాటకలోని హోస్కోటేకి చెందిన శిశువును తొలుత ఒకప్రైవేటు ఆసుపత్రిలోచేర్చి తర్వాత కలాసిపాల్యలోని వాణివిలాస్ ఆసుపత్రికి తరలించారు. 22వ తేదీనే ఈ చిన్నారికి పాటిటివ్ వచ్చిందని ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హర్ష్‌గుప్తా తెలిపారు. ఇక తెలంగాణలోకూడా కొవిడ్‌కేసులు బయటపడుతున్నాయి. కూకట్‌పల్లిలో ఒక వైద్యుడికి కరోనా పాజిటివ్ అని తేలింది. ఇక కేరళలో >>2

## భూముల మార్కెట్ విలువ పెంపు

కసరత్తు ప్రారంభించిన అధికారులు

త్వరలోనే సర్కార్ తుదినిర్ణయం

7

# 2 భారీ ప్రాజెక్టులు

## రూ.250 కోట్లతో చిరు ధాన్యాల గ్లోబల్ సెంటర్, రూ. 247 కోట్లతో రైల్వే రక్షా కవచ్ ప్రాజెక్టు హైదరాబాద్‌కు కేంద్రం మంజూరు

### ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం చురుగ్గా స్పందించాలి: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే23:** వివిధ రీసెర్చ్ సంస్థలకు మౌలిక సదుపాయాల కల్పనను కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా చేపడుతోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి తెలిపారు. దేశంలో మిల్లెట్స్ ప్రాధాన్యతను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో అనేక దేశాలతో ఎంవోయూలు కుదుర్చుకుని, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ చర్యలు చేపడుతోం దని పేర్కొంటూ ఈ క్రమంలో తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి మిల్లెట్స్ పరిశోధనా కేంద్రాన్ని కేంద్రం మంజూరు చేసిందని తెలిపారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రూ.250 కోట్లతో 'గ్లోబల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆన్ మిల్లెట్స్'(అంతర్జాతీయ చిరుధాన్యాల కేంద్రం)ను కేంద్ర వ్యవసాయ శాఖ ఏర్పాటు చేయనుందని తెలిపారు. చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ, ఆరోగ్యకరమైన భారత నిర్మాణం కోసం 2023 మార్చి 18న 'పీఎం శ్రీఅన్న' పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఇప్పటికే ఐసిఏఆర్ పరిధిలోని ఐఐఎంఆర్ ఆధ్వర్యంలో మిల్లెట్స్‌పై పరిశోధనలు జరుగుతున్నా యి. ఈ పరిశోధనలను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు కొత్తగా ఏర్పడే గ్లోబల్ సెంటర్ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. ఈకేంద్రం పూర్తిస్థాయిలో పనిచేయడం ప్రారంభించిన తర్వాత, చిరుధాన్యాలపై పరిశోధన, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన వేగంగా జరుగుతుందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు కాబోతున్న ఈ కేంద్రంలో సెంట్రల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ల్యాబ్, ఇంటర్నేషనల్ హాస్టల్, మిల్లెట్స్ మ్యూజియం, రీసెర్చ్ ఫామ్‌లు, ట్రైనింగ్ రూములు, ఇంటర్నేషనల్ గెస్ట్ హౌస్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. >>2

# మరో ఐదుగురు నక్సల్స్ ఎన్‌కౌంటర్



## గడ్చిరోలిలో నలుగురు, సుక్మా జిల్లాలో ఒకరు

### మూడు రోజుల్లో 32 మంది హతం

**చర్ల, మే 23, ప్రభాతవార్త:** టార్గెట్ 2026 మార్చి 31 ని యుద్ధప్రాతిపదికన అమలుచేస్తుంది కేంద్ర ప్రభుత్వం.అనుకున్న సమయానికల్లా ముగింపు పలకాలని భీష్మించుకుంది. వరుసగా మూడురోజుల్లో భద్రతా బలగాలు మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో 32 మంది మావోయిస్టులు మరణించారు. బుధవారం నారాయణ్ పూర్ జిల్లా మాడ్ అడవులలో జరిగిన ఎదురుకాల్పులలో మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్రకమిటి ప్రదాన కార్యదర్శి నంబాల కేశవరావు పార్టీ పత్రిక జంగ్ ఎడిటర్ నాగేశ్వరరావులతో సహా 27 మందిని హతమార్చిన సంఘటన నుండి మావోయిస్టులు కోలుకోకముందే వారిపై మరిన్ని దాడులు జరుగుతున్నాయి.తాజా గా గురువారం బీజపూర్ జిల్లా తుమ్రెల్ అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒక మావోయిస్టు ఒకడిఆర్జి జవాన్ మృతి చెందారు. శుక్రవారం సుక్మా జిల్లా కిష్టారం అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పులలో ఒకమావోయిస్టు మృతి చెందాడు. మహారాష్ట్ర ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులోని గడ్చిరోలీ జిల్లా కవండే నెల్గుండ అటవీప్రాంతంలోని >>2

# కెసిఆర్ దేవుడే..

## కానీ చుట్టూ దెయ్యాలున్నాయి

### పార్టీలోని కొందరు కోవర్టులే లేఖను లీక్ చేశారు: కవిత

### అమెరికా నుంచి రాక



శుక్రవారం శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద మీడియాతో ఎమ్మెల్సీ కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే23:** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తాను రాసిన లేఖ లీక్ కావడంపై ఎమ్మెల్సీ కవిత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్‌ను దేవుడితో పోల్చిన ఆమె,ఆయన చుట్టూ కొందరు దెయ్యాలు ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కేసీఆర్‌కు లేఖ రాసిన మాట వాస్తవమేనని కవిత అంగీకరించారు. తన లేఖపై మీడియాకు క్లారిటీ ఇస్తూ సుమారు రెండు వారాల క్రితమే ఈ లేఖ రాసినట్లుఆమెతెలిపారు. అయితే, ఆ లేఖలో తన వ్యక్తిగత ఎజెండా >>2




# తెలంగాణకు మరో 12 ఐపిఎస్ పోస్టులు

## సిఎం విజ్ఞప్తితో నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్రం

### బిఆర్ఎస్ హయాంలో ఫలించని యత్నాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే23:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలు ఫలితాలనిస్తున్నాయి. కంటోన్మెంట్ భూముల నుంచి మొదలు ఒక్కటొక్కటిగా కేంద్రం నుంచి సాధించుకోవాల్సిన అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న విజ్ఞప్తులు, సంప్రదింపులు సాకారమవుతున్నాయని సిఎంఓ కార్యాలయ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణ ఐపీఎస్ క్యాడర్ సంఖ్య 139 నుంచి 151కి కేంద్ర ప్రభుత్వం పెంచింది. రాష్ట్ర విభజన అనంతరం కేటాయించిన ఐపీఎస్ అధికారులు రాష్ట్ర అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని ఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలకు పలుసార్లు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణకు అదనంగా 29 మంది ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలకు పలుమార్లు లేఖలు సమర్పించారు. దేశంలోనే ప్రధాన అయిదు నగరాల్లో హైదరాబాద్ ఉండడం, నానాటికీ పెరుగుతున్న డ్రగ్స్, సైబర్ నేరాలు, పట్టణీకరణ నేపథ్యంలో ఐపీఎస్ అధికారుల సేవలు అవసరమని ప్రధానమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రికి సిఎం రేవంత్‌రెడ్డి వివరించారు.తెలంగాణకు అదనంగా ఐపీఎస్ అధికారుల పోస్టులు రాబట్టడంలో పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రధానమంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రులను కలిసిన ప్రతిసారి ఐపీఎస్ క్యాడర్ పోస్టుల పెంపుపై సిఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఐపీఎస్ క్యాడర్ పెంపు విషయంలో కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన సందేహాలకు రాష్ట్ర ప్రభుత్వం సుదీర్ఘమైన వివరణలు ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి.. సమర్పించిన వివరాలతో సంతృప్తి చెందిన కేంద్ర ప్రభుత్వం... తెలంగాణకు అదనంగా 12 ఐపీఎస్ క్యాడర్ పోస్టులు పెంచుతూ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇందులో సీనియర్ డ్యూటీ పోస్టులను 83కి పెంచింది. అదే విధంగా >>2




న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అవార్డును అందజేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# కరోనా దడ

>> అయితే 182 మందికి సోకింది. కొట్టాయంలో 57 కేసులురాగా ఎర్నాకుళం 34, తిరువనంతపురంలో 30 కేసులు వెలుగులోకి వచ్చాయి.

**కొవిడ్ కేసులపై రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తం**

**హైదరాబాద్, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రధానంగా దేశ రాజధాని ఢిల్లీలో ఎక్కువ సంఖ్యలో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తోంది. శుక్రవారం ఒక్కరోజే 23 కొవిడ్ కేసులు నమోదు అయినట్లు కేంద్ర అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్ర సర్కార్ అప్రమత్తమైంది. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసినట్టు తెలిసింది. దేశంలో కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. సముహంగా ఉన్న దగ్గర ప్రతిఒక్కరూ మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు, ఒళ్లునొప్పులు ఉంటే తక్షణమే టెస్టులు చేయించుకోవాలని.. పాజిటివ్ నిర్ధారణ అయితే వెంటనే హోమ్ క్వారంటైన్ కావాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 257 మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నట్లు అధికారులు వెల్లడించారు. అధికంగా కేరళ రాష్ట్రంలో 95 మంది, తమిళనాడులో 66, మహారాష్ట్రలో 56 మంది, కర్ణాటకలో 13 మంది, పుదుచ్చేరిలో 10 మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నారు.

# ఎందుకు చనిపోతున్నారు!

>> ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆత్మహత్యలను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. ఇది చాలా ఆందోళకరమైన విషయం అంటూ రాజస్థాన్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యింది. విద్యార్థుల ఆత్మహత్యలు కోటాలో మాత్రమే ఎందుకు జరుగుతున్నాయని ప్రశ్నించింది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని నిలదీసింది. వీటిని తేలికగా తీసుకోవద్దన్న ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ ఏడాది కోటాలో ఇప్పటి వరకూ 14 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం తెలిసిందే. విద్యార్థుల ఆత్మహత్యలపై నమోదైన పిటిషన్లపై న్యాయమూర్తులు జేబీ పార్డివాలా, ఆర్ మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ విచారణ చేపట్టింది. విద్యార్థుల మరణాలు చాలా తీవ్రమైన సమస్యగా అభివర్ణించింది. వీటిని తేలిగ్గా తీసుకోకూడదని పేర్కొంది. మీరు ఏం చేస్తున్నట్లు ఇంత మంది పిల్లలు కోటాలో మాత్రమే ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు దీని గురించి మీరు ఆలోచించలేదా అంటూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదిని జస్టిస్ పార్డివాలా ప్రశ్నించారు. 'కోటాలో ఇప్పటి వరకూ ఎంత మంది యువ విద్యార్థులు మరణించారు అసలు విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారంటూ కోర్టు ప్రశ్నించింది

# శ్రవణ్ రావు చంచల్‌గూడ జైలుకు

>> అనంతరం సాయంత్రం ఐదు గంటల వరకు విచారించి ఆకర్ష్ కృష్ణను మోసం చేసిన కేసులో మరింత సమాచారం సేకరించారు. ముడి ఇనుము కొనుగోలుకు సంబంధించి ఆఖండ ఎంటర్ ప్రైజెస్ అనే సంస్థ మధ్య జరిగిన ఒప్పందాన్ని శ్రవణ్ రావు ఏకపక్షంగా ఉల్లంఘించి మోసం చేసినట్లు సిసిఎస్ పోలీసులు మరిన్ని ఆధారాలు సేకరించారు. ఈ ఆధారాలను శ్రవణ్ రావు ముందుంచిన సిసిఎస్ పోలీసులు దానికి సమాధానాలు రాబట్టారని తెలిసింది. అయితే పోలీసుల ప్రశ్నల కు శ్రవణ్ రావు వద్ద ఆశించిన మేరకు సమాధానాలు రాలేదని తెలిసింది. కాగా విచారణ తరువాత శ్రవణ్ రావును సిసిఎస్ పోలీసులు నాంపల్లి కోర్టులో హాజ రు పరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# ఐదుగురు నక్సల్స్ ఎన్‌కౌంటర్

>> ఇంద్రావతి నది ఒడ్డున జరిగిన ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇంద్రావతి నది ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ రమేష్ ఆధ్వర్యంలో సి 60 కు చెందిన 12 బృందాలు సిఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించాయి. కవండె నెల్గుండ అటవీప్రాంతంలో మావోయిస్టులు ఎదురుపడటంతో ఇరువర్గాల నడుమ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఈ ఎదురుకాల్పులలో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా వారి మృత దేహాలను భద్రతా బలగాలు స్వాదీన పరుచుకున్నారు. సంఘటనా ప్రాంతం నుండి ఒక ఆటోమెటిక్ కార్గో రైఫిల్, రెండు 303 రైఫిల్స్, ఒక రివాల్వర్, పక వాకీటాకీ, మావోయిస్టు సామగ్రి, విప్లవ సాహిత్యం స్వాదీన పరుచుకున్నారు. తప్పించుకున్న మావోయిస్టుల కొరకు కూంబింగ్ కొనసాగుతున్నట్లు పోలీస్ వర్గాలు తెలిపాయి. మృతిచెందిన వారిలో సన్ను మాస పుంగటి బమ్రాగఢ్ ఏరియా కమిటి మెంబర్ సురేష్ వద్దే వింజో కరుణ అనే ఇద్దరు మహిళలు మృతిచెందినట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు.

# మరో 12 ఐపిఎస్ పోస్టులు

>> స్టేట్ డిప్యూటేషన్ రిజర్వ్ పోస్టులను 20, సెంట్రల్ డిప్యూటేషన్ రిజర్వ్ పోస్టులను 33, లీవ్ రిజర్వ్, జూనియర్ పోస్టులకు 13, ట్రైనింగ్ రిజర్వ్ పోస్టులను 2కు పెంచుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**హైదరాబాద్‌కు 2,000 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించిన కేంద్రం**

ఇదిలా ఉండగా, హైదరాబాద్ నగర విస్తీర్ణం భారీగా పెరగడం... నానాటికీ కాలుష్యం పెరుగుతున్నందున కాలుష్య నివారణతో పాటు ఆధునిక నగర అవసరాలకు తగినట్లు ఎలక్ట్రిక్ వాహనాలు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని పలుమార్లు సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ క్రమంలో ఈ ఏడాది జనవరి 16న ఢిల్లీలో కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి, ఆ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మలతో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ అయిన విషయం తెలిసిందే. పీఎం ఈడ్రైవ్ పథకం కింద హైదరాబాద్ నగరానికి ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించాలని కేంద్ర మంత్రులకు సిఎం విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న డీజిల్ బస్సులకు ఎలక్ట్రిక్ కిట్ అమర్చి రిట్రో ఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చేందుకు అవకాశం ఉన్న విషయాన్ని కేంద్ర మంత్రి కుమారస్వామి దృష్టికి నాటి సమావేశంలో సీఎం తీసుకెళ్లారు. ఎలక్ట్రిక్ బస్సులతో ప్రస్తుతం ఉన్న ఆర్టీసీ డ్రైవర్ల జీవనోపాధి దెబ్బతినకుండా చూడాలని.. అందుకోసమే డీజిల్ బస్సులను రిట్రోఫిట్మెంట్ పద్ధతిలో ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చాలని సిఎం రేవంత్‌రెడ్డి కోరారు. వచ్చే ఏడాది మార్చి నాటికి హైదరాబాద్ నగరంలో ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. నగరంలో కాలుష్యానికి చెక్ పెట్టేందుకు సిఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించినట్లుగా సిఎం కార్యాలయం పేర్కొంది.

# కెసిఆర్ దేవుడే..
## కానీ చుట్టూ దెయ్యాలున్నాయి

>> ఏమీ లేదని, కేవలం పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను మాత్రమే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేశానని స్పష్టం చేశారు. కాగా, కవిత అమెరికా పర్యటన ముగించుకొని శుక్రవారం రాత్రి హైదరాబాద్ తిరిగి వచ్చారు. ఆమెకు తెలంగాణ జాగృతి కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. "ఆ లేఖ నాదే, అందులో నా వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదు. కార్యకర్తల అభిప్రాయాలు మాత్రమే చెప్పాను" అని కవిత పేర్కొన్నారు. అంతర్గతంగా తాను రాసిన లేఖ బయటకు రావడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని వెనుక కచ్చితంగా కుట్ర ఉందని ఆరోపించారు. "కేసీఆర్ దేవుడు.. కానీ, కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయి. అంతర్గతంగా నేను రాసిన లేఖ బయటకు వచ్చిందంటే అర్థం ఏమిటి? నా లేఖ బయటకు వచ్చిందంటే పార్టీలో సామాన్యుల పరిస్థితి ఏంటి?" అంటూ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలోని కొందరు కోవర్టులే ఈ లేఖను లీక్ చేసి ఉంటారని ఆమె అనుమానం వ్యక్తం చేశారు. కెసిఆరే తమ నాయకుడని, ఆయన నాయకత్వంలోనే తామంతా పనిచేస్తామని కవిత పునరుద్ఘాటించారు. అయితే, పార్టీలోని లోపాలను సవరించుకుంటేనే భవిష్యత్తు ఉంటుందని తాను అభిప్రాయపడుతున్నట్లు తెలిపారు. వరంగల్ సభ తర్వాత రెండు వారాల క్రితం నా తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ఓ లేఖ రాశానని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. దీని వెనుక ఎవరూ ఉన్నారో తెలియదని చెప్పారు. నా కుమారుడి గ్రాడ్యుయేషన్ వేడుక పూర్తి చేసుకొని అమెరికా నుంచి వచ్చేలోపు లేఖను బహిర్గతం అయిందన్నారు. నా లేఖ లీక్‌తో కాంగ్రెస్, బీజేపీ సంబరపడుతున్నాయని పేర్కొన్నారు. నేను అంతర్గతంగా కేసీఆర్‌కు రాసిన ఉత్తరం బహిర్గతం కావడం పార్టీలో ఉన్న అందరం ఆలోచించుకోవాల్సిన విషయమని వివరించారు. పార్టీలో ఉన్న నాయకులు అనుకుంటున్న విషయాలే నేను లేఖలో ప్రస్తావించానని స్పష్టం చేశారు. గతంలోనూ నా తండ్రికి అంతర్గతంగా లేఖలు రాశానని చెప్పారు. మా నాయకుడు కేసీఆర్, ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం బాగుపడుతుంది. కేసీఆర్ నాయకత్వంలోనే బీఆర్ఎస్ పార్టీ ముందుకెళ్తుంది. పార్టీలో చిన్న చిన్న లోపాలను చర్చించుకోవాల్సిన అవసరముంది. కోవర్టులను పక్కకు తప్పిస్తే పార్టీ బాగుపడుతుందని కవిత అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 24-05-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
ద్వాదశి రా. 7.17
రేవతి మ. 1.45
వర్జ్యం ఉ. 7.36-9.02
దు.తె. 5.36-7.16
రాహుకాలం - ఉ. 9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఖర్చులు పెరుగుతాయి. భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. శ్రమ పెరుగుతుంది.

**వృషభం :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**మిథునం:** కుటుంబంలో సమస్యలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. బాధలు తప్పవు.

**కర్కాటకం:** దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

**సింహం:** ఆర్థిక లావాదేవీలతో పురోగతి సాధిస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** పనులలో పురోగతి. జీవిత భాగస్వామి నుండి ధనలాభం పొందుతారు. వాహనయోగం.

**తుల :** కుటుంబంలో శుభకార్యాలు. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వనులలో అనుకూలత. ఆకస్మిక ధనలాభం.

**వృశ్చికం:** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

**ధనుస్సు:** పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఋణబాధలు తప్పవు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

**మకరం:** కుటుంబంలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. వ్యవహారాలు మందగిస్తాయి. వాహనయోగం.

**కుంభం:** ప్రముఖుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. ప్రయాణాలు.

**మీనం :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. శ్రమపడ్డా ఫలితం ఉండదు. ఋణవత్తిడులు తప్పవు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మీకోసం ఉన్నా..

>> చేస్తానన్నారు. చెరవు మీద అలిగితే మనకే వాసన వస్తుందన్నారు. నేను మీ కోసం పని చేస్తా, కష్టపడుతానన్నారు. గత ప్రభుత్వ హయాంలో నీమ్జ్ అభివృద్ధి కుంటుపడిందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నీమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచామన్నారు. భూసేకరణను వేగవంం చేశామని చెప్పుకొచ్చారు. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ పనులు ప్రారంభిస్తోందని చెప్పారు. నీమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. జహీరాబాద్ అభివృద్ధి కొరకు ప్రత్యేక సమీక్ష చేసి నిధులు మంజూరు చేస్తామన్నారు ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధి మా ఎజండా అన్నారు. పటాన్‌చెరు మినీ ఇండియా ప్రాంతం, బిహెచ్ఈఎల్, బిడిఎల్, నీమ్జ్, ఇక్రాశాట్ పరిశ్రమలు కాంగ్రెష్ హయాంలో వచ్చినవే అని గుర్తు చేశారు. సింగూరు నుంచి మంజీరా జలాలు హైద్రాబాద్ దాహార్తిని తీరుస్తున్నాయన్నారు.

**-సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్‌గా మారుస్తాం...**

సింగూరు ప్రాజెక్టు టూరిజం హబ్‌గా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామి చేశారు. 15 నెలల్లో తెలంగాణకు 3 లక్షల కోట్లుపెట్టుబడుల్ని తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. జహీరాబాద్ చెరుకు రైతులు సహకారం సంఘంగా ఏర్పడి ముందుకు వస్తే నీమ్జ్‌లో స్థలం కేటాయించి చెరుకు కర్మాగారం ఏర్పాటుకు సహకారం అందిస్తామని చెరుకు రైతులకు తీపి కబురు చెప్పారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులు అసెంబ్లీకి రావాలని మరో మారు సిఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఏరోజు తాను సిఎంగా అహంకారానికి పోలేదని చెప్పారు. ప్రతిపక్షాలు అండగా ఉంటే అద్భుతాలు చేస్తామని హితవు పలికారు. ప్రపంచంలో తెలంగాణని గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా, జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, జహీరాబాద్, నారాయణఖేడ్, ఎల్లారెడ్డి శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు, డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, మదన్‌మోహన్‌రావు, ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, షబ్బీర్ అలీ, ఇండస్ట్రీయల్ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి, సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 2 భారీ ప్రాజెక్టులు

>> అలాగే జీన్ ఎడిటింగ్ గ్రీన్ హౌజ్‌లు, స్పీడ్ బ్రీడింగ్ ల్యాబ్స్, ఫినోమిక్స్ ల్యాబ్స్ వంటి ఆధునిక పరిశోధనా వసతులు అందుబాటులోకి వస్తాయనానరు.. మిల్లెట్స్ సాగు కోసం నాణ్యమైన విత్తనాలను ముఖ్యంగా తెలంగాణ రైతులకు అందించనున్నామని తెలిపారు. రైల్వే భద్రత కోసం కేంద్రం కవచ్ ప్రాజెక్టును తీసుకురావడంపై దృష్టి పెట్టిందని తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో 'కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ప్రారంభం కానుందని పేర్కొన్నారు. తాత్కాలికంగా ఈ కేంద్రానికి రూ. 41 కోట్లు, పూర్తి స్థాయి నిర్మాణానికి రూ.274 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దేశీయంగా అభివృద్ధి చేస్తున్న కవచ్ టెక్నాలజీపై విస్తృత పరిశోధనలను ఈ కేంద్రం చేపట్టనుందని తెలిపారు. రైల్వే పైలట్లు, టెక్నీషియన్లకు క్వాలిటీ శిక్షణ, విద్యాసంస్థలతో భాగస్వామ్యం ద్వారా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు చేపడతారని పేర్కొన్నారు. కవచ్ టెక్నాలజీ అభివృద్ధికి చిన్న, మధ్య స్థాయి కంపెనీలకు అనుమతులు, రీసెర్చ్, డిజైన్, స్పెసిఫికేషన్‌లను పర్యవేక్షించే విధంగా వ్యవస్థ అమలులోకి రానుందన్నారు. అమెరికా, చైనా తర్వాత భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ గల దేశంగా నిలిచిందని, కవచ్ టెక్నాలజీని ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే విధంగా అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైల్వే సిగ్నలింగ్ వంటి అంశాల్లో ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ, సర్టిఫికేషన్ కోర్సులు అందించనున్నామని పేర్కొన్నారు. కవచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (హైదరాబాద్), మదన్ మోహన్ మాలవీయ యూనివర్సిటీ (గోరఖ్‌పూర్), ఎంబీఎం యూనివర్సిటీ (జోధ్‌పూర్) సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. వికసిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఐటీఐల అప్‌గ్రేడేషన్‌కు రూ. 60 వేల కోట్ల వ్యయంతో ప్రణాళిక రూపొందించిందని, ఈ క్రమంలో హైదరాబాద్, భువనేశ్వర్, చెన్నై, కాన్పూర్, లూథియానా వంటి ఐదు నగరాల్లో ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేయనుందన్నారు. ఈ కేంద్రాలు 'ట్రైనింగ్ ఫర్ ట్రైనర్స్' కార్యక్రమంతో పాటు, ఐటీఐలకు అవసరమైన ఆధునిక మౌలిక వసతుల కల్పన కోసం పనిచేస్తాయన్నారు.

**రైతుల సమస్యలు... ధాన్యం కొనుగోలు**

తెలంగాణలో వర్షాల కారణంగా గత వారం రోజులుగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,. పంటలు కళ్లాల్లోనే ఉండిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లపై చురుగ్గా స్పందించాలని చెప్పారు. ప్రతి రైతు నుంచి పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. దానికి సంబంధించిన బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించేలా ఒప్పందం చేసుకుందన్నారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇంకొంత ధాన్యం సేకరించినా, దానికి అవసరమైన పూర్తి వ్యయాన్ని కేంద్రం భరిస్తుందన్నారు. ధాన్యం సేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై రూపాయి కూడా అదనపు భారం ఉండదు. ఖర్చంతా కేంద్ర ప్రభుత్వమే భరిస్తున్నదని, గత అనేక సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వాలే కేంద్ర ప్రభుత్వం తరఫున ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని చెప్పారు. అవసరమైతే అదనపు సెంటర్లు ఏర్పాటు చేసి చివరి ధాన్యపు గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని చెప్పారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎంత సేకరించినా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

# నైపుణ్య రాజధానిగా హైదరాబాద్

>> మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఎమర్జింగ్ టెక్నాలజీలలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి రెండు సంస్థలు ఎంవోయుపై సంతకాలు చేశాయి. తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, నాస్కామ్‌లోని ఐటిఐటీఈఎస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ సీఈఓ డాక్టర్ అభిలాషా గౌర్‌తోపాటు ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్లు ప్రొఫెసర్ ఈ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్, జెఎన్‌టియు వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ టి కిషన్ కుమార్ రెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్ రెడ్డి, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, బాసర ఆర్‌జియుకెటి వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ గోవర్ధన్, నాస్కామ్/ ఐటిఐటిఇఎస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ ప్రతినిధులు ఐటిఐటిఇఎస్ ఎస్ఎస్‌సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సంధ్య చింతల, శ్రీకాంత్ శ్రీనివాసన్, శివ ప్రసాద్ పాల్గొన్నారు. ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, సంస్థల నుండి ఇంజనీరింగ్‌తోపాటు నాన్‌ఇంజనీరింగ్ (అన్ని స్థాయిలు) విద్యార్థులు, అధ్యాపకులకు ఎమర్జింగ్ టెక్నాలజీలలో సంబంధిత నైపుణ్యాలను అప్‌గ్రేడ్ చేయడం లక్ష్యంగా శిక్షణా కార్యక్రమాలను అమలు చేయడం ఈ అవగాహన ఒప్పందం ప్రధాన లక్ష్యం. కీలకమైన డిజిటల్ సామర్థ్యాన్ని పెంపొందించడానికి మైక్రోలెర్నింగ్ కంటెంట్, ఫౌండేషన్, డీప్‌స్కిల్లింగ్ కోర్సులు (ఉచిత, ఫీజు చెల్లింపు రెండు విధాలుగా) ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ అండ్ టెస్టింగ్‌లో ప్రత్యేక ఆఫ్‌లైన్ కోర్సును అందించడం ఈ ఎంవోయు ఉద్దేశం. రాష్ట్రంలో మూడు సంవత్సరాల కాలంలో ఏటా లక్ష మంది అభ్యాసకుల నైపుణ్యాభివృద్ధిని నాస్కామ్ సులభతరం చేయనుంది. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్(ఐటీ సి) అభివృద్ధిలో తెలంగాణ ప్రభుత్వం పోషించిన కీలక పాత్రను నొక్కి చెప్పారు. ప్రతి గ్రాడ్యుయేట్‌కి పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలను అందించడం అనేది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దార్శనికతకి నిదర్శనమని పునరుద్ఘాటించారు. ఈ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి, నాస్‌కామ్/ఐటి-ఐటిఈఎస్ సెక్టార్ స్కిల్స్ కౌన్సిల్ సహకార ప్రయత్నాలను మంత్రి ప్రశంసించారు. విద్యార్థులకు 100 శాతం ఉద్యోగాలు కల్పించే ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు(ఏటిసి)గా మార్చడాన్ని మంత్రి హైలైట్ చేశారు. హైదరాబాద్‌ను భారతదేశ నైపుణ్య రాజధానిగా మార్చాలని మంత్రి నొక్కి చెప్పారు. తెలంగాణలోని విద్యార్థులకు మార్కెట్ డిమాండ్ నైపుణ్యాలను అందించడంతోపాటు తగిన పరిశ్రమ ఇంటర్న్‌షిప్‌లను అందించడం ద్వారా పరిశ్రమ విద్యా సహకారం కొనసాగాలని మంత్రి శ్రీధర్ సూచించారు.




మైసూర్ శాండల్ సోప్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన నటి తమన్నా భాటియాకు వ్యతిరేకంగా శుక్రవారం బెంగళూరులో ఆందోళన చేస్తున్న దృశ్యం

# నేడు నీతి ఆయోగ్‌కు సిఎం రేవంత్

>> భారత్ మండపంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇతర ముఖ్యమంత్రులతో కలిసి అల్పాహారం (బ్రేక్‌ఫాస్ట్) సిఎం రేవంత్‌రెడ్డి తీసుకోనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కలిసి గ్రూప్ ఫొటో కార్యక్రమంలో పాల్గొననున్నారు. వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్ ఎజెండాగా ఏర్పాటు చేసిన నీతి అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్‌లో తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆయన ఆవిష్కరించనున్నారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం సాధించదల్చుకున్న లక్ష్యాలు, పాలసీలు. సుపరిపాలన విధానాలు. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం అందించాల్సిన సహాయ సహకారాలపై రాష్ట్రం తరఫున ప్రత్యేక నివేదికను సిఎం సమర్పించనున్నారు.. తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పెట్టుబడుల సాధన, మౌలిక వసతుల అభివృద్ధికి తెలంగాణ రైజింగ్‌తో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం... తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడం లక్ష్యంగా పెట్టకుంది. ఐటీ, ఫార్మా, అర్బనైజేషన్‌లో ముందున్న తెలంగాణ ఆ రంగాల్లో మరింత ముందుకు వెళ్లేందుకు ప్రజాప్రభుత్వం చేపడుతున్న చర్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించనున్నారు. ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, డ్రైపోర్ట్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీఆర్‌లుగా మారుస్తూ మౌలిక వసతులు, యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలతో యూనివర్సిటీల ఏర్పాటుపై సీఎం ప్రసంగించనున్నారు. సాగు రంగం అభివృద్ధికి చేసిన రుణమాఫీ, వరికి బోనస్, సంక్షేమంలో భాగంగా అందిస్తున్న సన్న బియ్యం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ.500కే సిలిండర్ సరఫరాలను వివరించనున్నారు. సామాజిక సాధికారితలో భాగంగా ఎస్సీ కులాల ఉప వర్గీకరణ, కులగణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభలో తీర్మానించిన విషయాన్ని సిఎం ప్రస్తావించనున్నారు.



# 'సర్వస్వతి'కి హారతి

శుక్రవారం కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద సర్వస్వతి నదికి హారతి ఇస్తున్న దృశ్యం

# నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్‌రెడ్డి పేరు..
## ముఖ్యమంత్రిపై ఎన్డీఏ ఈసారైనా చర్యలు తీసుకుంటుందా?: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే23:** నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరును ఇడి ప్రస్తావించడం చర్చనీయాంశంగా మారింది. దీనిపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందిస్తూ సిఎం అవినీతి బండారం మొత్తం బయటపడిందని ఎక్స్ వేదికగా విమర్శించారు. యంగ్ ఇండియా సంస్థకు విరాళాలు ఇస్తే పదవులు ఇప్పిస్తానని రేవంత్ రెడ్డి ప్రలోభ పెట్టాడని ఇడి నమోదు చేసిన చార్జిషీట్‌తో సిఎం అవినీతి సామ్రాజ్యం బట్టబయలైందని అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి కాకముందే కాంగ్రెస్ పార్టీ పెద్దలకు వందల కోట్లు కట్టబెట్టిన వ్యవహారం కుండబద్దలు కొట్టినట్టయిందని పేర్కొన్నారు.

వందల కోట్లతో మొదలైన రేవంత్ అవినీతి బాగోతం గత ఏడాదిన్నరలో సిఎం పదవిని అడ్డం పెట్టుకుని ఏకంగా వేల కోట్లకు చేరిందని ఆరోపించారు. దివ్యమైన తెలంగాణని దివాళా తీసి వేల కోట్లు కొల్లగొట్టడం వల్లే ఇడి కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా ఇరుక్కుపోయారని దుయ్యబట్టారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి, పొంగులేటి తరహాలో చీకట్లో బిజెపి పెద్దల కాళ్ల పట్టుకుంటారా..? అని నిలదీశారు. ఇడి కేవలం చార్జిషీటులో పేరు పెట్టడం వరకే పరిమితం అవుతుందా.. లేక రేవంత్ రెడ్డిని విచారణను పిలిచి మొత్తం అవినీతి కుంభకోణాలను కక్కిస్తుందా..? అని ప్రశ్నించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ సారైనా రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకుంటుందా..? లేదా అమృత్ పథకం వంటి స్కామ్‌ల తరహాలో వదిలి పెడుతారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న అని పేర్కొన్నారు.

రాష్ట్ర కాంగ్రెస్‌లో రోజురోజుకూ పేట్రేగిపోతున్న అంతర్గత కుమ్ములాటలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కకావికలమైందని, పెరిగిపోతున్న తిరుగుబాట్లతో సిఎం కుర్చీ ఎప్పుడూ కూలిపోతుందో అనే భయం రేవంత్ రెడ్డిని అడుగడుగునా వెంటాడుతోందని అన్నారు. ఏం చేయాలో తెలియని దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్న కాంగ్రెస్, ముఖ్యమంత్రి, అటెన్షన్ డైవర్షన్ కోసం రోజురోజుకూ చేస్తున్న చిల్లర చేష్టలు, కొత్త కుట్రలకు తెరపడినట్టే అని పేర్కొన్నారు. కమీషన్లు లేనిదే ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క ఫైలు కదలడం లేదని స్వయంగా కేబినెట్ మంత్రి కొండా సురేఖ కుండబద్దలు కొట్టడంతో కాంగ్రెస్ నిర్వాకాలన్నీ వరుసగా వెలుగుచూస్తున్నాయని చెప్పారు. 30 శాతం పర్సెంటేజీలు ఇవ్వనిదే సొంత ప్రభుత్వంలో పనులు కావడం లేదని సాక్షాత్తూ కాంగ్రెస్ ఎంఎల్ఎ అనిరుధ్ రెడ్డి ఆ పార్టీ బట్టలిప్పడంతో కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల ప్రజల ముందు ముఖ్యమంత్రి అవినీతి బాగోతం బట్టబయలు కావడంతో కుడితిలో పడిన ఎలుకలా కాంగ్రెస్ పార్టీ కొట్టుకుంటోందని విమర్శించారు.

# రాష్ట్ర రాజకీయాలపై ఆరా తీసిన రాహుల్

ఢిల్లీలో పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్,మే23,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ శుక్రవారం అఖిలభారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని మర్యాదపూర్వకంగా కలవడంతో ఆయన రాష్ట్ర రాజకీయాలపై ఆరాతీశారు. ఢిల్లీలో ఇందిరా భవన్‌లో తెలంగాణ కుల గణనపై జాతీయ కాంగ్రెస్ నాయకులకు టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్, కొప్పుల రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్నను ఏఐసిసి అగ్రనేత, లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి జాతీయ అధికార ప్రతినిధులు, సీనియర్ నాయకులు దేశ వ్యాప్తంగా ఉన్న ఇతర కాంగ్రెస్ ప్రముఖులు హాజరైనారు. తెలంగాణ కుల గణనను మోడల్‌గా తీసుకోనేలా అనేక అంశాలను స్పృశించామని మహేష్ తెలిపారు. తెలంగాణలో కులగణన ఫలితాల ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి అన్ని రకాల చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. తెలంగాణ కాంగ్రెస్ సర్కారు బిసిల ఆర్థిక సామాజిక అంతరాలు తగ్గించేందుకు కృషిచేస్తున్నదని అలాగే ఎస్సీ వర్గీకరణ కూడా చేపట్టామని తెలిపారు.



## నేడు పాలిసెట్-2025 ఫలితాలు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలిసెట్)-2025 పరీక్ష ఫలితాలు నేడు(శనివారం) విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు మాసబ్‌ట్యాంక్‌లోని విద్యా భవన్‌లో ఫలితాలను విడుదల చేయనున్నట్లు రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రం లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలోని 3 సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికై, ఈ నెల 13న ఉ. 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 వరకు పాలిసెట్-2025 పరీక్షను రాష్ట్ర వ్యాప్తంగా 276 పరీక్ష కేంద్రాలలో స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్, తెలంగాణ, హైదరాబాద్ విజయవంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. మొత్తం 1,06,716 మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా.. వారిలో 98,858 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. బాలురు 57,178 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 53,086 మంది.. బాలికలు 49,538 మంది దరఖాస్తు చేయగా.. వారిలో 45,772 మంది పరీక్షకు హాజరయ్యారు. బాలురు 92.84 శాతం మంది.. బాలికలు 92.40 శాతం మంది పరీక్షలకు హాజరయ్యారు. వారి ఫలితాలను నేడు విడుదల చేయనున్నారు.



## విద్యుత్ ప్రమాణాలు పాటించాలి

మనక్ మంథన్‌లో బిఐఎస్ఐ డైరెక్టర్లు శ్రీకాంత్, సుజాత

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** మనక్ మంథన్ పేరుతో బిఎస్ఐ నగరంలోని బ్రాంచ్ కార్యాలయంలో ఒక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో బిఐఎస్ డైరెక్టర్లు పివి.శ్రీకాంత్, టి. సుజాతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెరుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ప్రమాణాలను పాటించాలన్నారు. ముఖ్యంగా పరిశ్రమ, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఐఎస్ 13340 ఏసీ కెపాసిటర్ల సామర్థ్యం కలిగిన పవర్ సిస్టమ్స్,అదే విధంగా స్వీయ నియంత్రణ 2993 సామార్థ్యం కలిగిన కెపాసిటర్లు, ఐఎస్1709 ఎలక్ట్రిక్ ఫ్యాన్ మోటార్ల కోసం కెపాసిటర్లు సామర్థ్యం నిర్ధారిచేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఆయా సంస్థల ప్రతినిధులు సాంకేతిక అభిప్రాయాన్ని వెల్లడించినట్లు చెప్పారు. ఈ సమావేశం ఆచరణాత్మక సవాళ్లను, భారతీయ ప్రమాణాల నిరంతర మెరుగుదల కోసం సూచనలను పంచుకోవడానికి ఒక ఇంటరాక్టివ్ ప్లాట్‌ఫామ్‌ను అందిస్తుందన్నారు. ఈ మనక్ మంథన్ సెషన్ ప్రమాణాల నాణ్యత, భద్రత, ఔచిత్యాన్ని పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన అడుగు అన్నారు. ప్రామాణిక అభివృద్ధికి సంప్రదింపుల , సమగ్ర విధానానికి బిఐఎస్ నిబద్ధతను బలోపేతం చేసిందన్నారు. ఈ సెషన్‌లో దాదాపు 20 మంది నిపుణులు , వాటాదారుల పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను కలిసే పరిస్థితి కూడా కవితకు లేదా?

లేఖ వెనుక కాంగ్రెస్ కుట్ర ఉందా..?

ఎమ్మెల్సీ కవిత తన తండ్రికి రాసిన లేఖపై ఎంపి డికె అరుణ కౌంటర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మే 23, ప్రభాతవార్త:** తండ్రికి కూతురు లేఖ రాయాల్సిన అవసరం ఏమొచ్చిందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. హైదరాబాదులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె కౌంటర్ వేశారు. కెసిఆర్‌ని కలిసే పరిస్థితి కూడా తన కూతురు కవితకు లేదా అంటూ సెటైర్ వేశారు. అన్న కెటిఆర్‌తో ఉన్న రాజకీయ వైరంలో ఇది భాగమేనా..? అసలీ లేఖ కవిత రాసిందేనా..? రాస్తే ఎలా బయటకు వచ్చింది..? ఎవరు రిలీజ్ చేసారు..? అంటూ ప్రశ్నల మీద ప్రశ్నలు సంధించారు. ఇది పొలిటికల్ ఎత్తుగడ కూడా కావొచ్చనీ, ఈ లేఖ వెనుక కాంగ్రెస్ పొలిటికల్ గేమ్ ఏమైనా ఉందా..? అని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీనే కవిత పేరుతో లేఖ రిలీజ్ చేసిందా..? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. బీజేపీని టార్గెట్ చేస్తే లబ్ధి పొందాలని చూస్తున్నారా..? అలాంటి ఎత్తుగడలు నడవవు అని తేల్చి చెప్పారు. తెలంగాణలో ప్రత్యామ్నాయం బిజెపి పార్టీ అని మరోసారి ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిజెపి అభ్యర్థులని గెలిపించాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని జోస్యం చెప్పారు. ప్రజల్లో బిజెపిపై పెరుగుతున్న విశ్వాసాన్ని ఎవరు ఆపలేరు అన్నారు. బిఆర్ఎస్‌తో బిజెపి కలిసే ప్రసక్తే లేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులను బిఆర్ఎస్ పోటీలో పెట్టకపోవడం అనేది ఇంటర్నల్ విషయమని స్పష్టం చేశారు.

# రాజకీయ వివాదం కాదు.. అవి ఆస్తుల గొడవలు

కెసిఆర్‌కు సలహా ఇచ్చేస్థాయి కవితకు ఉందా?

వందేళ్లయినా కెసిఆర్ కుటుంబం కలిసే ఉంటుంది

ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** కెసిఆర్ మరో డ్రామాకు తెరలేపారని ఆర్అండ్‌బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కవిత లేఖపై వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కోమటిరెడ్డి మాట్లాడుతూ కవిత లేఖ ఉత్తదే. కవిత రాసినట్లు బయటకు వచ్చిన ఆ లేఖ ఒ జోక్ అని కొట్టిపేశారు. కెసిఆర్‌కు సలహా ఇచ్చే స్థాయిలో కవిత ఉందా? అని ఆయన అన్నారు. బిజెపిపై ఎంతసేపు మాట్లాడాలో కవిత డిసైడ్ చేస్తదా?. కేటీఆర్ హరీశ్ రావులే ఈ లేఖ తయారు చేయించారు. కవిత పేరుతో బయటకు వదిలారు. ఆ లేఖకు, కవితకు సంబంధమే లేదని అన్నారు. కెటిఆర్, హరీష్‌రావులకు లెటర్ ఆలో చన ఎలా వచ్చిందో, ఎక్కడ ప్లాన్ వేశారో తనకంతా తెలుసునని కొమటిరెడ్డి అన్నారు. ఆర్టిఫిషియల్ లేఖను కూడా సరిగా రాయలేకపోయారని ఆయన విమర్శిం చారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కలిసి పోటీ చేయడం ఖాయం. 20 లేదా 30 సీట్లలోనే బిఆర్ఎస్ పోటీ చేస్తుందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఈ లేఖతోనే బిజెపి, బిఆర్ఎ స్ బంధం బయటపడింది. వరంగల్ సభతో బిఆర్ఎ స్ పని అయిపోయిందని తేలిపోయింది. అందుకే ఈ డ్రామాలు అని కొమటిరెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జోస్యంచెప్పారు. మాజీ ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ రాసే లేఖ ఓ పద్ధతిగా ఉందా? ఇదేం లేఖ అని అన్నారు కాంగ్రెస్‌పార్టీకి ఆ లేఖను సృష్టించాల్సిన అవసరం లేదని ఆయన కొట్టివేశారు? బిఆర్ఎస్‌లో చీలిక ఏమీ లేదు, ఇదంతా ఓ డ్రామా. దానిలో భాగమే ఈ లేఖ. అసలు తండ్రికి లేఖ రాయాల్సిన అవసరమేముంది? ఆమె ఎందుకు వస్తుంది, ఆమె నేరుగా చెప్పొచ్చు కదా! కల్వకుంట్ల కుటుంబంలో విభేదాలు వస్తాయంటే ఎవరైనా నమ్ముతారా? వారు గొడవపడరు, ఒకవేళ అలా జరిగితే రాజకీయ విధానాలు సిద్ధాంతాల మీద కాదు అది ఆస్తుల గురించే అవుతుందని అని కోమటిరెడ్డి ఖరాఖండిగా తేల్చిసినారు. కెసిఆర్ కుటుంబంలో కలహాలు అనేది పెద్ద డ్రామా అని, వందేళ్లయినా కేసీఆర్ కుటుంబం కలిసే ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. కవిత గురించి ఆలోచించే సమయం నాకే లేదు, ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎక్కడ ఉంటుందని అన్నారు. వరంగల్‌లో కేసీఆర్ పెట్టిన సభ తాను ఒక్కడినే పెట్టగలనని చెప్పారు. పాల్వాయిలో మెసేజ్ పెడితే తన కోసం పది లక్షల మంది వస్తారని కోమటిరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యలు జనసైదం జరుపుకున్నారు. బి ఆర్ఎస్ పార్టీ ఖేల్ ఖతం అయిందని వంద జోకులు పెట్టినా లేవదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభలో రాజు, యువరాజు ఫొటోలు తప్ప మరోవరిని కనిపించ లేదని వ్యాఖ్యా నించారు. ప్రస్తుతం రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గురించి ఎవరు ఆలోచించట్లేదని అన్నారు. కాళేశ్వరం అనుభంధ ప్రాజెక్టులు మొత్తం కొట్టుకుపోతున్నాయని, మొత్తం 3 డ్యాములు తీసుకోవాల్సిందేనని అన్నారు. తాను సివిల్ ఇంజనీరింగ్ చేశానని ఆ విషయం తనకు తెలియదా అని ప్రశ్నించారు.

## నాన్నకు లేఖ.. కాంగ్రెస్ వదిలిన బాణం: బండి సంజయ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 23:** బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖపై ఇప్పటికే రేవంత్ క్యాబినెట్‌లోని పలువురు మంత్రులు, ఆయా రాజకీయ పార్టీల నేతలు స్పందించారు. ఆ క్రమంలో శుక్రవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ కాంగ్రెస్ వదిలిన బాణం అనే శీర్షికతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత..డాడీకి రాసిన లేఖ ఒక ఓటీటీ ఫ్యామిలీ డ్రామాగా మారవచ్చునని వ్యంగ్యంగా పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. తెలంగాణను విఫలం చేశాయని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వారంత కలిసి బీజేపీని నిందిస్తున్నారని చెప్పారు. కుటుంబ పాలనను తమ పార్టీ నిత్యం వ్యతిరేకిస్తునే ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అది గాంధీ ఫ్యామిలీ అయినా.. కల్వకుంట్ల ఫ్యామిలీ అయినా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కుటుంబ పార్టీలు వారి వ్యక్తిగత సంక్షోభాలను ప్రజా భావోద్వేగంగా మార్చడానికి ప్రయత్నిస్తా యన్నారు. ఎవరైనా దోషి అయితే.. వారిని ఏదీ రక్షించ లేదన్నారు. కానీ ఈ అంశాన్ని తెలంగాణ చూస్తుందని.. ఆ క్రమంలో ఈ డ్రామాను తీవ్రంగా పరిగణించడం లేదని తెలిపారు. అయితే ప్రతీ సర్వేలో భారతీయ జనతా పార్టీ గ్రాఫ్ పెరుగుతుందన్నారు. శబ్దం లేకుండా, అధికారం లేకుండా, కేవలం ప్రజల నమ్మకంతోనే తమ పార్టీ ప్రజల్లో అంతర్లీన ప్రవాహంగా వెళ్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు నిజమైన మార్పుతోపాటు అభివృద్ధిని సైతం కోరుకుంటున్నారని తెలిపారు. రాజకీయం.. కుటుంబ డ్రామా కాదన్నారు. ఆ మార్పు బీజేపీతోనే అవుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న గద్దర్ భార్య విమల, కూతురు వెన్నెల

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతి చర్చలు జరపాలి

గద్దర్ భార్య విమల

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** ఆదివాసీ బిడ్డలపై జరుగుతున్న ఎన్‌కౌంటర్ ను ఆపాలని ప్రధాని నరేంద్ర మోడీని భారతదేశ మహిళగా, చెల్లిలా కోరుతున్నానని గద్దర్ భార్య విమలు అన్నారు. ఈమేరకు శుక్రవారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్ లో జరిగిన సమావేశంలో ఆమె కూతురు తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా విమల మాట్లాడుతూ ఎన్‌కౌంటర్ పేరిట ఆదివాసి బిడ్డలను బలిగొంటున్న కేంద్ర బలగాలను వెంటనే విరమింపచేసి ఎన్‌కౌంటర్‌పై సమగ్రమైన విచారణ జరిపించాలని అలాగే మావోయిస్టులను శాంతి చర్చలకు ఆహ్వానించి జన జీవన స్రవంతిలో కలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాంస్కృతిక చైర్మన్ వెన్నెల గద్దర్ మాట్లాడుతూ ఆదివాసి బిడ్డలను మావోయిస్టులుగా చిత్రీకరించి హత్యలకు పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలన్నారు. ఈ అంశం పై తెలంగాణ గవర్నర్‌కి ఇప్పటికే వినతిపత్రం అందజేశామని తెలిపారు. కావున ప్రభుత్వం శాంతిచర్చలు చేసి దండకారణ్యంలో హింసకు తావు లేకుండా శాంతియుత వాతావరణం నెలకొల్పాలన్నారు. ఎన్కౌంటర్లో మృతి చెందిన అమరులకు గద్దర్ కుటుంబం తరఫున నివాళులర్పిస్తున్నామని వారు పేర్కొన్నారు.

## ఆహార పంటల ఎగుమతుల సామర్థ్యం పెంపునకు సహకారం

తెలుగు రాష్ట్రాల మంత్రులు ఉత్తమ్, మనోహర్ భేటీ

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** ఆహారపంటల దిగుబడులు ముఖ్యంగా ధాన్యం వంటివి ఎగుమతి చేసుకోవడానికి సమాఖ్యస్ఫూర్తితో ఇరు రాష్ట్రాలు సామర్థ్యం పెంచుకోవడానికి సహకారం అందించుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రులు నల్లమడ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, నాదెండ్ల మనోహర్ తెలిపారు. శుక్రవారం హైదరబాద్‌లో ఇరు రాష్ట్రాల మంత్రులు విభజన అనంతరం దశాబ్దకాలం తరువాత కలిసి ఇరు రాష్ట్రాలలో ఆహారభద్రత పెంచుకోవడానికి పరస్పరం సహకరించుకొనే విధానంపై సుదీర్ఘంగా చర్చ జరిపారు. ఆంధ్రప్రదేశ్ కాకినాడ ఓడరేవు నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేసేందుకు మౌలిక వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉందని మనోహర్ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఆహార పంటలు విక్రయించడానికి ఆంధ్రప్రదేశ్ సంబంధించిన రైతులకు సహాయ సహకారాలు అందిస్తామని ఉత్తమ్ తెలిపారు. పౌరసఫరాల శాఖ కమీషనర్ డిఎస్‌చౌహాన్ డైరెక్టర్ విఎస్ఎన్‌వి ప్రసాద్, సౌరబ్‌గౌర్ పాల్గొన్నారు. అక్రమ బియ్యం రవాణ అరికట్టడాని ఇరు రాష్ట్రాలు కలిసి పనిచేయాలని సూచించారు. రైతుకు వినియోగదారుడికి లాభం కలిగే రీతిలో మెరుగైన విధానం రూపొందించుకొని నిత్యవసరాల ధరలు విపత్తు సమయంలో కూడా పేదలకు అందుబాటులో ఉండేలా పరస్పరం సహకారం చేసుకోవాలని వారు నిర్ణయించారు. ఆధునిక పరిపాలనకు ఇది బ్లూప్రింట్ లాంటిదని నాదేండ్ల మనోహర్ తెలిపారు.

# విమానాల పరస్పర నిషేధం

మరోనెల పొడిగించిన భారత్, పాక్

**న్యూఢిల్లీ, మే 23:** ఇండిగో విమానానికి అత్యవసర ల్యాండింగ్‌కోసం పాక్ గగనతలంలోకి ప్రవేశానికి అనుమతించకపోవడం అటుంచి భారత విమానాలకు పాక్ గగనతలంలో ప్రవేశంపై నిషేధాన్ని పాక్ మరో నెలరోజులపాటు అంటే జూన్ 24వరకూ పొడిగించింది. పాక్ విమానాశ్రయాల అథారిటీ కొత్తగా నోటమ్ జారీచేసింది. భారత్‌లో నమోదయిన, లీజుకు తీసుకున్న అన్ని విమానాలు నిషేధానికి లోబడి ఉంటాయని వెల్లడించింది. భారత విమాన యానసంస్థలు ఆపరేటరు నిర్వహించే ఏ విమానం కూడా పాకిస్థాన్ గగనతలాన్ని వినియోగించేందుకు అనుమతించబోమని పాకిస్థాన్ అథారిటీ వెల్లడించింది. భారత సైనిక విమానాలకు కూడా ఈ ఉత్తర్వులు వర్తిస్తాయని ప్రకటించింది. అదేక్రమంలో భారత్ కూడా దేశ గగనతలంపై పాకిస్థాన్ విమా నాలు తిరుగాడేందుకు ప్రకటించిన నిషేధాన్ని మరో నెలరోజుల పాటు ప్రకటించింది. నోటీస్ టు ఎయిర్‌మెన్‌నే నోటమ్ అని పిలుస్తారు. జూన్ 23 వరకూ ఈ నిషేధం కొనసాగుతుందని ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు ఇప్పటికీ సద్దుమణగలేదని అందువల్లనే ముందస్తు జాగ్రత్తచర్యలుగా నోట మ్‌ను మరో నెలరోజులపాటు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ఏప్రిల్ 23న పాక్ విమా నాలకు భారత గగనతలం నిషేధం ప్రకటించింది. అలాగే పాకిస్తాన్‌కూడా అదే చర్యలు ప్రకటించింది. ఇపుడు గడువు ముగియడంతో రెండుదేశాలుకూడా మరో నెలరోజులపాటు ఒకరిపై ఒకరు నోటమ్ అమలు చేసేందుకు నిర్ణయించు కోవడం గమనార్హం.




## నూతన క్రిమినల్ చట్టాల అమలును సమీక్షించిన డిజిపి

**హైదరాబాద్ మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నూతన క్రిమినల్ చట్టాల అమలు తీరును డిజిపి జితేందర్ శుక్రవారం తన ఛాంబర్‌లో సమీక్షించారు. గత ఏడాది జూలై ఒకటవ తేదీ నుంచి ఐపిసి స్థానంలో అమల్లోకి వచ్చిన నూతన చట్టాలు యేడాది కాలంగా రాష్ట్రంలో ఎలా అమలవుతుందనే దానిపై ఆయన క్షుణ్ణంగా ఉన్నతాధికారులతో సమీక్షించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. రాష్ట్రంలో వివిధ అంశాలకు సంబంధించి ఏర్పాటైన 47 ఎస్ఓపిలకు అనుగుణంగా నూతన చట్టాలు సవ్యంగా అమలవుతున్నాయా? లేదా? అనే దానిని డిజిపి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు నూతన చట్టాల కింద నమోదైన 607 కేసులను ఆయన పరిశీలించారు. దేశ సమైక్యత. సమగ్రతకు సంబంధించి వున్న బిఎన్ఎస్ 152, ఉగ్రవాదానికి సంబంధించి వున్న బిఎన్ఎస్ 113, భారీఎత్తున జనం గుమికూడడం విషయంలో వున్న బిఎన్ఎస్ 103, వ్యవస్థీకృత నేరాలకు సంబంధించి వున్న బిఎన్ఎస్ 111, తీవ్రమైన గాయాలు, శాశ్వత అంగ వైకల్యంతో పాటు ఇతర విషయాలకు సంబంధించి వున్న బిఎన్ఎస్ 117, స్నాచింగ్‌కు సంబంధించి వున్న బిఎన్ఎస్ 304తో పాటు ఇతర సెక్షన్ల అమలు తీరును డిజిపి ఈ సందర్భంగా పరిశీలించారు. రాష్ట్ర పోలీసు విభాగం ఈ ఏడాది మే నెల 22వ తేదీ వరకు బిఎన్ఎస్ చట్టాల కింద లక్షా 37 వేల 644 కేసులు నమోదు చేసిందని డిజిపి తెలిపారు. దీంతో పాటు 1251 జీరో ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని ఆయన తెలిపారు. కేసుల నమోదుతో పాటు ఛార్జిషీట్ల విషయంలో పోలీ సు అధికారులు వేగంగా స్పందించాలని, 60 నుంచి 90 రోజుల్లో ఈ పని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సిఐడి డిజి శిఖా గోయల్‌తో పాటు శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, ఎస్‌పిఎఫ్ డిజి అనిల్ కుమార్, పి అండ్ ఎల్ ఐజి రమేష్, మహిళా భద్రతా విభాగం డిఐజి రెమా రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధప్రాతిపదికన పాలేరు సాగర్ అండర్‌టన్నెల్ పనులు

జూలై 10లోగా నీటిని విడుదల చేయాల్సిందే: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,మే23,ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించే పాలేరులోని నాగార్జున సాగర్ ఎడమ ప్రధాన కాలువ అండర్ టన్నెల్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కూసుమంచి మండలం జుజ్జులరావుపేటలో జరుగుతున్న పాలేరు సాగర్ కాలువ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ వచ్చే జూలై 10వ తేదీ నాటికి పూర్తిచేసి వానాకాలం సీజన్‌కు రైతాంగానికి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలగకూడదన్న ఆలోచనతో అప్పట్లో తాత్కాలిక ఏర్పాట్లు చేసి సాగునీటిని అందించడం జరిగింది. శాశ్వత ప్రాతిపదికన రూ 14.20 కోట్లతో ఈ యూటీ కాలువ మరమ్మతులను ప్రారంభించడం జరిగిందని ఖమ్మం జిల్లాలో వ్యవసాయ రంగానికి జీవనాధారమైన ఈ కాలువ మరమ్మతులను పూర్తిచేసి సాగునీరు అందిస్తాం. దీనివలన ఖమ్మం జిల్లాలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుండగా పాలేరు నియోజ కవర్గంలో 1.33 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. వాన కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్యతా క్రమంలో రోజుకు రెండు షిఫ్ట్‌ల క్రమంలో పనిచేసి నిర్మాణపనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## సంధ్య థియేటర్ తొక్కిసలాటపై పోలీసులకు ఎన్‌హెచ్‌ఆర్‌సి మరోసారి నోటీసులు

**హైదరాబాద్ మే 23, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి జాతీయ మానవ హక్కుల సంఘ ం (ఎన్‌హెచ్‌ఆర్‌సి) నగర పోలీసులకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై ఇంతకు ముందు సిటీ పోలీసులు సమర్పించిన నివేదికలో పలు అంశా లపై వివరాలు లేనందున అన్ని వివరాలతో ఆరు వారాల్లో నాటి ఘటనపై సమగ్ర నివేదికను సమర్పించాలని సిటీ కొత్వాల్ ఆనంద్‌ను ఎన్ హెచ్‌ఆర్‌సి ఆదేశిం చింది. గత డిసెంబర్ నాలుగవ తేదీన పుష్ప 2 సినిమా విడుదల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోగా ఆమె కుమారుడు ఇప్పటికీ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడం తెలిసిందే. ఈ ఘటనపై అల్లు అర్జున్ సహా పలువురిపై పోలీసులు కేసు నమోదు చేయడం, ఇందులో అల్లు అర్జున్‌ను అ రెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించడం విదితమే. స్థానిక పోలీసులు సరైన ధద్రతా ఏర్పాట్లు చేయనందునే ఈ తొక్కిసలాట జరిగిందని రామారావు అనే న్యాయవాది దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి పోలీసులకు తాజాగా నోటీసులు జారీ చేసింది.

## గాల్లోనే చక్కర్లు కొట్టిన ఎంపిల బృందం విమానం



మూడుగంటలపాటు చిక్కులు ఎదుర్కొన్న ఎంపి కనిమొళి టీమ్

**న్యూఢిల్లీ, మే 23:** ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌పై దాడులకు పురిగొలుపుతున్న పాకిస్థాన్ వైఖరిని ప్రపంచ వ్యాప్తంగాచేసేందుకు కేంద్రం నియమించిన ఏడు అఖిలపక్ష బృందాల్లో డిఎంకె ఎంపి కణిమొళి నేతృత్వంలోని ఎంపిలబృందం సోవియట్‌లో చిక్కులు ఎదుర్కొంది. వారు ల్యాండ్ కావాల్సిన మాస్కో విమానాశ్రయాన్ని మూసి వేయడంతో గాలిలోనే వారు ప్రయాణిస్తున్న విమానం చక్కర్లుకొట్టింది. చివరకు ఎయిర్ క్లియరెన్స్‌తో వారిని క్షేమంగా మాస్కోకు చేర్చగలిగారు. ఇంతకు తెలిందేమిటంటే ఉక్రెయిన్ తన డ్రోన్లతో సోవియట్‌పై దాడులకు సిద్ధం అయింది. ఇందులో కొన్ని సోవియట్ రాజధాని మాస్కోవైపు కూడా దూసుకురావడంతో కొన్ని కీలకమైన ప్రాంతాల ఎయిర్‌పోర్టులను మూసివేసింది. ఉక్రెయిన్ నుంచి వచ్చిన 112 డ్రోన్లను కూల్చివేసామని రష్యా రక్షణశాఖప్రకటించింది. వీటిలోకొన్ని 24 వరకూ రాజధాని మాస్కోవస్తుండటంతో వాటిని కూడా కూల్చివేసినట్లు చెప్పారు. దీనితో రాత్రివేళ మూడుగంటలపాటు విమానాశ్రయాలు మూతపడి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనితో భారత్‌నుంచి వెళ్లిన అఖిలపక్ష ఎంపిలబృందం కూడా కొంతమేర చిక్కులు ఎదుర్కొంది. గత రాత్రి కణిమొళి తనతోపాటు ఎస్పీఎంపి రాజీవ్‌రాయ్, బిజెపి ఎంపి బ్రిజేష్ చౌతా, ఆప్ ఎంపి డా.అశోక్ కుమార్ మిట్టల్; మాజీ దౌత్యవేత మంజీవ్‌పూరి, ఆర్జేడి ఎంపి ప్రేమ్‌చంద్ గుప్తాలతో ఉన్న ఫోటోలు షేర్‌చేసారు. రష్యాపర్యటనతోపాటే ఈ బృందం స్లోవేనియా, గ్రీస్, లాత్వియా, స్పెయిన్ వంటి దేశాల్లో పర్యటించి ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న రాజీలేని పోరాటం వివరిస్తూ వారి మద్దతును కూడగడుతోంది.


**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Regd. Office: Kothagudem- 507101, Telangana

**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services / Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in - or- https://scclmines.com

| |
|---|
| **NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).** |
| **E132500058** - Procurement of Nonels and Electronic Detonator (Factory set) for use in OB blasting at all the OCPs of SCCL for a period of 18 months - **29.05.2025 - 17:00 Hrs.** |
| **E132500044** - Procurement of Ammonium Thiocyanate for use in SME manufacturing plants located at Ramagundam (RGM) and Manuguru (MNG) areas of SCCL for a period of 24 months - **04.06.2025 - 17:00 Hrs.** |
| **E162500039** - Procurement of various Load Cells for Lorry Weigh Bridges working at various Areas of SCCL under Rate Contract for a period of 2 years - **05.06.2025 - 17:00 Hrs.** |
| **E022500028** - Procurement of Spares for Delco Remy/REIL make self starters and alternators working on HEMM and support equipment on Specific make under Rate Contract for a period of two years - **05.06.2025 - 17:00 Hrs.** |
| **E072500031** - Procurement of Batteries required for various HEMM and supporting equipment under rate contract for a period of 2 years - **05.06.2025 - 17:00 Hrs.** |
| **E102500043** - Procurement of NFLP LT SCI Energy Efficient Motors - **09.06.2025 - 17:00 Hrs.** |
| **E052500050** - Procurement of Imported Heavy Duty Pipe Wrenches of RIDGID or RECORD LEADER make for Exploration Division - **12.06.2025 - 17:00 Hrs.** |
| **E052500054** - Procurement of TRI CONE ROCK ROLLER BITS for Exploration Departement of KGM and RGM Regions - **12.06.2025 - 17:00 Hrs.** GM(MP) |
| **NIT/Enquiry No. - Description /Subject / Estimated Contract Value - Last date and time.** |
| **RG2/CVL/ET-15/2025-26** - Construction of foot-bridge across track-lines to access the 1000T SILO at OCP-III CHP, RG-II area, Godavarikhani, Dist. Peddapalli, Telangana State. (2021-22 SR) -Rs. 49,61,394/- -**04.06.2025 -04.30PM.** Dy.GM (Civil), RG-II |
| **PR/2025/ADVT/MP/RG-II/49** |
| **DIPR.NO. 2377-PP/CL/ADVT/1/2025-26, DT: 23.05.2025** |

వార్త

ఆలోచన వికసించే పుష్పం వంటిదైతే ఆలాపన దాని అంకురం. ఆచరణ ఫలం.

- ఎమర్సన్

# కరోనా.. మాస్క్ ప్లీజ్ !

ఒకప్పుడు జాతి యావత్తును కదిలించి కలకలం సృష్టించిన కోవిడ్ మరల జనాన్ని ఏదో విధంగా పలకరిస్తోందంటే వారంతా బెంబేలు పడిపోతున్నారు. కరోనా మహమ్మారి ఇప్పుడు హాంకాంగ్, సింగపూర్, థాయిలాండ్‌లలో కరాళ నృత్యం చేస్తోంది. ఆ తర్వాత గాలి ఎటు వేస్తుందో ఎటు పరుగులు తీస్తుందో చెప్పలేం. కానీ ఆసియా దేశాలకు మాత్రం భయం పట్టుకుంది. చైనాలో మళ్లీ విజృంభిస్తోందన్న వార్తలు వస్తున్నాయి. కానీ దాని వెనుక రహస్యం ఇంతవరకు ఛేధించబడనట్లే..మొన్నా మధ్య సినీ నటి శిల్ప శిరోద్కర్ తనకు కరోనా సోకిందంటూ జనానికి పంపిన సంకేతాలతో జనం ఉలిక్కిపడ్డారు. ఒకసారి ప్రపంచాన్ని ఒక ఊపు ఊపి వెళ్ళిపోయిన కోవిడ్ మళ్లీ ఇంత త్వరగా వస్తుందని ఎవరూ ఊహించలేదు. రావాలని కోరుకోలేదు కూడా. 2020 మార్చి11 న కరోనాను ప్రపంచ ఆరోగ్య సంస్థ మహమ్మారిగా ప్రకటించడం తెలిసిందే. అయితే భారత్, రష్యాలు దానికి విరుగుడు కనుక్కొనిమూడు వాక్సి న్‌లు కోవాక్సి న్, కోవిషీల్డ్. స్పుట్నిక్-విలను ప్రపంచానికి వరప్రసాదంగా అందచేసి కోవిడ్ ఆటకట్టించిన వైనం మనకు తెలిసిందే. అప్పట్లో జరిగిన ప్రాణనష్టం ఎవరూ పూడ్చలేనిది. కరోనాకు వైద్యం పొందిన వారిలో అతి కొద్ది మంది దాని దుష్ప్రభావం వల్ల కూడా చనిపోయిన సంగతి కూడా మనం చూశాం. అందుకే మళ్ళీ మాస్కులు తప్పేటట్లు లేదు. తాజాగా విశాఖపట్నంలో ఒక మహిళకు కరోనా సోకిందంటూ వచ్చిన వార్తలకు జనం గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ పుంజుకోవడం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా 279మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నట్లు వార్తలు వచ్చాయి. వారిలో అధికంగా కేరళ రాష్ట్రంలో 95మంది, తమిళనాడులో 66, మహారాష్ట్రలో 56 మంది, కర్ణాటకలో 13 మంది, పుదుచ్చేరిలో 10 మంది కరోనా లక్షణాలతో చికిత్స పొందుతున్నారు కొన్ని రోజుల క్రితం యావత్ ప్రపంచాన్ని వణికించిన కరోనా.. ఇప్పుడు మళ్లీ అదే డేంజర్ బెల్స్ మోగిస్తోంది. ఇప్పటికే ఆగ్నేయాసియాలో అడుగుపెట్టిన కరోనా అక్కడి కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, చైనా, థాయిలాండ్లో విజృంభించింది. అక్కడ నమోదైన కేసులు కరోనా విస్తృతిని నమోదు చేస్తున్నాయి. ఇప్పటికే దేశంలో కేసులు పెరుగుతుండడంతో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, సరైన నివారణ చర్యలు తీసుకోవాలని వైద్యనిపుణులు చెబుతున్నారు. వీటి లక్షణాలని ఎప్పటికప్పుడు గమనిస్తూ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా గర్భిణులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఈ పరిణామంతో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు, వ్యాధి వ్యాప్తి తీరుతెన్నులపై నిశితంగా దృష్టి సారించారు. ప్రస్తుతం మన దేశంలో కేరళ, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు ఎక్కువగా వెలుగు చూస్తున్నాయి. అయితే, హాంకాంగ్, సింగపూర్లలో కోవిడ్ విజృంభణకు ఎల్ఎఫ్.7,ఎన్బీ.1.8 అనేకరోనా వేరియంట్లు కారణమని నిపుణులు తేల్చారు. ఈ రెండు వేరియంట్లు కూడా జేఎన్.1 అనే మరో కొత్త వేరియంట్ నుంచి ఉద్భవించినవే. ఒమిక్రాన్ బీఏ.2.86 వేరియంట్ నుంచి జేఎన్.1 వేరియంట్ పుట్టుకొచ్చింది. దీన్ని తొలిసారిగా 2023 ఆగస్టు నెలలో గుర్తించారు. గతంలో వచ్చిన వేరియంట్లతో పోలిస్తే, ఒకటి రెండు అదనపు జన్యు ఉత్పరివర్తనాల (మ్యూటేషన్లు) కారణంగా ఈ వేరియంట్లు వేగంగా వ్యాపించే సామర్థ్యం ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇది శరీరంలోని రోగ నిరోధక శక్తిని సులభంగా ఛేదించి ఇన్ఫెక్షన్ కలుగజేస్తుంది. ఫలితంగా ఇది రోగనిరోధక శక్తి కంచెను దాటు కుని ఇన్ఫెక్ట్ చేయగలుగుతోందని యేల్ యూనివర్సిటీ పరిశోధకులు వివరించారు. జేఎన్.1 వేరియంట్ సోకిన వారిలో సాధారణంగా పొడి దగ్గు, రుచికోల్పోవడం, తలనొప్పి, ముక్కు దిబ్బడ, తీవ్రమైన అలసట, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, ఈ వేరియంట్ బారిన పడిన కొందరిలో డయేరియా (విరే చనాలు) కూడా ఎక్కువగా కనిపిస్తోందని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. అయితే, ప్రస్తుతం భారత్‌లో పరిస్థితి నిలకడగానే ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ (డీజీహెచ్ఎస్) నేతృత్వంలో కోవిడ్ పరిస్థితిని సమీక్షించేందుకు నిర్వ హించిన ఉన్నతస్థాయి అత్యవసర సమావేశంలో వెల్లడైన వివరాల ప్రకారం, నమోదవుతున్న కేసుల్లో వ్యాధి లక్షణాలు చాలా వరకు ఓ మోస్తరుగానే ఉన్నాయని, బాధితులు ఆసుపత్రిలో చేరాల్సి నంత తీవ్రత లేదని విశ్వసనీయ వర్గాలు తెలియజేశాయి. అయినప్పటికీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కోవిడ్ నియంత్రణ నిబంధనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు నమోదవు తున్నాయి. బుధవారం ఒక్క రోజే తమిళనాడులో 66కేసులు నమోదయ్యాయి. దీంతో వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అలాగే ప్రతిఒక్కరూ మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు,ఒళ్లునొప్పులతో ఆస్పత్రులను ఆశ్రయించేవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. బహిరంగ ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలో కరోనా వ్యాప్తి ఉందని, కానీ తీవ్రమైన హానికలిగించే అవకాశం లేదన్నారు. బహిరంగ ప్రాంతాల్లో మాస్క్ ధరించడంతోపాటు నివారణ చర్యలు పాటించాలన్నారు. జ్వరం, ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్న వారు వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందాలని అధికారులు సూచించారు.

అంతరాయాలు కలుగుతున్న కొద్దీ సంకల్పాన్ని దృఢతరం చేసుకుంటూ పోవాలి.



శ్రీ రమణ మహర్షి

అందరిలోనూ మంచినే చూడటం మనం నేర్చుకుంటే మనలోని మంచి పెరుగుతుంది.



రామకృష్ణ పరమహంస

# ప్రజావాక్కు



## కౌలు రైతులను ఆదుకోవాలి

**మన దేశంలో** లక్షలాది మంది రైతులు తమకెదురుగా ఉన్న పరిస్థితుల వల్ల ఇతరుల భూములను కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నారు. వీరే కౌలు రైతులు. కానీ, వ్యవసాయానికి అందుతున్న ప్రభుత్వ సాయం, పంట బీమా, రుణసదుపాయాలు,సబ్సి డీలువంటివి వీరికిచేరడం చాలా కష్టం. వీరి వద్ద భూమి యాజమాన్యం లేకపోవడం వల్ల, అధికారికంగా వీరురైతులుగా గుర్తింపు పొందలేకపోతున్నారు. ఈకారణంగా వ్యవసాయం చేసేందుకు కావలసిన నిధులు, వనరులు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వాలువీరిని గుర్తించేవిధంగా ప్రత్యేకవిధానాలనురూపొందించాలి. కౌలురైతుల నమోదు కోసం ప్రత్యేకమైన డేటాబేస్ రూపొందించి, వారికి కౌలు ఒప్పందాల ఆధారంగా గుర్తింపుఇవ్వాలి. అలాగే,ప్రత్యేకపథకాల ద్వారా రుణాలు, పంట బీమా, విత్తనాలు, ఎరువులపై సబ్సి డీలు కల్పించాలి. కౌలు రైతులను వ్యవసాయ వ్యవస్థలో ఒక ముఖ్య భాగంగా గుర్తించి, వారికి సరైన ప్రోత్సా హకాలు అందించినప్పుడే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందగలదు.

-సి.హెచ్.ప్రతాప్. శ్రీకాకుళం

## పేదల గురించి ఆలోచించండి

**వయసులో** ఉన్నవారు ఆరోగ్యంగ ఉన్నవారు పని చేయగల స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వడం తప్పవుతుంది. కాని వృద్ధులు, రోగాలతో బాధపడుతున్నవారు ఏ పని చేయలేని నిస్స హాయ స్థితిలో ఉన్నవారికి డబ్బులివ్వటం తప్పెలా అవుతుంది.కార్పొరేట్ శక్తులకుసాయం చేయడం ఎమ్.పి.ల జీతాలు పెంచటమే కాదు,పాలకులు పేదలగురించి ఆలోచించాలి. అర్హులైన పేదలందరికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

-మిథునం, హైదరాబాద్

## డబ్బులు ఇప్పించగలరు

**గ్రామాలలో** కొందరు వ్యక్తులు వికలాంగుల నుండి మహిళల నుండి అప్పులు తీసుకొని తిరిగి డబ్బులు ఇవ్వడంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలు వసూలు చేసి తప్పించుకొని తిరుగుతున్న వారి పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా నమోదు అయినాయి. ఇలాంటి మోసగాళ్లను 2016 వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం 2005 మహిళా హక్కుల చట్టం ప్రకారం కఠినంగా శిక్షి ంచాలి.

-రాపాక రవీందర్, జనగాం

## కుంకీల రాకతో ఏజెన్సీ ప్రజలకు ఊరట

**గత** రెండు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్‌లోని ఏజెన్సీ ప్రాంతాల్లోని పంట పొలాలు, జనావాసాలపై ఏనుగులు చేస్తున్న దాడులతో జరుగుతున్న ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించే దిశగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలలో భాగంగా కర్ణాటక ప్రభుత్వం అందించిన ఐదు కుంకీ ఏనుగులను ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా స్వీకరించి తీసుకొని రావడంఅభినందనీయం. రెండురాష్ట్రాల్లో వేర్వేరు రాజకీయ కూటములకు చెందిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, పర్యావరణ పరిరక్షణ అనేముఖ్యమైన అంశంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ముందుకురావడం కూడా చాలాహర్షించదగ్గ విషయం. ఈకుంకీల రాకతో ఆంధ్రరాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాలు, అటవీసరిహద్దు గ్రామాల ప్రజలకు కొంతఊరట లభించనుంది.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

## భిన్నత్వంలో ఏకత్వం

**భారత్** ఆపరేషన్ సింధూర్ పేరిట పహల్గామ్ ఉగ్రదాడులకు ప్రతీకారంగా పాకిస్థాన్ మీద జరిపిన కేవలం నాలుగు రోజుల యుద్ధంకాని యుద్ధంకారణాలు ప్రపంచానికి తెలుసున్నా ప్రత్యేకంగా ముప్పై మూడు దేశాల వారికి విశదంగా, వివరంగా, వినయంగా బోధపరచడానికి మనదేశం అన్ని పార్టీలలోని ప్రముఖులతో ఏడు బృందాలుగా చేసి నెరుపుతున్న రీతి మన దౌత్యనీతికిఘననిదర్శనం. పార్టీలమనోగతాలు వేరైనా అందరికి దేశ క్షేమం కావాలి. దీన్నే భిన్నత్వంలో ఏకత్వం అంటారు. అత్యవసర పరిస్థితుల్లో ఈ ఏకత్వమే మనలను కాపాడేది. మనలను చూసి పాక్ కూడా తమదేశ నాయకులను విదేశాలకు పంపుతుందట. పులిని చూసి నక్క వాత పెట్టుకన్నట్లుంది. పాకిస్థాన్‌ను ఇతర ముస్లీం దేశాలే దరిచేర నివ్వటం లేదు. మనదేశం వలన అనేక రకాల సహకారాలతో బతికి బట్టకట్టిన బంగ్లాదేశ్, తుర్కియే లాంటి కృతఘ్నుత లేని దేశాలు తప్ప.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## సీటు బెల్టు ధరించాలి

**వాహన** ప్రమాదాల కారణంగా ప్రతి మూడు నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారు. డ్రైవర్లు, ప్రయాణికులంతా సీటు బెల్టు ధరిస్తే, దురదృష్టవశాత్తు ప్రమాదం సంభవించినా, మూడోవంతు మందిని కాపాడుకునే అవకాశం ఉంటుందని అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కాబట్టి అందరూ సీటు బెల్టు ధరించాలి. ప్రాణాలు దక్కించుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గాంధీయిజం టు బ్రాందీయిజం!

**రాజ్యాంగంలోని 47వ అధికరణం ప్రకారం ప్రజల జీవన ప్రమాణాలను పోషకాహార స్థాయిని పెంచాల్సి న బాధ్యత ప్రభుత్వానిది. దీనిని సంపూర్ణంగా విస్మరించి రోగగ్రస్థ సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వమే ఈ రంగంలోకి దిగడం అత్యంత దురదృష్టకరం. సంక్షేమం మాటేమోకానీ ప్రజారోగ్యం మాత్రం మద్యం వల్ల సంక్షోభంలోపడుతున్నది. గతంలో ఇరవైఎనిమిదేళ్ల వయసులో ఉన్నవారు మద్యాన్ని సేవించడం మొదలుపెడితే ప్రస్తుతం పదిహేను, పదహారు ఉన్న మైనర్లు కూడా మద్యానికి అలవాటుపడుతున్నారు. మద్యపానంతో ప్రమాదాలు, హత్యలు, హత్యాయత్నాలు, అత్యాచారాలు తదితర కేసులు పెరిగిపోతున్నాయి. దేశంలో సంచలనం కలిగించిన అత్యాచార కేసుల్లో నిందితుల్లో అధిక శాతం తాగిన మత్తులో ఉన్నవారే. ఒకప్పుడు ఎక్సైజ్, అధికారులంటేనే గడగడలాడే ఈ అక్రమ వ్యాపారులు ఇప్పుడు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఒకపక్క లంచాలు, మరొకపక్క రాజకీయ ఒత్తిడిలతో వారు వానపాముల్లా మారి కాలం గడుపుతున్నారు.**

దామెర్ల సాయిబాబ

కరమ్‌చంద్ నేడుండినా ఈ నిషాబంద్ కాకుండేనా అని ఎంతో ఆవేదనతో అన్నాడో కవి. నిజానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మద్యపానాన్ని దేశం నుండి పారద్రోలాలనే సిద్ధాంతం, నినాదం. అఖిల భారత కాంగ్రెస్ సమావేశాల్లో ఎన్నో తీర్మానాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు మద్యపాన నిషేధం దేశంలోనే మొట్టమొదటిసారిగా అమలు చేసింది అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రమే. అప్పట్లో తాగుబోతు అంటే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలుండేవి కాదు. ఒకరకంగా చెప్పాలంటే వారిని సమాజం బహిష్కరించినట్లుగా వ్యవహరించేది. ఎక్కడో చాటుమాటుగా తాగేవారు. తాగిన మైకంలో పదిమందిలోకి రావడానికి ఏమనుకుంటారోననే సిగ్గు, బిడియం ఉండేది. తాగుడుతో వస్తున్న అనర్థాల వల్ల జరిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించేందుకు అప్పటి ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయి. దీనికితోడు దొంగసారా, మద్యం అమ్మకందార్లపై ప్రభుత్వం ఎంతో దృఢవైఖరి అవలంబించేది. రానురాను పరిస్థితులు మారిపోయాయి. ఆదాయం కోసమే ప్రభుత్వాలే దుకాణాలు పెట్టించి మద్యం సేవించండి, ప్రభుత్వానికి ఆదాయాన్ని చేకూర్చండంటూ బతిమాలి, భంగపడి తాగించే దురదృష్టపు రోజులు దాపురించాయి. గాంధీవారుసులమని చెప్పుకునే ఖద్దరు వస్త్రాధారణ, గాంధీ టోపీలు పెట్టుకునే పెద్దలు కూడా ఇందులో పాలుపంచుకోవడం అత్యంత బాధాకరం. ఎన్నికల్లో కూడా మద్యం కీలకపాత్ర వహిస్తున్నది. లక్షల్లో కాదు కోట్లాది లీటర్ల అక్రమసారా ఎన్నికల సందర్భంగా ఏరులైపారుతున్నది. ఎంత అభివృద్ధి చేసినా, మరెన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా ఎన్నికల నాటికి డబ్బుతోపాటు మద్యం సరఫరా చేయకపోతే విజయం సాధించడం కష్టమనేది అందరికి తెలిసిందే. అందుకే పోటీలుపడి ఎన్నికల్లో మద్యం ఇష్టానుసారంగా పంపిణీ చేస్తున్నారు. అటు దేశవ్యాప్తంగా చూస్తే ఎన్నికల్లో కోట్లాది రూపాయల విలువైన మద్యం పట్టుబడుతూనే ఉంది. కేసులు పెడుతూనే ఉన్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇదేమీ ఆగడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో సారాను నిషేధించారు. అయినా సారా ఉత్పత్తిని, పంపిణీని, వినియోగాన్ని అడ్డుకోలేకపోతున్నారు. ఎక్సైజ్ అధికారులంటే గతంలో ఉన్న భయభక్తులు నేడు కానరావడం లేదు. నాటు సారా తాగేవారిని తమవైపు తిప్పుకునేందుకు కొందరు మద్యం వ్యాపారస్తులు తయారు చేసిందే ఈ చీప్ లిక్కర్. చీప్ లిక్కర్ అంటే ఒకరకంగా రంగు కలిపిన నాటుసారే. రెక్టిఫైడ్ స్పిరిట్‌తో నీళ్ల కలిపి, రంగు కూడా చల్లి సీసాల్లో నింపితే చీప్ లిక్కర్ అవుతుంది. తగిన పరిణామాల్లో నీళ్ల కలవకపోయినా, వాడే రంగులు కాలం చెల్లినా, ఖాళీసీసాలు సక్రమంగా శుభ్రం చేయకపోయినా, కలుషితనీరు కలిపినా చీప్ లిక్కర్ కాస్తా విషతుల్యంగా మారుతుంది. దేశంలో చీప్ లిక్కర్ అమ్మకాలే అగ్రభాగంలో ఉన్నాయి. ఎన్నికల్లో పట్టుబడుతున్నది కూడా అధిక శాతం ఈ చీప్ లిక్కరే. ఓటు వేయించుకోవడానికి డబ్బుతోపాటు మద్యం సరఫరా చేసే ఈ దుస్స ంప్రదాయం రానురాను పెరిగిపోతున్నది. ప్రజల బలహీనతను సొమ్ము చేసుకునేందుకు మద్యాన్ని వాడుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇకపోతే ఇలాంటి కల్తీ లిక్కర్, సారా తాగి ఎంతో

## ఒక్క మాట

మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరెందరో ఆస్పత్రులపాలవుతున్నారు. పారిశ్రామిక అవసరాలు వాడే మిథైల్ ఆల్కహాల్ (మిథనాల్) విషపూరితమైంది. తాగితే ప్రాణాలు పోకతప్పదు. ఈ ద్రావకంతో తయారు చేస్తున్న సారా దేశంలో ఎందరినో బలితీసుకుంటున్నది. మరెందరికో కడుపుకోతను మిగులుస్తున్నది. మరెంతో మంది ఆడబిడ్డల తాళిబొట్టులను తెంపేస్తున్నది. గత యేడాది జూన్ మూడోవారంలో తమిళనాడులోని కళ్లకురిచ్చిజిల్లా కరుణాపురానికి చెందిన దంపతులిద్దరు కల్తీసారా తాగి అసువులు బాశారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే యంత్రాంగం ఏమాత్రం అప్రమత్తంకాలేదు. వైద్యులు పెదవి విప్పలేదు. దాన్ని మామూలు మరణంగా చూపేందుకు ప్రయత్నం చేశారు. ఏకంగా ఆ జిల్లా కలెక్టరే ఆ మరణాలు కల్తీ సారావల్ల కాదని ప్రకటించారు. మరుసటి రోజు ఆ దంపతుల అంత్యక్రియల్లో పాల్గొన్న వారి బంధుమిత్రుల్లో నూటతొంభై మందికిపైగా మిథనాల్ కలిసిన అదే సారాను తాగారు. ఆరోగ్యం విషమించి మరుసటి రోజు ఉదయానికల్లా యాభై మందికిపైగా మరణించారు. అప్పుడు కాని అధికార యంత్రాంగం, పాలకులు నిద్ర లేవలేదు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు ఆ జిల్లా కలెక్టర్‌ను బదలీ చేశారు. అంతకుముందు రెండేళ్ల క్రితం మిథనాల్‌నే నాటుసారా అనుకొని తాగి గుజరాత్‌లో రెండువందల మందికిపైగా ప్రాణాలు పోగొట్టుకున్నారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్,జార్ఖండ్ తదితర రాష్ట్రాల్లో ఈమహమ్మారి స్వైరవిహారం చేస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. కల్తీ సారా మరణాలన్నీ ప్రభుత్వ ఖాతాల్లోకి ఎక్కడం లేదు. అంతెందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో ఈ కల్తీసారాకు ఇరవైఏడు మంది ప్రాణాలు పోయాయి. తెలుగు రాష్ట్రాల్లో నాసిరకం మద్యం, గుడుంబ తాగడం వల్ల లక్ష సంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. కొందరు మంచానికే పరిమితమై తాగి తాగి కృంగికృశించి పరలోకానికి పయనం కడుతున్నారు. దీనిని నిరోధించడంలో అధికారగణం ఘోరంగా విఫలమవుతున్నది. ఇందుకు నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది పాలకులనే. ఈపార్టీ, ఆ పార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా, మద్యం విషయంలో సర్దుకుపోతున్నారు. యేడాది యేడాదికి ఆదాయం పెంచుకోవడమే ధ్యేయంగా ప్రభుత్వాలు పని చేస్తున్నాయి. అందుకే గుక్కెడు మంచినీళ్లు దొరకని గ్రామాలు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. మంచినీటి కోసం మైళ్లకొద్దీ నడిచివెళ్లే పరిస్థితుల నుంచి బయటపడని పల్లెలుకోకొల్లలు. కానీ మద్యం దొరకని గ్రామాలు దుర్భిణి పెట్టి వెతికినా కన్పించకపోవచ్చు. బెల్టుషాపులను ఉదారంగా గ్రామగ్రామానికి శివారు పల్లెలకు సైతం మద్యాన్ని చేర్చారు. రికార్డు పరంగా సారాను నిషేధించినా అవి అమలు చేసే త్రికరణ శుద్ధి పాలకులకు లేదనే చెప్పొచ్చు. పొరుగునున్నమహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల నుండి దొంగసారా పెద్ద ఎత్తున తరలివస్తున్నది. మరొకపక్క గుడుంబ తయారీ ఒక కుటీర పరిశ్రమగా మారిపోతున్నది. అప్పుడప్పుడు రికార్డుల కోసం నాటుసారా బట్టీలను పగులకొట్టి కేసులు పెడుతున్నా ఫలితం లేకుండాపోతున్నది. పది బట్టీలు పగు లకొడితే ఇరవై పుట్టుకొస్తున్నాయి. రాజ్యాంగంలోని 47వ అధికరణం ప్రకారం ప్రజల జీవన ప్రమాణాలను పోషకా హార స్థాయిని పెంచాల్సి న బాధ్యత ప్రభుత్వానిది. దీనిని సంపూర్ణంగా విస్మరించి రోగగ్రస్థ సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వమే ఈ రంగంలోకి దిగడం అత్యంత దురదృష్టకరం. సంక్షేమం మాటేమో కానీ ప్రజారోగ్యం మాత్రం మద్యం వల్ల సంక్షోభంలోపడుతున్నది. గతంలో ఇరవైఎనిమిదేళ్ల వయసులో ఉన్నవారు మద్యాన్ని సేవించడం మొదలుపెడితే ప్రస్తుతం పదిహేను,పదహారు వయసు ఉన్న మైనర్లుకూడా మద్యానికి అలవాటుపడుతున్నారు. మద్యపానంతో ప్రమాదాలు, హత్యలు, హత్యాయత్నాలు, అత్యాచారాలు తదితర కేసులు పెరిగిపోతున్నాయి. దేశంలో సంచలనం కలిగించిన అత్యాచార కేసుల్లో నిందితుల్లో అధికశాతం తాగిన మత్తులో ఉన్నవారే. ఒకప్పుడుఎక్సైజ్, అధికారులంటేనే గడగడలాడే ఈ అక్రమ వ్యాపారులు ఇప్పుడు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరు.ఒకపక్క లంచాలు, మరొకపక్క రాజకీయ ఒత్తిడిలతో వారు వానపాముల్లా మారి కాలం గడుపుతున్నారు. అందుకే వీరినినిందించేకంటే పాలకులనే బాధ్యులను చేయాలి. ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకునే నేతలు,నిరుపేదలు ఇలా బలైపోతున్నా, డబ్బు సంపాదనే ధ్యేయంగా వ్యవహరిస్తుంటే ఎవరికి చెప్పుకో వాలి? ఏమని చెప్పుకోవాలి? ఏదిఏమైనా రాజకీయాలకు అంతీతంగా అందరూ ప్రజాప్రతినిధులు ఆలోచించాల్సిన తరుణమిది. ఇన్ని అనర్థాలకు కారణమైన తాగుడుకు చరమగీతం పాడేందుకు అందరూ నడుం కట్టాల్సి న సమయమిది. ●

# ప్రజల మనసులకు దూరమవుతున్న నాయకులు!

జోస్యుల వేణుగోపాల్

ప్రధాన మంత్రికైనా, ముఖ్యమంత్రులకైనా తాము ప్రజలు గెలిపిస్తేనే ఆ స్థానంలో ఉన్నామనే విషయం అధికారానికి వచ్చిన తర్వాత ఏమాత్రం పట్టించుకున్నట్లు కనపడదు. క్రింది స్థాయి కార్యకర్తలకే అందుబాటులో లేని నాయకత్వం ఇక ప్రజల గురించి వారి సమస్యల గురించి పట్టించుకుంటారనే ఆశలేదు. భద్రతా కారణాల దృష్ట్యా కావచ్చు మరేదైనా కావచ్చు. ప్రజల సంగతి వదిలేస్తే ముఖ్యమంత్రి స్థాయిలో ఎమ్మెల్యేలకు, ప్రధానమంత్రి స్థాయిలో ఎం.పి.లకు కూడా చాలామందికి దర్శనభాగ్యం కరువే. పార్టీ ప్రయోజనాలు, అధికారమే ముఖ్యంగా బద్ధ శత్రువులతోనైనా బంధం కలుపుకుంటారు. వేరే పార్టీలో ఉండంగా మనమే వారిపై కుప్పలు తెప్పలుగా వెదజల్లిన దుర్గంధపు బురద మన పార్టీలో చేరంగానే తులసి తీర్థం చల్లి పరిమళ భరితం, పునీతం చేస్తాము. ఏ నాయకునికైనా తాము, తమ పార్టీ, తమవర్గం, తమ కులం ఆర్థికంగా బలపడడమే ఎజెండాగా అడుగులు పడతాయి తప్ప ఎన్నికల ముందిచ్చిన హామీలన్నీ అల్జీమర్‌తో అంటకాగుతాయి. చట్టం, ధర్మం, న్యాయం అన్నీ తమ చెప్పుచేతల్లో ఉండే సార్వభౌమత్వామే తమ అధికారమను కుంటున్నారు. ఒకప్పటి లాల్ బహదూర్ శాస్త్రి, టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాల రెడ్డి, దామోదరం సంజీవయ్య లాంటి వాళ్ళ తరంలో మరో ఆలోచన లేకుండా కేవలం ప్రజా సమస్యలే ఎజెండాగా పాలన సాగించేవారు. టెక్నాలజీ పరంగా ఎంతో అభివృద్ధి సాధించిన నేటి కాలంలో ఉచితాలు పక్కనబెడితే రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, మ్యారేజి సర్టిఫికెట్లు లాంటి ప్రభుత్వ పథకాలకు పనికి




వచ్చే రికార్డులన్నీ ఆన్‌లైన్‌లో పూర్తి స్థాయి అందుబాటులోకి రాలేదు. నేటికీ పైరవీలు,పైసల చెల్లింపులు తప్పడం లేదు. ఔట్ సోర్సి ంగ్ ఉద్యోగాలకు ఎటువంటి భద్రత లేదు. ఎవరు అధికారంలోకి వస్తారో ఎవర్ని ఉంచుతారో ఎవరిని తీసేస్తారో సందిగ్ధమే. మన పార్టీ అయితే అస్మ దీయులు, వేరే పార్టీ వారైతే తస్మదీయులు దాడుల, ప్రతి కార దాడుల భయం. ప్రతిపక్షాలైనా, అధికార పక్షాలైనా సరదాల మాటున కొంతమంది, పరదాల చాటున కొంత మంది, పర్యటనల బాటన మరి కొంతమంది,పాలన వంట బట్టని కొత్తవాళ్లు కొంతమంది, అధికారాల అలసత్వంలో మరి కొంతమంది.. కొంతమందికి రెస్టులు, మరి కొంత మంది అరెస్టులు, అందరూ ప్రజలకు దూరంగానే. పార్ల మెంటు, అసెంబ్లీలు జరుతున్నన్నాళ్లు, అందరినీ ఒకే సభలో టీ.వీల్లో చూడగలుగుతున్నామనే సంతృప్తి తప్ప, అక్కడ బల్లచరుపులు, కేకలు,వాయిదాలు,మాటలయుద్ధాలు, ఇగోలు, హావభావాల ప్రదర్శన తప్ప ఒక్క ప్రజా సమస్య పైనా పార్లమెంట్‌లో కానీ అసెంబ్లీలో కానీ కూలంకషంగా పూర్తి స్థాయి చర్చ జరిగి అందరి అంగీకారంతో చట్టం రూపుదాల్చుకున్న సందర్భం చాలాసంవత్స రాలుగా మనకు కనపడలేదు. కులం, మతం, పార్టీ, ఇలా ఎక్కువైతే పక్కన పెట్టాల్సి న అంశాలో వాటిపైనా సభల్లో రచ్చలు, రాద్ధాంతాలు జరుగుతుంటాయి. నాటి తరం రాజకీయాలను గమనించిన ఎంతోమంది సీనియర్లు నేటికీ రాజకీయాల్లో ఉన్నత పదవుల్లో కొనసాగుతున్నా విలువల మాటెత్తితే వీళ్ళు కూడా ఉగ్రరూపం దాలుస్తున్నారు. దేశ సార్వభౌమత్వాని కోసం, సర్వజన సంక్షేమంకోసం సర్వోన్నతమైన ప్రగతి కోసమే నిరంతరం రాజకీయాల్లో కొనసాగిన పాత తరం నాయకులను గుర్తు చేసుకుంటూ నేడు కూడా దేశవ్యాప్తంగా అత్యున్నతమైన పదవుల్లో కొనసాగుతున్న వారంతా అదే స్ఫూర్తితో పనిచేసి ప్రజల మనసుల్లో నిలవాలి. ●

# అలంకార ప్రాయంగా మిగిలిపోతున్న కామన్వెల్త్

రామ కిష్టయ్య సంగన భట్ల

కామన్వెల్త్ అనేది ఆయా దేశాలు ఎలాంటి లాంఛన ప్రాయమైన కట్టుబాట్లు లేకుండా.. సుహృద్భావంతో స్నేహపూర్వకంగా చారిత్రక సంబంధాలను కొనసాగిస్తూ కలిసివుండటానికి గల ఒక మార్గం. కామన్వెల్త్ ప్రపంచంలోని మూడో వంతు జనాభా గల దేశాల కూటమి. ఎన్నో మతాలు, జాతులు, భాషలు, సంస్కృతుల వారు ఇందులో భాగంగా ఉన్నారు. బ్రిటీష్ సామ్రాజ్యం దాని వలస రాజ్యాల స్థాపన ప్రక్రియను ప్రారంభించినప్పుడు, మాజీ బ్రిటిష్ కాలనీల నుండి స్వతంత్ర రాష్ట్రాల ఏర్పాటుకు, గతంలో సామ్రాజ్యంలో భాగమైన దేశాల సంస్థ అవసరంఏర్పడింది. కామన్వెల్త్ దినోత్స వాన్ని అంతకు ముందు 'ఎంపైర్ డే' అని పిలిచేవారు. అప్పటి రాయల్ కామన్వెల్త్ సొసైటీ అయిన రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్ కెనడియన్ శాఖ 'ఎంపైర్ డే 'జరపాలన్న సూచన చేసింది. ఈ ప్రతిపాదనను 1898లో కెనడియన్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ సమావేశంలో ప్రవేశపెట్టగా ఏకగ్రీవంగా ఆమోదించారు. అలా 'ఎంపైర్ డే' ఓ జాతీయ కార్యక్రమమైనది. 1884లో లార్డ్ రోజ్‌బెరీ అనే బ్రిటిష్ రాజకీయ నాయకుడు మారుతున్న బ్రిటిష్ సామ్రాజ్యాన్ని 'కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' గా అభివర్ణించాడు. ఇరవయ్యో శతాబ్దం ఆరంభంలో బ్రిటిష్ వలస పాలనలోని పలు దేశాలు స్వాతంత్ర్యం పొందటం ప్రారంభమైంది. ఆ క్రమంలో ఆయా దేశాలకు బ్రిటన్‌కు మధ్య ఆయా దేశాల మధ్య సంబంధాలు ఎలా ఉండాలనేందుకు ఒక రాజ్యాంగబద్ధమైన వ్యవస్థ అవసరమైంది. 1916 మే 24 వ తేదీన యునైటెడ్ కింగ్డమ్‌లో తొలిసారిగా 'ఎంపైర్ డే' ను దేశవ్యాప్తంగా జరుపుకున్నారు. 70వేల స్కూళ్లు, స్టాక్ ఎక్ఛేంజ్ వంటి సంస్థలు జెండా వందనం చేసి జాతీయ గీతంను ఆలపించారు. 1921 జనవరిలో 'ఎంపైర్ డే' ఉద్యమాన్ని వీలైనంతగా ముందుకు తీసుకు వెళ్లాలని భావించిన 'మీథ్ రాయల్ కలోనియల్ ఇన్స్టిట్యూట్‌ను లాంచనంగా ఆహ్వానించారు. ఇన్స్టిట్యూట్ సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటీ, మీథ్ బృందము కలిసి ఉద్యమ కార్యక్రమాలను రూపొందించారు. 1927 నుండి 1929 వరకు ఉద్యమ తొలి అద్యక్షుడుగా మీథ్ కొనసాగాడు. 1901లో మరణించిన క్వీన్ విక్టోరియా జన్మదినం అయిన మే 24వ తేదీన ఏటా 'ఎంపైర్ డే' నిర్వహించాలని నిర్ణయించారు. అలా 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడింది.1931లో, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఐరిష్ ఫ్రీ స్టేట్, న్యూఫౌండ్లాండ్, యూనియన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికాతో ఐదు ప్రారంభ సభ్యులతో బ్రిటిష్ కామన్వెల్త్ నేషన్స్ వెస్ట్ మినిస్టర్ శాసనం క్రింద స్థాపించబడింది. 1931లో 'బ్రిటిష్ కామన్వెల్త్ ఆఫ్ నేషన్స్' ఏర్పడగా,



1949లో ఆ పేరు నుండి 'బ్రిటిష్' పదాన్ని తొలగించారు. ఆ కూటమిలో చేరటమనేది ఆయా దేశాల ఇష్టాయిష్టాల మేరకే జరుగుతుంది. అలా 53దేశాలు ఇందులో సభ్యులుగా చేరాయి. చివరిగా చేరిన మొజాంబిక్, రువాండాలకు బ్రిటిష్ వలస రాజ్యంతో ఎలాంటి సంబంధం లేదు. బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమైన దేశాల కూటమిగా అది మారింది. ఆధునిక కామన్వెల్త్ కూటమి మొదట ఆస్ట్రేలియా, కెనడా, భారత్, న్యూజిలాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, యూకేలు సభ్య దేశాలుగా స్వతంత్ర దేశాల 'ఫ్రీ అసోసియేషన్' పేరుతో అది ఏర్పడింది. ఆ తరవాత అది 'కామన్వెల్త్ నేషన్స్'గా రూపాంతరం చెందింది. కామన్వెల్త్ కూటమిలో భాగమైన అత్యధిక దేశాలు బ్రిటిష్ సామ్రాజ్య పాలనతో ఏదో విధంగా సంబంధం ఉన్నవే. రవాండా, మొజాంబిక్ లాంటి దేశాలు మాత్రమే వాటికి అతీతం. రవాండా 2009లో, మొజాంబిక్ 1995లో కామన్వెల్త్ దేశాల కూటమిలో భాగమయ్యాయి. అవి గతంలో బ్రిటిష్ పాలనలోలేవు. ప్రపంచ దేశాలన్నింటి విస్తీర్ణంలో పావుభాగాన్ని కామన్వెల్త్ దేశాలే ఆక్రమిస్తున్నాయి. విస్తీర్ణం పరంగా కెనడా కామన్వెల్త్ కూటమిలో తొలిస్థానంలో, ప్రపంచంలో రెండోస్థానంలో ఉంది. ఆస్ట్రేలియా, భారత్‌లు కూడా విస్తీర్ణం పరంగా చాలా పెద్దవి. సమోవా, టువాలు, ఆంటిగ్వా లాంటి చిన్న దేశాలు కూడా కూటమిలో భాగంగా ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు 8.2 బిలియన్ ప్రజలు ఉన్నారు. 2024లో, ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ఇది 8.1 బిలియన్లకు చేరుకుందని పేర్కొంది. ప్రపంచ జానాభాలో మూడో వంతు ప్రజలు కామన్వెల్త్ కూటమిలో భాగమైన 53 దేశాల్లోనే జీవిస్తున్నారు. ఈ దేశాల్లో ఎక్కువమంది 30 ఏళ్ల లోపువారే. ఈ కూటమిలో జనాభా పరంగా భారతే అతి పెద్ద దేశం. మొత్తం కామన్వెల్త్ కూటమి దేశాల జనాభాలో సగం భారత్‌లోనే ఉంది. కూటమిలోని 31 దేశాల జనాభా 16 లక్షల కంటే తక్కువే. 2012 దాకా కామన్వెల్త్ కూటమికి ఎలాంటి రాజ్యాంగం లేదు. ఆ తరువాతే ప్రజాస్వామ్యం, లింగ సమానత్వం, శాంతి, భద్రత లాంటి 16 విలువలకు సభ్య దేశాలు కట్టుబడి ఉండాలని తీర్మానించుకున్నాయి. కామన్వెల్త్ సెక్రటేరియట్ లండన్‌లో ఉంది. విద్యారంగం నుంచి పట్టణ ప్రణాళిక వరకూ అనేకరంగాల్లో కామన్వెల్త్ సంస్థలు కృషి చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో ఆయా దేశాల్లో ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూసేందుకు పరిశీలకులు కూడా హాజరవుతుంటారు. అంతర్జాతీయ వ్యవహారాల్లో ఇతర దేశాల మీద ఆ కూటమి చూపే ప్రభావం ఏదీ లేదనే చర్చ ఉంది. సభ్య దేశాల మధ్య వాణిజ్య సంబంధాల కోసం కామన్వెల్త్ చేస్తున్నదేమీ లేదు. ఇందు కోసం అన్ని దేశాలూ ఏదో ఒక ప్రాంతీయ కూటమి లోనో అంతర్జాతీయ కూటమి లోనో భాగస్వాములుగా ఉన్నాయి. కామన్వెల్త్ అనేది రెండేళ్లకోసారి కామన్వెల్త్ దేశాల రాజకీయ అధినేతల సమావేశం, నాలుగేళ్లకోసారి కొన్ని పతకాల కోసం క్రీడలను నిర్వహించే అలంకార ప్రాయమైన సంస్థగా మిగిలిపోతున్నదనే విమర్శలు కూడా లేకపోలేదు. ●

# రాజీనామా యోచనలో బంగ్లా చీఫ్ యూనస్




## ఎన్నికలు నిర్వహించాలని ఒత్తిడి చేస్తున్న ఆర్మీ

**ఢాకా, మే 23:** బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత ప్రొఫెసర్ ముహమ్మద్ యూనస్ తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవైపు రాజకీయ పార్టీలు కలిసి రాకపోవడం, మరోవైపు ఎన్నికలను నిర్వహించాలని ఆర్మీ ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో ఆయన రాజీనామా గురించి ఆలోచిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

షేక్ హసీనా ప్రభుత్వాన్ని గద్దె దింపడంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థుల నేతృత్వంలోని నేషనల్ సిటిజన్ పార్టీ పార్టీ చీఫ్ నిద్ ఇస్లాం చేసిన వ్యాఖ్యలు ఈ వార్తలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యూనస్ రాజీనామా గురించి తాను కూడా వింటున్నానని, ఇదే విషయంపై చర్చించడానికి తాను ఆయన దగ్గరికి వెళ్లినట్లు ఇస్లాం పేర్కొన్నారు. అయితే రాజీనామా గురించి తాను ఆలోచిస్తున్నది నిజమే అని యూనస్ చెప్పారని ఇస్లాంఅన్నారు. రాజకీయ పార్టీలు ఒకే తాటిపైకి రాకపోతే తాను ఒక్కడిని ఏమీచేయలేనన్న అభిప్రాయన్ని ఇస్లాంతో యూనస్ వ్యక్తం చేసినట్లు బిబిసి బంగ్లా నివేదిం చింది. గత ఏడాది ఆగస్టు 5, 2024న షేక్ హసీనా ప్రభు త్వానికి వ్యతిరేకంగా బంగ్లా దేశ్‌లో భారీ నిరసనలు జరి గాయి. నిరసనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా దేశం విడిచి భారతదేశానికి వచ్చారు. ఉద్రిక్తతల నేపథ్యంలో తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్‌ను విద్యార్థి నాయకులు, ఆర్మీ, ఇతర రాజకీయ పార్టీలు నియమించారు. వాస్తవానికి డిసెంబర్‌లోగా ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ చీఫ్ జనరల్ వకీర్ ఉజ్ జమాన్ ఇప్పటికే యూనస్‌కు అల్టిమేటం జారీ చేశారు. మరోవైపు బంగ్లాదేశ్ ప్రతిపక్ష పార్టీ నాయకురాలు ఖలీదా జియా వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తు న్నారు. ఇదే సమ యంలో యూనస్ తీసు కున్న కొన్ని నిర్ణయాలు ఆర్మీకి నచ్చలేదు. దీంతో ఆర్మీ చీఫ్‌కు యూనస్‌కు మధ్య గ్యాప్ పెరుగుతూ వస్తోంది. వాస్త వానికి షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత ఆర్మీ చీఫ్‌కు యూనస్‌కు మధ్య మంచి సంబంధాలు ఉండేవి. రానురానూ అవి సన్నగిల్లుతూ వచ్చాయి. ఇంతలో, దేశంలో తీవ్రమైన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆర్థిక సవాళ్లు యూనస్‌ను మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి.

అన్ని వైపుల నుంచి సమస్యలు చుట్టు ముట్టిన నేపథ్యంలో తాను ఇక ప్రభుత్వాధి నేతగా కొనసాగలేనని యూనస్ విద్యార్థి పార్టీ నాయకుడు ఇస్లాంతో చెప్పినట్లు తెలుస్తోంది. షేక్ హసీనాకు చెందిన అవామీ లీగ్‌ను నిషేధించాలని మే 10న బంగ్లాదేశ్‌లో ఒక పెద్ద నిరసన జరిగింది. ఢాకాలో మళ్లీ నిరసనలు, హింసాత్మక సంఘటనలు చోటుచేసు కుంటున్నాయి. దేశంలో ఉన్న ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల కారణంగా తాను పని చేయలేకపోతున్నానని యూనస్ చెప్పినట్లు సమాచారం. ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు కలిసి రాకపోతే తాను రాజీనామా చేయడం కంటే గత్యంతరం లేదన్న యోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. యూనస్‌తో కలిసి ప్రభుత్వంలోకి వచ్చిన చాలామంది నాయకులు ఇప్పటికే రాజీనామా చేశారు.

తాను కూడా ఇక పదవిలో కొనసాగడా నికి ఇష్టపడటం లేదని, అందుకే కొత్త తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని యూనస్ విద్యార్థి నాయకులను కోరినట్లు సమాచారం. యూనస్ రాజీనామా వార్తలపై నిపుణులు మరో విధంగా స్పందిస్తున్నారు. యూనస్‌పై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో రాజీనామా చేస్తానని బెదిరించి మద్దతును పెంచుకునే యోచనలో ఉన్నట్లు కొందరు విమర్శలుచేస్తున్నారు.




# హింసను వీడుతున్న ఈశాన్య ప్రాంతం!

## పెట్టుబడులకు హబ్‌గా మారుస్తాం: ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, మే 23:** ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా నేడు పురోగమిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. వాటి అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ మేరకు ప్రధాని మోడీ రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో పాల్గొని ప్రసంగించారు. ఈ ఈవెంట్‌కు ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్యవేత్తలతో పాటు తదితరులు హాజరయ్యారు. గతంలో ఈశాన్య ప్రాంతంఅంటే బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరుగా ఉండేదని, దానివల్ల యువత చాలా అవకాశాలు కోల్పోయారని నరేంద్ర మోడీ అన్నారు. అయితే గడచిన దశాబ్ద కాలంలో దేశంలోని ఈశాన్యప్రాంత యువత హింసను వదిలిపెట్టారని తెలిపారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదన్నారు. రానున్న కాలంలో ఈశాన్య ప్రాంతాన్ని అవకాశాల భూమిగా చేయడం, జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల కీలక వాటాదారులు, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలను ఒకే వేదిక వస్తారని చెప్పారు. పలు రోడ్‌షోలు, రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్‌సమావేశం వంటి ప్రీసమిట్ కార్యక్రమాల తర్వాత ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిఖరాగ్ర సమిట్‌లో మంత్రుల సమావేశాలు, బిజినెస్ టు గవర్నమెంట్ సెషన్స్, బిజినెస్ టు బిజినెస్ మీటింగ్స్ పాలసీ ఎగ్జిబిషన్లు వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు. పర్యాటకం, వ్యవసాయఆహార ప్రాసెసింగ్ అనుబంధరంగాలు, వస్త్రాలు,చేనేత, హస్తకళలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధి, సమాచార సాంకేతికత సమాచార సాంకేతికత ఆధారిత సేవలు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఇంధనం, వినోదం, క్రీడా రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై ఈసదస్సు ప్రధానంగా దృష్టి సారించింది.

## బెయిల్ రావడంతో గ్యాంగ్‌రేప్

# నిందితుల కార్లర్యాలీ

**హావేరి(కర్ణాటక),మే 23:** కర్ణాటకలో జరిగిన ఓ సామూహిక అత్యాచారం కేసులో నిందితులకు బెయిల్ లభించడం, ఆ తర్వాత వారు భారీ ఊరేగింపు నిర్వహించడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. సుమారు 16 నెలల క్రితం జరిగిన ఈ దారుణ ఘటనకు సంబంధించి ఏడుగురు ప్రధాన నిందితులకు హావేరి సెషన్స్ కోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. హావేరి జిల్లాలో 2024 జనవరి 8న ఓ మతాంతర జంట హోటల్ గదిలో ఉండగా, కొందరు వ్యక్తులువారిపై దాడిచేశారు. మహిళను సమీపంలోని అటవీ ప్రాంతానికి లాక్కెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. ఈ కేసుకు సంబంధించి అఫ్తాబ్ చందనకట్టి, మదార్ సాబ్ మండక్కి, సమీవుల్లా లాలనవర్, మహమ్మద్ సాదిక్ అగసిమని, షోయబ్ ముల్లా, తౌసిప్ చోటి, రియాజ్ సవికేరి అనే ఏడుగురు ప్రధాన నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఇటీవల వీరికి బెయిల్ లభించడంతో, హావేరిలోని అక్కి ఆలూర్‌పట్టణంలో బైక్‌లు,కార్లతోభారీ ఊరేగింపు నిర్వహించారు. నిందితులు నవ్వుతూ, విజయ సంకేతాలు చూపుతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో తీవ్ర దుమారం రేగింది.

# హార్వర్డ్ వర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై నిషేధం

## నిధులకోత పెట్టిన ట్రంప్.. మరో కొత్త ఉత్తర్వు జారీ



**వాషింగ్టన్, మే 23:** హార్వర్డ్ యూనివర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశంపై ట్రంప్ సర్కారు నిషేధం ప్రకటించింది. ఇప్పటికే యూనివర్సిటీకి నిధుల్లో కోత పెట్టిన అమెరికా ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం నుంచి హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలను నిషేధం విధించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) కార్యదర్శి క్రిస్టి నోయెమ్ యూనివర్సిటీకి లేఖ రాసారు. ట్రంప్ సర్కారు నిర్ణయం తర్వాత హార్వర్డ్ ఇకపై కొత్త విదేశీ విద్యార్థులను అడ్మిషన్లు ఉండవు. ఇప్పటికే యూనివర్సిటీలో చదువుతున్న విదేశీ విద్యార్థులు మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కావాల్సి ఉంటుంది. లేకపోతే అమెరికాను విడిచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ రెండింటిలో ఏది చేయకపోయినా చట్టపరమైన చర్యలు ఉంటాయని నోయెమ్ హెచ్చరించారు. విదేశీ విద్యార్థులపై నిషేధం నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని నోయెమ్ లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా, విశ్వవిద్యాలయం స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (ఎస్ఇవిఐఎస్) సర్టిఫికేషన్ కూడా ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసినట్లు చెప్పారు. విదేశీ విద్యార్థులు వీసాలు, యునైటెడ్ స్టేట్స్‌లో చదువుకోవడానికి ప్రవేశం పొందే వ్యవస్థనే ఎస్ఇవిఐఎస్ అంటారు. హార్వర్డ్ యూనివర్సిటీపై ట్రంప్ సర్కారు తీవ్రమైన ఆరోపణలు చేసింది. హార్వర్డ్‌లో యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతోందని, చైనా కమ్యూనిస్ట్ పార్టీతో వర్సిటీ కలిసి పనిచేస్తుందని, అలాగే, హమాస్‌కు మద్దతుగా వ్యవహరిస్తోందని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. విదేశీ విద్యార్థులను చేర్చుకోవడం, వారి నుంచి అధిక ట్యూషన్ ఫీజుల నుంచి బిలియన్ డాలర్ల సంపదను కూడబెట్టుకోవడం విశ్వవిద్యాలయాలకు హక్కు కాదని నోయెమ్ చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో 140 కంటే ఎక్కువ దేశాల నుంచి ఏటా అడ్మిషన్లు పొందుతున్నారు.

ఒక్క మసాచుసెట్స్‌లోని హార్వర్డ్ కేంబ్రిడ్జ్ క్యాంపస్‌లోనే దాదాపు 6,800 మంది విదేశీ విద్యార్థులు చేరుతున్నారు. వీరిలో ఎక్కువ మంది గ్రాడ్యుయేట్ విద్యార్థులే. ట్రంప్ సర్కారు నిర్ణయాన్ని హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఖండించింది. ఇది చట్టవిరుద్ధమైన చర్యగా అభివర్ణించింది. ఈ చర్య యూనివర్సిటీకి, అమెరికాకు తీవ్రమైన హాని కలిగించే అంశంగా పేర్కొంది.

# అత్యవసరసమయంలోనూ పాక్ మన విమానాలు అనుమతించలేదు

## పౌరవిమానయానశాఖ డైరెక్టర్‌జనరల్ వెల్లడి



**న్యూఢిల్లీ, మే 23:** అత్యవసర సమయంలో ల్యాండింగ్‌చేయాలని కోరినప్పటికీ పాకిస్థాన్ తన గగనతలంలోకి ప్రవేశించేందుకు అనుమతి నిరాకరించిందని పౌరవిమానయాన సంస్థ డైరెక్టర్ జనరల్ శుక్రవారం తెలిపారు. ఢిల్లీనుంచి శ్రీనగర్‌కు బయలుదేరిన ఇండిగో విమానం బుధవారం కుదుపులకు లోనయింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కారణంగా ఇండిగో విమానం అప్పటికే పాకిస్తాన్ గగనతలంవైపు ఉండటంతో అత్యవసరంగా ప్రవేశించేందుకు అనుమతికోరింది. అత్యవసరపరిస్థితి అని స్పష్టం చేసినా పాకిస్తాన్ నిరాకరించిందని డిజిసిఎ వెల్లడించింది. పాకిస్తాన్ తన గగనతలాన్ని భారత విమానాలకు నిషేధించిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ సింధూర్‌నుంచి కూడా ఈ నిషేధం మరోనెలపాటు పొడిగించింది. దీనిపై డిజిసిఎ అధికారిక ప్రకటనచేస్తూ ఈ విషయమై విచారణచేస్తున్నట్లు వెల్లడించింది. 6ఇ-2142, ఎ321 నియో ఎయిర్‌క్రాఫ్ట్ పఠాన్‌కోట్ సమీపంలోకి వచ్చేసరికి భారీ ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణం రావడంతో కుదుపులకు లోనయింది. క్రూసిబ్బంది నివేదికను అనుసరించి ఎయిర్‌ఫోర్స్ ఉత్తర కంట్రోల్‌కు సమాచారం ఇస్తూ ఎడమవైపు అంతర్జాతీయ సరిహద్దుకు వెళ్లేందుకు అనుమతి కోరారు. అయితే అందుకు అనుమతి రాలేదు. ఆ తర్వాత క్రూ సిబ్బంది లాహోర్ కంట్రోల్‌రూమ్‌ను సంప్రదించారు. వాతావరణం నుంచి తప్పించుకునేందుకు కోరారు. లాహోర్‌సిబ్బందికూడా నిరాకరించారు. విమానంలోని క్రూ ముందు వెనక్కివచ్చేయాలని ప్రయతిననంచారు. అయితే అప్పటికే వాతావరణం పూర్తిగా మారిపోయింది. దీనితో అతితక్కువ దూరం ఉన్న రూటులో శ్రీనగర్‌కు వచ్చేందుకు ప్రయత్నించింది.అయినా కూడా ఉరుముల,మెరుపులు వాతావరణం ఎదుర్కొనక తప్పలేదు. దీనితో తప్పనిసరిపరిస్థితుల్లో ఎయిర్‌క్రాఫ్ట్ స్పీడు నిమిషానికి 8500 అడుగులు చొప్పున పెంచుకుంటూపోయారు. ఉరుములు మెరుపులు వాతావరణం అధిగమించేంతవరకూ ఇదే స్పీడును కొనసాగించారు. శ్రీనగర్ ఎటిసికి సమాచారం ఇచ్చి వెంటనే రాడార్ సంకేతాలు అందుకునేలా చేసుకోవడంతో విమానం సజావుగా లాండ్ అయింది.

# అమ్మా.. నేను దొంగను కాదే.. నన్ను నమ్మవే...!

## ఆత్మహత్యకు ముందు లేఖరాసిన 12 యేళ్ల బాలుడు

**కోల్‌కత్తా, మే 23:** అమ్మా నేను చిప్‌ల ప్యాకెట్ దొంగతనం చేయలేదే. పదిమందిలో నాకు జరిగిన అవమానం భరించలేకున్నా అంటూ ఒకనోట్‌రాసి పెట్టి మరీ 12 ఏళ్ల బాలుడు పశ్చిమబెంగాల్‌లో ఆత్మహత్యచేసుకున్న ఉదంతం చూపరులను కంటతడ పెట్టింది. పశ్చిమ్‌మెడ్నిపూర్ జిల్లాలో ఈసంఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. కృష్ణేందు దాస్ అనే ఏడోతరగతి విద్యార్థి ఒక షాపులోకి వెళ్లి చిప్స్ కొనుగోలు కోసం చూస్తున్నాడు.

షాప్‌కీపర్‌ను పదేపదే చిప్స్‌కావాలని కోరినట్లు ఆతడి కుటుంబీకులు చెపుతున్నారు. షాప్‌కీపర్ సుభాంకర్ దీక్షిత్ కేకలు విన్నా స్పందించలేదని తెలుస్తోంది. అంకుల్ నేను చిప్స్‌కొనుక్కుంటానని చెప్పినా పట్టించుకోలేదని ఆసమయంలో అక్కడ ఎవ్వరూలేకపోవడంతో ప్రవేశద్వారం వద్దనే ఉన్న ప్యాకెట్‌ను తీసుకున్నట్లు తెలిపారు.

ఆ తర్వాత సొమ్ములు ఇవ్వచ్చులే అన ఉద్దేశ్యంతోనే తీసుకున్నట్లు కుటుంబీకులు చెపుతున్నారు. ఆ తర్వాత షాప్‌కీపర్ వచ్చాడు. కృష్ణేందును కిందపడేసి తీవ్రంగా కొట్టి ఆతడిచేత ప్రజల గుంపు ముందు గుంజీలు తీయించినట్లు కుటుంబీకులు పోలీస్ ఫిర్యాదులో తెలిపారు. బాలుడి తల్లికూడా ఆ సంఘటన ప్రాంతానికివెళ్లి తన కుమారుడినే తిట్టిందని తేలింది. తాను సొమ్ములు తర్వాత ఇవ్వచ్చులే అనే తీసుకున్నానని, అయితే షాప్‌కీపర్ తనను కొడుతూ తిడుతున్నాడని చెప్పాడు. దీక్షిత్ సమ్మతి లేకుండా తీసుకున్నందుకు ఆమె షాప్‌కీపర్‌కు క్షమాపణలు చెప్పింది. ఇంటికిరాగానే తన గదిలోకి పోయి తలుపులు వేసుకున్నా బాలుడు నోట్‌రాసి ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు.

స్పృహతప్పి పడి ఉన్న కుమా రుడివద్ద సగం ఖాళీ అయిన పురుగు మందుల సీసాకూడా కనిపించింది. పక్కనే ఒకనోట్‌కూడా రాసి పెట్టి ఉంది. అమ్మా నేను దొంగను కాదే. నేను చిప్స్‌ప్యాకెట్ తస్కరించలేదే.. అంకుల్ అక్కడ లేడే. తిరిగొస్తుంటే కుర్‌కురే ప్యాకెట్ రోడ్డుపై పడి ఉందని, నాకు కుర్‌కురే ఇష్టం అని నీకు తెలుసుగా అని రాసి పురుగు మందు తాగి నందుకు నన్ను క్షమించవే అని రాసి పెట్టి ఆత్మహత్యకు యత్నించాడు. వెనువెంటనే బాలుడిని ఆసుపత్రికి తరలించి ఐసియులో చేర్పించినా తర్వాతచనిపోయినట్లు తేలింది. బాలుడు చనిపోయినట్లు తెలియగానే షాప్‌కీపర్ కూడా అదృశ్యం అయ్యాడు. ఆతడికోసం గాలిస్తున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

# సియాంగ్ ప్రాజెక్టు వద్దంటున్న గ్రామాల ప్రజలు!

## చైనానుంచి ముప్పు తప్పదంటున్న ముఖ్యమంత్రి పెమా ఖండూ



**ఇటానగర్, మే 23:** రాష్ట్రంలోని సియాంగ్ జిల్లాలోని బిగింగ్ గ్రామంలో నిర్మించతలపెట్టిన 11వేల మెగావాట్ల సియాంగ్ ఎగువ బహుళార్థసాధక ప్రాజెక్టుసర్వేను ఆప్రాంత ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ప్రాజెక్టు సర్వేకోసం గ్రామాల్లో శాంతిభద్రతల సమస్యలు రాకుండా కేంద్ర సాయుధ దళాలను నియమించడంపైనా స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. సియాంగ్ జిల్లాకేంద్రంలోను, పరిసర గ్రామాల్లోను ఈ కేంద్రబలగాలను మొహరించారని గ్రామస్తులు చెపుతున్నారు. ఎగువ సియాంగ్, తూర్పు సియాంగ్ జిల్లాల్లోకూడా ఇదేపరిస్థితి ఉందని, జాతీయ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ఈగ్రామాల్లో సర్వే సాధ్యాసాధ్యాల నివేదికను రూపొందించేందుకు యత్నిస్తుండటంతో గ్రామస్తులు అడ్డుకుంటున్నారు. సియాంగ్ నదిపై నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టువల్ల తమకు అపారనష్టం వాటిల్లుతుందని ఆప్రాంత రైతులు చెపుతున్నారు. నిరసనకారులు మొత్తం అందరూ మహిళలే తమ ఇళ్లనుంచి బయటికి వచ్చి ప్లకార్డులు ప్రదరిస్తూ నిరసన నినాదాలుచేసారు. సియాంగ్ స్వదేశీ రైతు వేదిక (సిఐఎఫ్ఎఫ్) ఆధ్వర్యంలో నిరవధిక ధర్నాకు కూడా పిలుపునిచ్చారు. మరికొన్ని స్థానిక సంఘాలు ఇందుకు తోడయ్యాయి. వెంటనే పారామిలిటరీ దళాలను ఉపసంహరించాలని, ఎస్ఐఎఫ్ఎఫ్‌తో చర్చలుజరిపి ఈ ప్రాజెక్టువల్ల దెబ్బతింటున్న కుటుంబాలను పరిగణనలోనికి తీసుకోవాలని డిమాండ్‌చేసారు. వాస్తవానికి ఈ ఫోరం ఆధ్వర్యంలో ఈరైతు కుటుంబాలు నిరవధికంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. నిర్బంధ సర్వే అనేది రాజ్యాంగం మాకు కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడ మేనన్నారు. అధికారాలను ఉపయోగించి ప్రభుత్వం తమహక్కులను కాలరాస్తోందని ఆరోపించారు.

# కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు ఢిల్లీకోర్టు నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 23:** ఆప్ నాయకుడు సోమ్‌నాథ్ భర్తీ భార్య లిపికా మిత్రా దాఖలుచేసిన పరువునష్టం కేసులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు ఢిల్లీకోర్టు నోటీసులు పంపించింది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో సీతారామన్ తనకు తన భర్తకు పరువుకు భంగం కలిగించేలా అప్రతిష్టాకరమైన వ్యాఖ్యలుచేసారని ఆమె ఆరోపించారు. మిత్రా కథనం ప్రకారం ఆర్థికమంత్రి తమ మధ్య ఉన్న పాత వివాదాలను తెరపైకి తెచ్చి సోమ్‌నాథ్‌భర్తీ ప్రతిష్టకు భంగం కలిగించే ప్రయత్నంచేసి ఎన్నికల్లో కారుచౌక లబ్ధిపొందేందు యత్నించారని ఆరోపించారు. దేశంలో ప్రతి భార్యభర్తల మధ్య జరిగినట్లే తమ మధ్యకూడా వివాదాలు వచ్చాయని, అయితే స్నేహితులు, శ్రేయోభిలాషుల జోక్యంతో ఈ సమస్యలు 2019 మే ఏడోతేదీనే పరిష్కారం అయ్యాయన్నారు. దీనితో తాము తమ పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నామన్నారు. ఆర్థికమంత్రి తనను, తనభర్తను కావాలనే కించపరిచారని, తమ రాజకీయ లబ్ధికోసం, బిజెపి అభ్యర్థి గెలుపుకోసం ఇలాంటి చౌకబారు ప్రచారంచేసారని, అందువల్లనే తనభర్త ఓటమి పాలయ్యారని ఆరోపించారు. నేను నాభర్త పిల్లలతో సంతోషంగా జీవిస్తున్నట్లు తెలిపారు. సీతారామన్ వ్యాఖ్యలు తప్పుదారిపట్టించేవిగానే కాకుండా భర్తీ ప్రతిష్టను దెబ్బతీసేవిగా ఉన్నాయని,సంఘంలో కూడా ఆయన పరువుకు భంగం కలిగించారన్నారు. ఆమె పిటిషన్‌తో అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ పారస్ దలాల్ ఈనెల 19వ తేదీ ఉత్తర్వులు జారీచేస్తూ ఆర్థిక మంత్రికి నోటీసులు జారీచేయాలని, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత పరిధిలో ఈనోటీసులు ఇవ్వాలన్నారు. బిఎన్ఎస్ఎస్ 223 సెక్షన్‌కింద ఈకేసులోప్రతివాదికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అందువల్లనే ప్రతివాదికి నోటీసులు జారీచేయాలని ఆదేశించారు. తర్వాత విచారణను జూన్ 12వ తేదీకి వాయిదావేసారు.

# కేంద్రానికి ఆర్‌బిఐ భారీ డివిడెండ్

## రూ.2.69 లక్షలకోట్లు బదిలీచేస్తున్న కేంద్ర బ్యాంకు

**న్యూఢిల్లీ, మే 23:** భారతీయ రిజర్వుబ్యాంకు 2025 ఆర్థిక సంవత్సరానికి రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్‌ను ఇస్తోంది. 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2.10లక్షలుఇచ్చిన విషయం తెలిసిందే. దాంతో ఈ ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక లోటును 4.4 శాతానికి తగ్గించడంలో మోడీ ప్రభుత్వానికి ఉపయోగపడనున్నది. గత సంవత్సరంలో పోలిస్తే 2025 ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్ 37.37శాతం పెరిగింది. కంటింజెన్సీ రిస్క్‌బఫర్ 6.5శాతం నుంచి7.50 శాతానికి పెరిగింది. ఇదిలా ఉండగా.. ఆర్‌బీఐ రూ.3లక్షల కోట్ల వరకు డివిడెండ్‌ను బదిలీ చేసే అవకాశం ఉందని పలు నివేదికలు తెలిపాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ ఆర్‌బీఐ, ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థల నుంచి రూ.2.56 లక్షల కోట్ల డివిడెండ్ ఆదాయాన్ని అంచనా వేసింది. శుక్రవారం జరిగిన 616వ సెంట్రల్ బోర్డు సమావేశంలో ఆర్‌బీఐ అధికారులు, ప్రపంచదేశీయ ఆర్థిక పరిస్థితిని సమీక్షించారు. ఇందులో అంచనాలకు వచ్చే నష్టాలున్నాయి. మోడీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వానికి రూ.2,68,590.07 కోట్ల మిగులును బదిలీ చేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా బోర్డు సీబీఆర్‌ను పెంచుతున్నది. ఇది మొండి రుణాలు, పడిపోతున్న ఆస్తి విలువలు, సిబ్బంది ఖర్చులు తదితర నష్టాలను కవర్ చేసేందుకు సహాయపడనున్నది.

ఈ మొత్తం చెల్లింపుతో 2025-26 ఆర్థిక సంవత్సరం కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోనున్నది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టిన విషయం తెలిసిందే. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డు స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలు ఉండగా 2024 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2025 మధ్య 371.6 బిలియన్ డాలర్లను విక్రయించినట్లుగా అంచనా. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గిస్తాయని, ప్రభుత్వ వ్యయం, బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని సైతం పెంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.

# కోటియా అభివృద్ధికి 16 మంది సభ్యులతో కమిటీ


## ఆంధ్రతో వివాదం వేళ.. ఒడిశా ప్రభుత్వం చర్యలు

## రెండు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా సరిహద్దు వివాదం

**భువనేశ్వర్, మే 23:** కోరాపుట్ జిల్లాలోని వివాదాస్పద కోటియా ప్రాంతంలో పరిపాలనా నియంత్రణను బలోపేతం చేసి అభివృద్ధిని వేగవంతం చేయాలన్న వ్యూహాత్మక చర్యగా, ఒడిశా ప్రభుత్వం 16 మంది సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి సురేష్ పూజారి అధ్యక్షతన ఈ కమిటీ, సంక్షేమ సేవల సమర్థవంతమైన అమలుకు, ఒడిశా భౌగోళిక సమగ్రతను రక్షించేందుకు మరియు ప్రాంతీయ సాంస్కృతిక గుర్తింపును ప్రోత్సహించేందుకు పనిచేస్తుంది. కోరాపుట్ జిల్లా, పోటాంగి బ్లాక్‌లోని 28 రెవెన్యూ గ్రామాలతో కూడిన కోటియా గ్రామ పంచాయతీపై ఒడిశా మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య దశాబ్దాలుగా సరిహద్దు వివాదం కొనసాగుతోంది. 1936 నాటి ఒరిస్సా ఆర్డర్ వంటి చారిత్రక మరియు పరిపాలనా ఆధారాలు కోటియాను ఒడిశాలో భాగంగా గుర్తించినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ 21 గ్రామాలపై తన అధికారం కొనసాగిస్తూ వస్తోంది. రెండూ రాష్ట్రాలు ప్రత్యామ్నాయ సంక్షేమ సేవలు అందించడంతో సుమారు 5,500 గిరిజనుల జీవితాల్లో అయోమయం, ద్వంద్వ గుర్తింపు సమస్యలు ఎదురవుతున్నాయి. ఇటీవల ఆంధ్రప్రదేశ్ అధికారులు నేరెడివల్స గ్రామంలోకి ప్రవేశించి ఆధార్ వివరాలు నవీకరించడం, పింఛన్లు మరియు విద్యార్థులకు అనుబంధ సహాయం వంటి సేవలు అందించడంతో వివాదాన్ని మరింత తీవ్రతరం చేసింది. ఇదే సమయంలో, ఒడిశా విద్యుత్ ఉపకేంద్రం వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను అడ్డుకునేందుకు ఆంధ్ర అధికారులు యత్నించినట్లు సమాచారం. కోటియా ప్రాంత అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిఫారసు చేయడంస్వతంత్ర కార్యాలయంతో కూడిన సీనియర్ అధికారిని నాయకత్వం వహించే ప్రత్యేక పరిపాలనా ఏజెన్సీ ప్రతిపాదించడం ఆంధ్రప్రదేశ్ అందించే సంక్షేమ పథకాలతో పోల్చి, ఒడిశా పథకాలు మరింత పోటీగా లేదా మెరుగ్గా ఉండేలా చూడటం. "ఒడియా అస్మితా" కార్యక్రమం కింద ఒడియా భాష, సంస్కృతి మరియు సంప్రదాయాలను ప్రోత్సహించడంవివిధ శాఖల పథకాల సమన్వయంతో సమగ్ర అభివృద్ధి సాధించటం ఈ కమిటీ ముఖ్య లక్ష్యంగా చెపుతున్నారు. ఈ కమిటీలో రెవెన్యూ, హోం, ఎస్టీ,ఎస్సీ అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, కార్మిక, ఆహార సరఫరా, ఆరోగ్యం, విద్య, పంచాయతీరాజ్ మరియు ఒడియా భాషా సంస్కృతి శాఖల సీనియర్ అధికారులు సభ్యులుగా ఉన్నారు.

అదనంగా, కోరాపుట్ కలెక్టర్ మరియు ఎస్పీ, దక్షిణ పశ్చిమ పరిధి డిఐజి, సదరన్ రెవెన్యూ డివిజినల్ కమిషనర్ (ఆర్డీసీ) కూడా సభ్యులుగా ఉన్నారు. ఈ కమిటీని సీఎం మోహన్ చరణ్ మఝీ ఆధ్వర్యంలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశం తర్వాత ఏర్పాటు చేయడం, కోటియా విషయంలో ఒడిశా ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని సూచిస్తుంది. ఇది ఒడిశా పరిపాలనా ఖచ్చితత్వాన్ని మరియు ప్రాంతీయ సమగ్ర అభివృద్ధిని భద్రపరిచే విధంగా విధాన, సంస్థాగత మద్దతును అందించనుంది కేంద్ర ప్రభుత్వం మాత్రమే రాష్ట్రాల సరిహద్దులను మార్చగలదని సుప్రీం కోర్టు స్పష్టతనిచ్చినప్పటికీ, సేవల అందకం మరియు గుర్తింపుతో కూడిన భూవివాదం కోటియా ప్రజల దైనందిన జీవితాలపై ప్రభావం చూపుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం తాజా చర్యగా తీసుకున్న కమిటీ ఏర్పాటు, తన హక్కును సమర్థంగా వినిపించడం మరియు సరిహద్దు ప్రాంతంలో సమగ్ర అభివృద్ధికి దోహదపడే ప్రయత్నంగా భావించబడుతోంది.

# హేమ్‌కుండ్‌సాహిబ్ గురుద్వారా యాత్ర ప్రారంభం!



**డెహ్రాడూన్, మే 23:** రాష్ట్రంలోని ఛమోలి జిల్లాలో ఉన్న శ్రీహేమ్‌కుండ్‌సాహిబ్ గురుద్వారా భక్తులకోసం తెరిచారు. సాంప్రదాయ ప్రార్థనల్లో ముఖ్యమంత్రి పుష్కరసింగ్‌ధామి కూడా పాల్గొన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ సర్దార్ గుర్మీత్‌సింగ్ తదితర ప్రముఖులు ఈప్రార్థనల్లో పాల్గొన్నారు. అధికారికంగా గురుద్వారాను ప్రారంభించినప్పటికీ వార్షిక యాత్ర ఇప్పటికే ప్రారంభించారు. మొదటి బ్యాచ్ యాత్రీకులు గురువారంనుంచే బయలుదేరారు. రిషికేశ్‌లోని లక్ష్మణ్‌ఝూలారోడ్డులో ఉన్న హేమ్‌కుండ్ గురుద్వారా సాహిబ్‌నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ సర్దార్ గుర్మీత్‌సింగ్, ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. పంజ్‌ప్యారే ఆధ్యాత్మిక మార్గనిర్దేశనంలో ఈ యాత్ర జరుగుతుందని చెపుతున్నారు. ఉత్తరాఖండ్ వంటి దైవభూమికి ప్రపంచం నలుమూలలనుంచి యాత్రీకులకు ఆహ్వానం పలుకుతున్నట్లు సీఎం ధామి చెప్పారు. చార్ ధామ్ యాత్రకు వచ్చే భక్తులతరహాలోనే ఈ యాత్రకు భారీ సంఖ్యలో యాత్రీకులు,భక్తులు వస్తారు.

## హైదరాబాద్‌కు 2 వేల ఎలక్ట్రిక్ బస్సులపై

### కేంద్రమంత్రి కుమారస్వామికి మంత్రి పొన్నం ధన్యవాదాలు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తికి స్పందించి హైదరాబాద్‌కి 2 వేల ఎలక్ట్రిక్ బస్సులు ప్రకటించిన కేంద్ర మంత్రి కుమార స్వామికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. ప్రధానమంత్రి ఈ-డ్రైవ్ పథకం కింద హైదరాబాద్‌కి 2వేల ఎలక్ట్రిక్ బస్సులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి కుమార స్వామి ప్రకటించడం పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ఈవీ పాలసీ తీసుకొచ్చిందని 100 శాతం టాక్స్ మినహాయింపు చేస్తున్నామన్నారు. దాంతోపాటు హైదరాబాద్ నగరంలో ఓఆర్ఆర్ లోపల నడిచే ఆర్టీసీ బస్సులను పూర్తిగా 2800 ఎలక్ట్రిక్ బస్సులు నడపాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించిందని... ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సహ కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి గతంలో కేంద్రమంత్రి కుమారస్వామిని కలిసి ఎలక్ట్రిక్ బస్సులకు సహకరిం చాలని విజ్ఞప్తి చేశామని మంత్రి పొన్నం ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని హైదరాబాద్ నగరానికి ప్రధాన మంత్రి ఇ-డ్రైవ్ పథకం కింద 2వేల బస్సులు కేటాయిస్తామని తెలపడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తంచేశారు. మిగిలిన 800 ఎలక్ట్రిక్ బస్సులు కూడా కేటాయించాలని కేంద్రానికి మంత్రి విజ్ఞప్తి చేశారు.

## రేవంత్‌పై బిజెపి, బిఆర్ఎస్ కుట్రలు

### ఇడిలతో వేధిస్తే కార్యకర్తలు సహించరు

### ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దేశంలోనే గొప్ప పేరు వస్తుందన్న భయంతో బిజెపి, బిఆర్ఎస్ కుట్ర చేస్తున్నాయనీ ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఆరోపించారు. శుక్రవారం సిఎల్‌పి కార్యలయంలో ఆయన మాట్లాడుతూ మాదిగలకు మంత్రివర్గంలో అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరామని ఆయన తెలిపారు. మాదిగలకు న్యాయం జరగాలి, అన్నింట్లో మాదిగలే ముందుండి పోరాడుతున్నారని అన్నారు. ఇడి ఛార్జ్ షీట్ లో సిఎం రేవంత్ రెడ్డి పేరు ఉందని బీఆర్ఎస్, బిజెపిలు తెగ హడావిడి చేస్తున్నాయని ఆయన విమర్శించారు. పదేళ్ల పాటు బిఆర్ఎస్ పార్టీ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదని గుర్తుచేశారు. విపక్ష పార్టీ లపైన కేంద్రం ఇడి ని ప్రయోగిస్తోందని అన్నారు. ప్రశ్నించే వారి ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వేధిస్తోందని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు బిజెపికి దగ్గరుండి ఓట్లు వేయించారని అందుకే ఎంపి సీట్లు ఎనిమిది గెలిచాయని అన్నారు. బిఆర్ఎస్ రజతోత్సవ సభలో బిజెపి పైన ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆయన అన్నారు. తెలంగాణకు నిధులెందుకు ఇవ్వడం లేదని కేంద్రాన్ని బిఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదు..?!! అని నిలదీశారు. ఇడిని అడ్డం పెట్టుకుని వేధించడానికి ప్రయత్నిస్తే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మడం లేదని ఆయన అన్నారు ఆ పార్టీ లేవడం లేదు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైపే జనం నిలబడతారని అన్నారు. ఎమ్మెల్యే తుంగతుర్తి మందుల సామేల్ మాట్లాడుతూ జనాభా లో మాదిగలు 17 శాతం మంది ఉన్నారనీ నిజమైన మాదిగలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి విన్నవించామని అన్నారు. మల్లిఖార్జున ఖర్గే, సోనియా, రాహుల్ , కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్ లను కూడా కలిసి వేడుకొంటామని చెప్పారు. సిఎం రేవంత్ రెడ్డి మాదిగల పక్షపాతిని వర్ణించారు. వర్గీకరణ చేసి దశాబ్దాల కలను రేవంత్ రెడ్డి నేరవేర్చారని సామేల్ కితాబు ఇచ్చారు. మేం మాలల ను గౌరవిస్తామని ఆయన చెప్పారు. మాదిగలు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారని ఆయన గుర్తుచేసుకొన్నారు. మాదిగలు సిఎం రేవంత్ రెడ్డి కి, ప్రభుత్వానికి అండగా నిలిచారని తెలిపారు. గతంలో దళితులను కేసీఆర్ అగౌరవపర్చారని దామోదర రాజనర్సింహా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడారని ఆయనను కూడా గౌరవిస్తామని అన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అనురాధ

## మావోయిస్టుల మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించాలి

### అమరుల బంధుమిత్రుల సంఘం

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 23, ప్రభాతవార్త:** మావోయిస్టుల మృతదేహాలపట్ల ఉన్మాదంగా, అమానవీయంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వాల తీరును అమరుల బంధుమిత్రుల సంఘం, పలు ప్రజా సంఘాలు ఖండించాయి. ఈ నెల 21న నారాయణపూర్ ఎన్‌కౌంటర్‌లో అమరులైన మావోయిస్టుల మృత దేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించాలని ఆ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు భవాని, జి.అనురాధ, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, ఎన్.నారాయణరావు, భల్లా రవి, రాజనర్సింహ్మా, రాజు, సురేష్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ సిపిఐ మావోయిస్టు కేంద్ర కార్య దర్శి నంబాల కేశవరావు మృతదేహాన్ని రక్త సంబంధికులకు ఇవ్వకుండా ఛత్తీస్‌గఢ్ పోలీసులు వేధించడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు. మావోయిస్టు పార్టీతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల్పుల విరమణ ఒప్పందానికి సిద్ధం కావాలని కోరారు. నారాయణపూర్ జిల్లాలో జరిగిన హత్యాకాండలో కేశవరావు అలియాస్ బస్వరాజ్, ఆ పార్టీ సైనిక పత్రిక జంగ్ ఎడిటర్ సజ్జా నాగేశ్వర్ రావు అలియాస్ నవీన్‌తో సహా 28 మంది అమరులైనారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి మృతదేహాలను బంధువులకు పోలీసులు అప్పగించకుండా వేధింపులకు గురిచేయడం దారుణమన్నారు. రాజ్యాంగ వ్యతిరేక ఆపెరేషన్ కగార్‌ను అపాలని వారు డిమాండ్ చేశారు.

## కన్నకొడుకును చంపిన కసాయి తల్లి

### శవాన్ని బావిలో పడేసి కట్టుకథలు

**దుబ్బాక, మే 23, ప్రభాతవార్త :** రెండు నెలల పసిబాబును చంపి బావిలో పడేసిన సంఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. దుబ్బాక సిఐ శ్రీనివాస్ విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కవిత శ్రీమాన్‌కు గత మూడు యేండ్ల క్రితం ప్రేమ వివాహం జరిగినట్లు తెలిపారు. శ్రీమాన్ భార్య అయిన కవిత ప్రేమ వివాహం వలన తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉండడం ఒక కారణమైతే తన భర్త గత రెండు సార్లు జైలుకు వెళ్లి రావడంతో తరచూ భార్యభర్తలకు అత్తమామలకు గొడవలు జరిగేవని తెలిపారు. శ్రీమాన్ అమ్మమ్మ అయినా దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో గత కొంత కాలంగా నివాసం ఉంటున్నట్లు తెలిపారు. వీరికి గత రెండు నెలల క్రితం ఒక బాబు పుట్టినట్లు తెలిపారు. శ్రీమాన్ వృత్తిలో భాగంగా రుద్రారం గ్రామంలో పని చేయడానికి వెళ్లినట్లు వివరించారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో కవిత శ్రీమాన్‌లకు పుట్టిన పసిపాపను చంపి బాయిలో పడేసిందని తెలిపారు. ఇట్టి విషయం దాచిపెట్టి కన్నతల్లి కట్టు కథలు అల్లి అందరిని నమ్మించ్చాలని చట్టం నంచి తప్పించుకోవాలని గుర్తు తెలియని వ్యక్తులు తమ పాపను అపహరించారని దుబ్బాక పోలీసు స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేసినట్లు వివరించారు. దీంతో దుబ్బాక సిఐ శ్రీనివాస్ ధర్యాప్తు చేయగా సిఐ సూచన మేరకు ఎస్ఐ గంగరాజు విచారణ చేయగా కన్నతల్లి పసిపాపను కడతేర్చిందని విచారణలో తెలింది. కేసును చేధించిన పోలీసు అధికారులను సిద్దిపేట ఎసిపి రవీందర్‌రెడ్డి అభినందించారు.

## జూన్ 2న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు ముహూర్తం

### ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

**హైదరాబాద్, మే 23 ,ప్రభాతవార్త :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున అంటే వచ్చే నెల 2న ఇందిరమ్మ లబ్ధిదారులతో గృహప్రవేశం చేయించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 33 జిల్లాల్లో మండలానికి కనీసం ఒక ఇంట్లో గృహప్రవేశం చేయించాలని భావిస్తున్నారు. స్లాబ్ పూర్తయిన ఇండ్లను గుర్తించి ప్లాస్టరింగ్‌తో పాటు ఇంటీరియర్ పనులను స్పీడప్ చేసేలా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్లకు ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లలో భాగంగా మొదటి విడత కింద మంజూరు చేసిన ఇళ్లలో 20 వేల ఇండ్ల నిర్మాణం ప్రారంభం కాగా, ఇందులో 5,200 ఇండ్లు బేస్ మెంట్ వరకు పూర్తయ్యాయి. 300 ఇండ్లు గోడలు పూర్తయ్యి స్లాబ్ కు రెడీ అవుతుండగా మరో 200 ఇండ్లకు స్లాబ్స్ దాకా పూర్తయి ప్లాస్టరింగ్ పనులు జరుగుతున్నాయి. ఈనెలాఖరు వరకు వెయ్యి వరకు స్లాబ్స్ పూర్తవు తాయని హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు చెబుతున్నారు. బేస్ మెంట్, గోడలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలకు ప్రతి సోమవారం నగదు బదిలీ చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ. 53.64 కోట్లను ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో వేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా జీహెచ్ఎంసీతో పాటు అన్ని పట్టణ ప్రాంతాల్లో సొంత జాగా, ఇండ్లు లేని ప్రజలు లక్షల్లో ఉన్నారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 10,66,953 మంది అప్లై చేసుకోగా ఇందులో సొంత జాగా ఉన్నవాళ్లు 18 వేల మంది మాత్రమే ఉన్నట్లు అధికారుల సర్వేలో తేలింది. అలాంటి వారి కోసం సర్కారు భూముల్లో జీ ప్లస్ 3 ఫ్లోర్లతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ క్రమంలో జీహెచ్ఎంసీ పరిధిలో 15 ప్రాంతాల్లో ప్రభుత్వ భూమిని గుర్తించిన జీహెచ్ఎంసీ కమిషనర్, హైదరాబాద్ కలెక్టర్ ఆ వివరాలను హౌసింగ్ అధికారులుకు అందజేశారు. ఆయా చోట్ల జీ ప్లస్ 3 మోడల్‌లో ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించనుంది. ఒక్క ఎకరా పరిధిలో 300 ఇళ్లు నిర్మించాలని హౌసింగ్ ఆఫీసర్లు నిర్ణయించారు. అంతకుమించి నిర్మిస్తే మౌలిక వసతులకు అధికంగా ఖర్చు చేయాల్సి వస్తుందని చెప్తున్నారు. దీంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు పంపాలని కలెక్టర్లకు హౌసింగ్ ఉన్నతాధికారులు ఇప్పటికే లేఖ రాశారు. ఈ వివరాలు వచ్చిన తర్వాత కేబినెట్ లో తీసుకునే నిర్ణయం ఆధారంగా ముందుకు పోతామని అధికారులు చెబుతున్నారు. జీహెచ్ఎంసీలో టవర్లు కట్టనున్న ప్రాంతాలు, నియోజకవర్గాలు. షేక్ పేట (ఖైరతాబాద్), హిమాయత్ నగర్ (ముషీరాబాద్), సైదాబాద్ (యాకుత్ పుర, మలక్ పేట) ఆసిఫ్ నగర్ (కార్వాన్, గోషామహాల్, నాంపల్లి) మారేడ్ పల్లి (సికింద్రాబాద్), తిరుమలగిరి (కంటోన్మెంట్), బండ్లగూడ (చాంద్రాయణగుట్ట)లలో జీహెచ ఎంసిలలో నిర్మించనున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తం 4.5 లక్షల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తొలి దశలో 71 వేల ఇళ్లను మంజూరు చేయగా ఇందులో 47 వేల ఇళ్లను కలెక్టర్లు సాంక్షన్ చేశారు. రెండో దశలో 2.08 లక్షల ఇళ్లను మంజూరు చేయగా ఇప్పటి వరకు లక్ష ఇళ్లకు పునాదులు ప్రారంభం అయ్యాయి. దశల వారీగా రెండో విడత లబ్ధిదారులకు కలెక్టర్లు ఇళ్లను సాంక్షన్ చేస్తున్నారు. లబ్ధిదారులకు ఇసుక రీచ్‌ల ద్వారా ఫ్రీగా ఇసుక సరఫరా చేస్తుండగా మార్కెట్ రేటు కన్నా తక్కువకు సిమెంట్, ఐరన్ ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇటీవల సిమెంట్, ఐరన్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై మార్కెట్ రేటు కన్నా తక్కువకు ఇవ్వాలని, వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఇళ్లను ప్రభుత్వం నిర్మించనుందని అధికారులు తెలిపారు.

## వైద్య, ఆరోగ్య శాఖలో ఇద్దరు అధికారులపై వేటు

### నీలోఫర్ సూపరింటెండెంట్ సస్పెన్షన్

### విధుల నుంచి సూర్యాపేట డిఎంహెచ్ఒ తొలగింపు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వైద్య, ఆరోగ్య శాఖలో ఒకే రోజు ఇద్దరు వైద్యాధికారులపై ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇద్దరు వైద్యాధికారులపై వేటు వేయడానికి అవినీతి ఆరోపణలే కారణం. అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం విచారణ కమిటీని నియమించి ప్రాథమిక సమాచారం తెప్పించుకున్న తరువాత ఇద్దరు అధికారులపై వేటు వేసింది. అందులో ఒక అధికాని సస్పెండ్ చేయగా.. మరో అధికారిని ప్రస్తుతం చేస్తున్న విధుల నుంచి తొలగిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. నీలోఫర్ ఆసుపత్రి ప్రాంగణంలోని పార్కులో ప్రైవేటు వ్యక్తికి మెడికల్ షాప్ నిర్మాణానికి అనుమతినిచ్చిన ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్‌పై రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆయన స్థానంలో ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్‌గా నీలోఫర్‌లో పనిచేస్తున్న డాక్టర్ జి విజయ్‌కుమార్‌కు ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలను అప్పగిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సూర్యాపేట జిల్లాలో తీవ్ర అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న డిఎంహెచ్ఒ డాక్టర్ కోట చలంను.. డిఎంహెచ్‌వో బాధ్యతల నుండి తప్పించారు. ఆయన స్థానంలో ఎల్‌బినగర్ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి చంద్రశేఖర్‌ను సూర్యాపేట జిల్లా ఇన‌ఛార్జ్ డిఎంహెచ్ఒగా నియమిస్తూ వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

## అందుబాటులో జెఇఇ అడ్వాన్స్‌డ్ రెస్పాన్స్‌షీట్లు

### 26న ప్రాథమిక కీ విడుదల.. 27 వరకు అభ్యంతరాల స్వీకరణ

### జూన్ 2న ఫైనల్ కీ, ఫలితాలను వెల్లడించే అవకాశం

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** దేశంలోని ప్రతిష్టాత్మకమైన ఐఐటీల్లో చేరడానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (జెఇఇ) అడ్వాన్స్‌డ్-2025 పరీక్షకి సంబంధించి విద్యార్థుల రెస్పాన్స్ షీట్స్‌ను అందుబాటులో ఉంచినట్టు పరీక్షను నిర్వహించిన ఐఐటీ కాన్పూర్ ప్రకటించింది. ఈ నెల 18న ఆదివారం దేశవ్యాప్తంగా జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. కాన్పూర్ ఐఐటీ నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్‌డ్ రెస్పాన్స్ షీట్‌ను అందుబాటులో ఉంచింది. ఈ నెల 26 లోగా ప్రాథమిక కీని విడుదల చేసి.. 27 వరకు ప్రాథమిక కీపై అభ్యంతరాలను స్వీకరించనున్నారు. విద్యార్థుల అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం జూన్ 2న ఆన్‌లైన్ ద్వారా జెఇఇ అడ్వాన్స్‌డ్-2025 తుది ఫలితాలను వెల్లడించడానికి ఐఐటీ కాన్పూర్ ప్రణాళికను సిద్ధం చేసుకుంది. అనంతరం జూన్ 3 నుంచి ఎన్ఐటీ, ఐఐటీ ఇతర జాతీయ సంస్థల్లో ప్రవేశానికి సంబంధించిన షెడ్యూల్ను జాయింట్ సీట్ అలోకేషన్ అథారిటీ (జోసా) విడుదల చేయనుంది. దేశ వ్యాప్తంగా జెఇఇ మెయిన్ పరీక్ష రాసిన వారిలో 2.50 లక్షల మందికి అర్హత కల్పించారు. అడాన్స్‌డ్ పరీక్షను ఈ నెల 18న.. పేపర్-1 పరీక్షను ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ... పేపర్-2 పరీక్షను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహించారు.

## బిఆర్ఎస్ మునిగిపోయే నావ.. దూకాలని కవిత తాపత్రయం

### పార్లమెంట్ ఎన్నికల నుంచి బిజెపి, బిఆర్ఎస్ బలపడిన బంధం

### ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నావ మునిగిపోతుందని అందు లోంచి దూకాలని కవిత తాపత్రయ పడుతోందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ పదేండ్ల బిఆర్ఎస్ పాపాలను లేఖ ద్వారా కవిత బయటపెట్టిందని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో కవితకు ఎస్సీ, ఎస్టీ, బిసిలు గుర్తుకు రాలేదని విమర్శిం చారు. వరంగల్ సభ లో నియంతలా కేసీఆర్ ఒక్కడే మాట్లాడాడు అని కవిత చెప్పడమే కాదు బిజెపి తో బిఆర్ఎస్‌కు ఉన్న సంబంధం కవిత బయట పెట్టిందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన పై కెసిఆర్ మౌనంగా ఉన్నారని కవిత తన లేఖలో స్పష్టం చేసిందని అన్నారు. పదేండ్లు దోచుకున్న సంపద లో వాటాల కోసమే కల్వకుంట్ల కుటుంబంలో పంచాయతీ జరుగుతోందని ఆయన భాష్యం చెప్పారు. ఆస్తుల పంపకాల లో తేడాలు రావడం తో కవితకు గత పాలనవైఫ్యాలు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలు గుర్తుకు వచ్చారని దుయ్య బట్టారు. ఎస్సీ ఎస్టీ బిసి లను కేసీఆర్ పార్టీ నుండి బయటికి పంపినప్పుడు కవితకు ఎందుకు గొంతు విప్పలేదని నిలదీశారు. కేవలం రాజకీయ మనుగడ కోసం బిఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు పంపుతారన్న భయంతోనే కవిత ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్, బిజెపి ఒప్పందాన్ని బయటపెట్టి నందుకు కవితకు కృతజ్ఞతలు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ బంధం బయటపడటమే కాదు అది రోజురోజుకు బలపడుతోందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ముందే కవిత ఈ విషయాన్ని బయట పెడితే బిజెపికి ఆ సీట్లు కూడా వచ్చేవికావు అని అన్నారు. పదేండ్లు కేసీఆర్ ఫాం హౌజ్‌నుంచి పాలన చేస్తుంటే కవిత ఎందుకు మాట్లాడలేదు. జనాలు ప్రతిపక్ష పాత్ర ఇస్తే పట్టిం చుకోకుండా కేసీఆర్ ఫాంహౌస్‌కు పరిమితమయ్యాడు అయినా ఈ విషయం కవిత లేఖలో ప్రస్తావిం చాల్సి ఉండాల్సిందని అన్నారు. హరీష్ రావు బిజెపిలోకి పోతుంటే కేటీఆర్ ఆయన కాళ్ళు పట్టుకున్నారని మీడియాలో చూశాను.. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో ఎలాంటి అవినీతి జరగలేదని నమ్మితే కేటీఆర్ సిబిఐ విచారణ కోరాలని సవాల్ చేశారు. కాళేశ్వరం పైన సిబిఐ విచారణ కోరుతు బిఆర్ఎస్ పార్టీ కేంద్రానికి లేఖ రాయాలని సూచించారు. మేడిగడ్డలో కాంగ్రెస్ వాళ్లు బాంబు పెట్టారని కెటిఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని దూషించారు. డబ్బు మదంతో కేటీఆర్ మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు ఆరు అడుగులు ఉన్నాడు కానీ దామాక్ లేదని విమర్శించారు. కవిత కేసీఆర్ తప్పులు జనాలకు మీరు చెప్పినందుకు తెలంగాణ ప్రజలు సంతోషిస్తున్నారు. బిజెపిలో బిఆర్ఎస్ విలీనం అవుతోందని ఆయన జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ గురించి ఆలోచించే సమయం తమ ముఖ్యమంత్రికి లేదని అన్నారు.

## ఉపముఖ్యమంత్రి భట్టితో బిసి నేతల భేటీ

### విద్యార్థుల ఫీజులు, హాస్టళ్ల మెస్ బిల్లులు, అద్దె బకాయిలు చెల్లించాలి

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** ఇంజనీరింగ్, డిగ్రీ తదితర కాలేజీ కోర్సులు చదువుతున్న 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు 6వేల కోట్లు వెంటనే చెల్లించాలని, కాలేజీ హాస్టళ్ళ అద్దె బకాయిలు చెల్లిందాలని కోరుతూ శుక్రవారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బిసి నేతలు కలిసి చర్చలు జరిపారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో కలిసిన ఈ బృందంలో పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్, ఎమ్మెల్యేలు రామచంద్ర నాయక్, ఆదినారాయణ, బి.సి నాయకులు నీల వెంకటేష్, అనంతయ్య, రాజేందర్, మోదీ రాందేవ్, రవి యాదవ్, బాలస్వామి, భాస్కర్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను డిప్యూటీ సిఎం దృష్టికి తీసుకెళ్లారు. 'ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం అన్నీ యూనివర్సిటీలలోని అనుబంధ కాలేజీ విద్యార్థుల డిగ్రీ పరీక్షను కాలేజీ యాజమాన్యాలు బహిష్కరించాలని పిలుపు నిచ్చారు. ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాల మూరు యూనివర్సిటీల పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడంతో విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలుపు తున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుంది. ప్రభుత్వం ఫీజు రీయిం బర్స్ మెంట్ ఇవ్వక పోవడంతో యాజమా న్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కళా శాల యాజమాన్యాలు అప్పులు తెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి ఏర్పడింది. అద్దెలు, అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకు తాళం వేసి ఇప్పటికి సెలవులు ప్రకటించారు. పరీక్షలు బహిష్కరిస్తున్నారు. పరీక్షలు బహిష్కరించడం కాలేజీ మూసివేయడం విద్యాశాఖ చరిత్రలో ఇదే మొదటిసారి. ఇది ఒక రకంగా ప్రభుత్వం ఫెయిల్ అయినట్టు లెక్క. ఇంత జరుగుతుంటే. తమకేమీ పట్టనట్లు ప్రభుత్వం వ్యవహారిస్తుండడం సరైనది కాదు. దీని మూలంగా సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పీజీ సెట్, లా సెట్, ఈ సెట్, బి.ఎడ్ ఇతర పోటీ పరీక్షలు అర్హత కోల్పోతున్నారు. అలాగే ఉద్యోగ సివిల్స్ ఇతర ఉద్యోగా పోటీ పరీక్షలకు అవకాశం కోల్పోతున్నారు. వెంటనే ఫీజు బకాయిలు సుమారు 4వేలకోట్లు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో అద్దె భవనాల మూడేళ్ల అద్దె చెల్లించలేదు. ఎస్టీ హాస్టళ్ళ మెస్ బిల్లులు చెల్లించలేదు. దీంతో ఎస్టీ హాస్టళ్ళలను మూసివేసే పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సిఎంను కృష్ణయ్య కోరారు. అందుకు స్పందించిన ఉపముఖ్యమంత్రి నెల రోజుల ఫీజుల బకాయిలు హాస్టల్ అద్దె బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు.



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య, చిత్రంలో ఎంపి బలరామ్‌నాయక్, ఎమ్మెల్యేలు రామచంద్ర నాయక్, ఆదినారాయణతోపాటు బిసి నేతలు

## ఓపెన్ వర్సిటీ ద్వారా ఉన్నతవిద్య

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త :** సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సమీప గ్రామాలకు చెందిన అందరికీ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందించాలని నిర్ణయించినట్లు సంస్థ సిఎండి ఎన్ బలరామ్ వెల్లడించారు. ఇందుకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోనున్నట్లు తెలిపారు. దీనిపై హైదరాబాద్ లోని సింగరేణి భవన్‌లో శుక్రవారం ఓపెన్ యూనివర్సిటీ విసి ఘంటాచక్రపాణితో భేటీ అయ్యారు. ఈ విషయమై త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. తమ సంస్థలో పనిచేస్తున్న కార్మికుల్లో కొందరు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఎక్కువమంది హైస్కూల్, ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివి ఉన్నారన్నారు. ఇటువంటి వారు పై చదువులు చదవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లేక బాధ పడుతున్నారని, వారి కోసం ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఉన్నత విద్యను అందించనున్నట్లు చెప్పారు. సింగరేణి వ్యాప్తంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చక్రపాణి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత ప్రజలకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చదివేందుకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించవచ్చన్నారు. ఈ భేటీలో ఓపెన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయ కృష్ణరెడ్డి, డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్ప, సింగరేణి ఇడి ఎస్.డి.ఎం. సుభాని, జీఎంలు రఘుపతి, ఎన్.వి రాజశేఖర్‌రావు పాల్గొన్నారు.



వర్షానికి ఇళ్లలోకి వచ్చిన వర్షపు నీటిని పరిశీలిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

## జాతీయ రహదారి పనుల్లో నిర్లక్ష్యం చేస్తే కాంట్రాక్టర్‌పై చర్యలు

### రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హుస్నాబాద్ రూరల్, మే 23, ప్రభాతవార్త :** ఎల్కతుర్తి నుంచి సిద్దిపేట జాతీయ రహదారి పనుల్లో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో పనులు వేగవంతం చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి ఇళ్లలోకి, దుకాణాల్లోకి నీళ్లు వచ్చిన ప్రాంతాలను ఆయన శుక్రవారం ద్విచక్ర వాహనంపై తిరుగుతూ సమస్యాత్మక ప్రాంతాలు మల్లెచెట్టు, అనభేరీ. అంబేద్కర్ చౌరస్తా, సిద్దిపేట, పోతారం రోడ్ల వద్ద నాళాలను, కల్వర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పెండింగ్ డ్రైనేజీ పనులు అలస్యం కావడంతోనే వర్షానికి ఇండ్లు, దుకాణాలలోకి వర్షం నీరు వచ్చి చేరిందన్నారు. పాత డ్రైనేజీ నాళాలు మూసుకుపోవడం జాతీయ రహదారి పనుల్లో డ్రైనేజీ పనులు పూర్తి కాకపోవడంతో ఇబ్బందలు వస్తున్నాయన్నారు. డ్రైనేజీ పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షకాలం సమీపిస్తుండడంతో పనులు వేగవంతం చేయాలన్నారు. బస్వాపూర్‌లో పనులు, పందిళ్లలో బ్రిడ్జి, హుస్నాబాద్-పోతారం పనులు వేగవంతం చేయడానికి ప్రతి రోజు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. పనుల్లో నిర్లక్ష్యం చేస్తే కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎసిబి వలలో జిహెచ్ఎంసి అసిస్టెంట్ సిటీప్లానర్

### సికిందరాబాద్ జోనల్ కార్యాలయంలో అధికారుల సోదాలు

**హైదరాబాద్ (సికిందరాబాద్), మే 23 ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్, సర్కిల్ కార్యాలయం అవినీతి అధికారులకు అడ్డాగా మారింది. గతంలో నాలుగుసార్లు ఎసిబి అధికారలు దాడులు జరిపి నలుగురు జీహెచ్ఎంసీ అధికారులను పట్టుకున్నారు. తాజాగా ఎన్ఓసీ ఇవ్వడం కోసం ఓ బిల్డర్ వద్ద నుంచి రూ. 8 లక్షలు డిమాండ్ చేసి జీహెచ్ఎంసీ సికిందరాబాద్ జోన్ అసిస్టెంట్ సిటీప్లానర్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. మాల్కాజ్ గిరికి చెందిన బిల్డర్ వెంకట్ రెండు భవనాలకు సంబంధించి ఎన్ఓసిలు కావాలని సికింద్రాబాద్ జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ విఠల్ రావును కోరగా ఇందుకోసం రూ. 8లక్షలు డిమాండ్ చేశాడు. ఇప్పటికే రూ. 4లక్షలు ఇచ్చినప్పటికి మరో 4లక్షలు ఇవ్వాలడి వేధించడం ప్రారంభించారు. ఇవ్వడం ఆలస్యం అవ్వడం కారణంగా ఎన్ఓసీలు రిజెక్ట్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. కాగా శుక్రవారం జోనల్ కార్యాలయంలో ఏసీబి అధికారులు సోదాలు చేపట్టారు. విఠల్‌రావు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు గుర్తించారు. మేడిపల్లిలోని విఠల్‌రావు నివాసంతో పాటు నల్లకుంటలో ఓ ప్రైవేట్ కార్యాలయం ఉన్నట్లు గుర్తించిన అధికారులు ఆయా ప్రాంతాల్లో కూడా సోదాలు జరిపారు. అంతే కాకుండా మరింత సమాచారం లభించడంతో ఎసిబి అధికారులు విఠల్‌రావును అరెస్ట్ చేశారు.



ఎసిబి అధికారులకు పట్టుబడిన అసిస్టెంట్ సిటీ ప్లానర్ విఠల్‌రావు

## బిఆర్ఎస్ తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పాలి

### ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్,మే 23, ప్రభాతవార్త:** బిజెపితో రిలేషన్‌లో ఉన్నందుకు బిఆర్ఎస్ తెలంగాణ సమాజానికి కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులు క్షమాపణ చెప్పాలని ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిజెపి కి మద్దతు ఇవ్వటం లో కెటిఆర్ ఫస్ట్ ఉంటాడని అన్నారు. బిజెపి బిఆర్ ఎస్ వేరు కాదు అని గతం లో ఎన్నో సార్లు చెప్పాం ఇప్పుడు కవిత లేఖతో నిర్థారణ అయింది. కవిత అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాలిసిన బాధ్యత కెటిఆర్‌పై ఉందని అన్నారు. మన పార్టీ విధానాలు ఏంటి అని ఎమ్మెల్సీ కవిత అడిగిన ప్రశ్నలకు సమాధానం ఎవరు చెప్తారు, హరీశ్ రావా? కెసిఆరా? కేటీఆరా ఎవరు చెబుతారు అని నిలదీశారు. బిజెపి, బిఆర్ఎస్ ములాకత్ నిదర్శనం పార్లమెంట్ ఎన్నికలో బిజెపి ఎనిమిది గెలిచిన సీట్లు అని ఆయన వివరించారు. కెటిఆర్ మీ సోదరీ అడిగిన ప్రశ్నకు సమాధానం మీ దగ్గర ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు కెటిఆర్ యూట్యూబ్ ఛానల్‌లకు ఏమైనాయి ఎందుకు మూగబోయాయి? ఈ వార్త ఎందుకు కేటీఆర్ పేపర్ లో యూట్యూబ్ ఛానల్ లో రావటం లేదు అని ఆయన అడిగారు. బిజెపి వంటి ఫాసిస్టుపార్టీతో బిఆర్ఎస్‌కు రహస్య ఒడంబడిక ఉందని ఇప్పుడు తెలంగాణా ప్రజలు కి సమాజానికి స్పష్టం అయింది అని అన్నారు. తెలంగాణ ని అవమానించిన బిజెపితో కలిసి పనిచేసినందుకు కెసిఆర్ ఉత్సాహ పడుతున్నారు. తెలంగాణలో ఇంకా బిఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదు బిజెపి రాజకీయ కార్యకలాపాలు నడుపుతుంది కిషన్‌రెడ్డి కాదు కెటిఆర్ అని ఆయన భాష్యం చెప్పారు. మీరు ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ అభివృద్ధి అడ్డుకో లేరని మెట్టు సాయికుమార్ అన్నారు.

## కూకట్‌పల్లిలో కరోనా కేసు నమోదు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), మే 23, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమాగౌరి ఒక కోవిడ్19 పాజిటివ్ కేసు నమోదైన విషయాన్ని ధృవీకరించారు. కూకట్‌పల్లిలోని వివేకానంద నగర్ కాలనీకి చెందిన పల్మనాలజిస్ట్ (శ్వాసకోశ డాక్టర్) కరోనా సోకినట్లు నిర్ధారణ అయింది. సదరు వ్యక్తి ఐదు రోజుల పాటు కోవిడ్ ఐసోలేషన్ నిబంధనలను పాటించారు. కాంటాక్ట్ ట్రేసింగ్ పూర్తయింది. ఇప్పటి వరకు వాళ్ళ కుటుంబ సభ్యులు ఇతరులలో ఎటువంటి లక్షణాలు కనిపించలేదని డాక్టర్లు ధృవీకరించారు. ప్రస్తుతం ఆయనకు ఎటువంటి లక్షణాలు లేవు, పూర్తిగా కోలుకున్నట్లు తెలియజేశారు. ఎవరైనా జ్వరం లేదా కోవిడ్ లక్షణాలు కనిపించిన వెంటనే ఆరోగ్య శాఖకు తెలియజేయాలని సంబంధిత అధికారులు సూచించారు. ఈ సందర్భంగా డాక్టర్ సి. ఉమా గౌరి మాట్లాడుతూ ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని భరోసా ఇచ్చారు. వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కోవిడ్ లక్షణాలు కనిపించిన సందర్భంలో ప్రజలు తమకు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు లేదా పల్లె దవాఖానాలను సంప్రదించాలని సూచించారు.




# రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలు లేవు

### 300 మంది లొంగుబాటు, ఇంకా ఎవరైనా ఉంటే లొంగిపోవాలి

### ఐసిస్ ఉగ్ర కుట్రపై విచారణ సాగుతోంది

### స్లీపర్ సెల్స్ కదలికలను గుర్తించి విచ్ఛిన్నం చేశాం: డిజిపి జితేందర్

**హైదరాబాద్ మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మావోయిస్టుల కదలికలు లేవని, ఇప్పటి వరకు 300 మంది లొంగిపోయారని, ఇంకా ఎవరైనా వుంటే లొంగిపోవాలని డిజిపి జితేందర్ కోరారు. మావోయిస్టుల విషయంలో కఠినంగానే వుంటామని ఆయన మరోమారు స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో బాంబులు పే ల్చేందుకు ఐసిస్ ఉగ్రవాదులు పన్నిన కుట్రపై విచారణ సాగుతోందని, రాష్ట్రంలో స్లీపర్ సెల్స్ కార్యకలాపాలను ప్రారంభంలోనే గుర్తించి విచ్ఛిన్నం చేశామని ఆ యన తెలిపారు. ట్యాంక్‌బండ్‌లో శుక్రవారం సాయంత్రం తెలంగాణ ప్రత్యేక పోలీసు బెటాలియన్ ఆధ్వర్యంలో విపత్తుల సమయంలో బాధితులను ఆదుకునేం దుకు ఏర్పాటైన ఎస్‌డిఆర్‌ఎఫ్ బలగం పనితీరును డిజిపి పరిశీలించారు. ఈ సందర్భంగా వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాన్ని డిజిపి ప్రారంభించారు. విపత్తుల స మయంలో బాధితులకు అండగా వుండేందుకు ఏర్పాటైన ప్రత్యేక బలగం ఇప్పటికే అనేక అంశాలలో ఆరి తేరిందని డిజిపి కితాబునిచ్చారు. వీరికి జాతీయ విప త్తుల నిర్వహణ సంస్థ (ఎన్‌డిఆర్‌ఎఫ్) సిబ్బందితో ఉన్నత స్థాయిలో కటక్, అరక్కోణం, వడోదర, పూణే, విజయవాడ కేంద్రాలలో రెండు నెలల పాటు శిక్షణ ఇప్పించామని డిజిపి తెలిపారు. ఆపదలో వున్న వారిని ఎలా రక్షించాలనే దానిపై వీరికి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిజిపి జి తేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మావోయిస్టుల ప్రవేశాన్ని అడ్డుకుంటామని అన్నారు. వారి కదలికలు రాష్ట్రంలో లేవని, ఇతర రాష్ట్రా లలో కార్యకలాపాలు సా గిస్తూ రాష్ట్రంతో సంబంధాలున్న 300 మంది లొంగి పోయారని ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా వుంటే లొంగిపోవడం మంచిదని ఆయన తెలిపారు. ఛత్తీస్ ఘడ్‌లో నక్సల్స్ ఏరివేత కోసం జరుగుతున్న ఆపరేషన్ కగార్ అంతా కేంద్ర బలగాలతో పాటు ఆ రాష్ట్ర పోలీసుల పర్యవేక్షణలో జరుగుతోందని డిజిపి తెలిపారు. ఆ రాష్ట్రంలో జరుగుతున్న ఆపరేషన్‌కు మనకు సంబంధం లేదని ఆయన వెల్లడించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా బాంబులు పేల్చేందుకు, విధ్వంసం సృష్టించేందుకు ఇస్లామిక్ స్టేట్స్ (ఐసిస్) ఉగ్రవాదులు పన్నిన కుట్రపై విచారణ సాగుతోందని ఆయన తెలిపారు. ఎపిలోని విజయనగరం కేంద్రంగా ఈ కుట్ర జరిగిందని. ఈ సందర్భంగా పట్టుబడ్డ ఇద్దరు ఉగ్రవాదుల్లో ఒకడు సికిం ద్రాబాద్ వాసిగా తేలిందని, ఇతనితో పాటు వున్న వారి గురించి ఆరా తీస్తున్నామని ఆయన తెలిపారు. ఐసిస్ ఉగ్ర కుట్రతో పాటు రాష్ట్రంలో స్లీపర్ సెల్స్ కా ర్యకలాపాలు కూడా వెలుగు చూశాయని జితేందర్ తెలిపారు.

వీరి కార్యకలాపాల ను ప్రారంభదశలోనే విచ్ఛిన్నం చేశామని ఆయన తెలిపారు. స్లీపర్ సెల్స్‌లో వున్న వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తామని, యువత ఉగ్రవాదం వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు. పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ వ ద్ద జరిగిన భారీ అగ్ని ప్రమాదంపై డిజిపి మాట్లాడుతూ దీనిపై ప్రభుత్వం ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించిందని, ఈ ఉదంతంపై విచారణ సాగుతోందని, నివేదిక అందిన తరువాత చర్యలు తీసుకుంటామని తెలిపారు.



**ఆకట్టుకున్న టిజిఎస్‌పి ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది ప్రదర్శన**

అంతకుముందు ట్యాంక్‌బండ్‌లో టిజిఎస్‌పి ఎస్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది నిర్వహించిన పలు రకాల ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. నీటిలో మునిగిపోయిన వారిని కాపాడంలో ఈ విభాగం సిబ్బంది తెగువ చూపారు. నీటిలో బోట్ తిరగబడిన సమయంలో ఈ విభాగాల సిబ్బంది ధైర్యంతో నీళ్లలో దూకి మునిగిపోతున్న వారిని కాపాడిన తీరు ఆకట్టుకుంది. రెండు నెలల పాటు వివిధ అంశాలపై తాము పొందిన తర్ఫీదును వీరు నీటిలోనే ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, టిజిఎస్‌పి డిజి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం కన్సల్టెంట్స్‌'బావర్'కు కాళేశ్వరం మరమ్మతుల బాధ్యత

### మేడిగడ్డ బాంబులు ఎఫ్ఐఆర్ కొనసాగింపునకు అభ్యంతరం లేదు

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,మే23,ప్రభాతవార్త:** పోలవరం కన్సల్టెంట్స్ 'బావర్'కు కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌లోని మూడు బ్యారేజిల మరమ్మతుకు సలహాలు ఇచ్చే బాధ్యత కట్టబెట్టుతున్నామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సెక్రటేరియట్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మేడిగడ్డ విధ్వంసం వెనుక బాంబుప్రేలుడు ఉందని కెటిఆర్ జస్టిస్ పిసిఘోష్ ముందు ఇన్నాళ్ళు ఎందుకు తెలుపలేదని, విచారణ కమిషన్ సమన్లు జారీచేయగానే బిఆర్ఎస్ పార్టీ నేతలు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ బాంబు ప్రేలుడు ఆరోపణ సంబంధించి ఎఫ్ఐఆర్ కొనసాగింపుకు మాకు ఏ అభ్యంతరం లేదని ఐతే అది అసత్యమైతే మాత్రం చట్టపరంగా తీవ్ర పరిణామాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ వికృతమైన వికారమైన చేష్టలకు పాల్పడుతున్నారని ఆరోపించారు..కాళేశ్వరం నోటీసులకు బి ఆర్ ఎస్ నాయకులు బయపడి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.నోటీసులకు బి ఆర్ ఎస్ నాయకులు వణికిపోతున్నారని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు 84 వేల కోట్ల రూపాయలతో మొదలై, కాగ్ రిపోర్ట్ ప్రకారం 1లక్ష 20వేలకు చేరిందని ఆయన వివరించారు.తుమ్మిడిఎట్టి వద్ద నీళ్ల లేవని తప్పుడు ప్రచారం చేశారు. కమీషన్లకు కకుర్తిపడి తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు బ్యారేజి నిర్మాణ ప్రాంతాన్ని తరలించారు.బిఆర్ఎస్ నాయకుల జేబులు నింపుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు.జ్యుడిషియల్ కమిషన్ ను తప్పుపట్టడం కరెక్ట్ కాదని అన్నారు. ఎన్‌డిఎస్‌ఏ పై విమర్శలు చేసినందుకు చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి.బిఆర్ ఎస్ పాలనలోనే కాళేశ్వరం ప్రాజెక్టు వైట్ ఎలిఫెంట్ అని సిఎజి రిపోర్ట్ ఇచ్చింది.కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు నీళ్లు ఇవ్వడానికి కాదు జేబులు నింపుకోవడానికే.38 వేల కోట్లతో పూర్తి అయ్యే తుమ్మిడి హేట్టి ను వదిలేసి లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టినారు.కాళేశ్వరం కు పెట్టిన పైసలతో ఎస్ఎల్‌బిసి, సీతారాం సాగర్, దిండి ప్రాజెక్టులు పూర్తి అయ్యేటివికాళేశ్వరం ప్రాజెక్టును తిరిగి పునరుద్ధరణ చేయాలని ప్రయత్నం చేస్తున్నాం.కాళేశ్వరం ప్రాజెక్టు ఫౌండేషన్ లో తప్పులు చేసినట్లు నిపుణులు చెప్తున్నారు. జ్యుడిషియల్ కమిషన్ ఇండిపెండెంట్ బాడీ.జ్యుడిషియల్ కమిషన్‌కు ప్రభుత్వానికి సంబంధం లేదు.తప్పు చేయకపోతే కమిషన్ ముందు హాజరు కావాలి.బాంబుల పై అనుమానం ఉంటే కమిషన్ ముందు హాజరై కమిషన్ కు ఆధారాలు ఇవ్వాలని సూచించారు. 2019లో మేడిగడ్డ ప్రారంభం ఐన తెల్లవారి నుంచే లోపాలు బయటపడ్డాయని తెలిపారు.తుమ్మడి హట్టివద్ద బ్యారేజి కడితే 16లక్షల ఎకరాల కొత్తఆయకట్టు వచ్చేదని చేవెళ్ళ వరకు నీటి సౌకర్యం ఉండేదని అన్నారు. ప్రాధాన్యత క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు కడుతోందని ఆయన తెలిపారు.

## కేంద్ర గృహాల్లో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్తనందించింది. కేంద్రానికి సంబంధించిన గృహాల కేటాయింపులలో దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ ఆశయాలకు అనుగుణంగా, దివ్యాంగుల సాధికారతకు తమ శాఖ పెద్దపీట వేస్తోందని పేర్కొంది. ఈ నిర్ణయం 2016 రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసేబిలిటీస్ చట్టం, సుగమ్య భారత్ అభియాన్‌ను దృష్టిలో పెట్టుకొని తీసుకున్నట్టు వెల్లడించింది. దివ్యాంగులకు సమాన అవకాశాలు, గౌరవం, ప్రజా సేవల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని

## ఎఫ్‌సిఐ కన్సల్టేటివ్ కమిటీ తెలంగాణ చైర్‌పర్సన్‌గా డికె అరుణ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మే23:** తెలంగాణకు చెందిన పార్లమెంట్ సభ్యురాలు (ఎంపీ) డి.కె. అరుణకు కేంద్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కు చెందిన కన్సల్టేటివ్ కమిటీకి తెలంగాణ రాష్ట్ర చైర్‌పర్సన్‌గా ఆమెను నియమిస్తూ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నియామకం ద్వారా రాష్ట్రంలోని ఆహార ధాన్యాల సేకరణ, సంబంధిత అంశాలపై డీకే అరుణ ప్రత్యేక దృష్టి సారించనున్నారు.ఈ కమిటీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఆహార ఉత్పత్తుల లభ్యత, ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లపై లోతైన అధ్యయనం చేయనుంది. క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేసి, తగిన సిఫార్సులను ప్రభుత్వానికి అందించడంలో ఈ కమిటీ చురుకైన పాత్ర పోషించనుంది. రాష్ట్ర రైతాంగం, వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కమిటీ తన విధులను నిర్వర్తిస్తుంది. తనకు ఈ నూతన బాధ్యతలు అప్పగించినందుకు డికె అరుణ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# భూముల మార్కెట్ విలువ పెంపు

### కసరత్తు ప్రారంభించిన అధికారులు

### త్వరలోనే సర్కార్ తుదినిర్ణయం

**హైదరాబాద్,మే 21 ,ప్రభాతవార్త:** తెలంగాణలో రియల్ ఎస్టేట్ వృద్ధితో భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. అయితే ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం తక్కువ విలువలు ఉండటంతో సర్కార్ ఆదాయానికి గండి పడుతోంది.ఈ వ్యత్యాసాన్ని తగ్గించి,ఆదాయాన్ని పెంచేందుకు ప్రభుత్వం భూముల మార్కెట్ విలువలను సవరించాలని నిర్ణయించింది.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలతో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీ దీనిపై చర్చించింది. ప్రైవేట్ ఏజెన్సీ నివేదిక ఆధారంగా, పెంపు శాస్త్రీయంగా ఉండాలని సూచించారు.త్వరలోనే పెంపుపై తుది నిర్ణయం వెలువడనుంది. తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా వృద్ధి చెందుతోంది. భూముల ధరలు ఆకాశాన్నంటు తున్నాయి. అయితే మారు మూల పల్లెల్లోనూ ఎకరం లక్షల్లో పలుకుతుండగా.. ప్రభుత్వ రికార్డుల్లోని వాటి విలువలు తక్కువగా ఉంటుంది. దీంతో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి పడుతోంది. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ వాల్యూ మధ్య వ్యత్యాసాన్ని తగ్గించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. ఇటీవల డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో జరిగిన వనరుల సమీకరణ సమావేశంలో భూముల విలువ పెంపుపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. దీనితో రాష్ట్ర స్థాయిలో మార్కెట్ విలువల కేంద్ర మదింపు సలహా కమిటీసమావేశమై ఈ అంశంపై చర్చించింది. గతంలోనే ఒక ప్రైవేట్ ఏజెన్సీతో భూముల విలువ పెంపుపై అధ్యయనం చేయించిన ప్రభుత్వం,ఆ నివేదిక ఆధారంగా ఆదాయాన్ని పెంచే మార్గాలను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ శాఖకు సూచించింది. పలు దఫాలు సమావేశమైన అధికారులు తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి నివేదించారు. రకరకాల కారణాలతో వాయిదా పడుతూ వస్తున్న ఈ విలువ పెంపుపై త్వరలోనే నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. తాజాగా నివేదిక ఇవ్వాలని కోరడంతో పెంపు ఖాయమనే చర్చ జరుగుతోంది. రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ చైర్మన్‌గా, జాయింట్ ఐజీ కన్వీనర్‌గా వ్యవహరించే సివిఏసి లో సీసీఎల్‌ఏ కార్యదర్శి, ఇతర శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ భూముల మార్కెట్ విలువలను సమీక్షించి, అవసరమైన సిఫార్సులతో ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. కొద్ది రోజుల క్రితం రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో సీవీఏసీ సమావేశమై మార్కెట్ విలువలపై చర్చించింది. త్వరలో మరోసారి సమావేశమై పూర్తి స్థాయి నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది. భూముల విలువలను ఎంత పెంచాలనేది ప్రభుత్వమే నిర్ణయించుకోవాలని, అయితే ఈ పెంపు శాస్త్రీయంగా ఉండాలని థర్డ్ పార్టీ ఏజెన్సీ తన నివేదికలో పేర్కొంది.

## నత్తనడకన శ్రీశైలం విద్యుత్ కేంద్రం పనులు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమగట్టు భూగర్భ జల విద్యుత్తు కేంద్రం యూ నిట్-4 పనులు నత్తనడకన సాగుతు న్నాయి. రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లాలోని జల విద్యు త్తు కేంద్రంలో 6 యూనిట్లు ఉన్నాయి. ఇందులో ఒక్కో యూనిట్‌లో 150 మెగావాట్ల సామర్థ్యంతో విద్యుదుత్పత్తి కొనసాగిస్తున్నారు. 2020 ఆగస్టు 20న యూనిట్‌లో బ్యాటరీలు మారుస్తుండగా షార్ట్‌సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించింది. నైట్ డ్యూటీలో ఉన్న ఐదుగురు ఇంజినీర్లు, ఇద్దరు ప్లాంట్ అసిస్టెంట్లు, ఇద్దరు బ్యాటరీ కంపెనీ ఉద్యోగులు ప్రాణాలు వదిలారు. ఈ ఘటనలో 4వ యూనిట్ పూర్తిగా దగ్ధమవ్వగా, మిగిలిన యూనిట్లు స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఫలితంగా దాదాపు రూ.100 కోట్ల నష్టం సంభవించింది. ప్రమాదం తర్వాత మరమ్మతులు చేయడం కోసం ఒక కంపెనీకి కాంట్రాక్ట్ ఇవ్వగా యూనిట్ సిద్ధం చేసిన కొద్దిరోజులకే మళ్లీ అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. మరమ్మతులు చేపట్టగా పనుల్లో జాప్యం జరుగుతున్నది. ఏడాదిన్నర కిందట కాలిపోయిన 4వ యూనిట్‌కు మరమ్మతులు పూర్తి చేసి, అప్పగించాలని కంపెనీతో అగ్రిమెంట్ ఉన్నది. దీంతో ఇటీవల 4వ యూనిట్‌లో మరమ్మతులు ప్రారంభంకాగా నత్తనడకన సాగుతున్నాయి.

# 'పుష్పగిరి శ్రీనివాసుడు' కూడా రావాలి

### పీఠాధిపతి శ్రీమదభినవోద్దండ విద్యాశంకరభారతీస్వామీజీ అభిభాషణ

**హైదరాబాద్ (నాంపల్లి), మే 23, ప్రభాతవార్త :** డా. కె.వి.రమణాచారి ఈ రచన హారే శ్రీనివాస ఇప్పటితో అయిపోలేదని, ఇది అతని వృత్తిధర్మంలో ఒకభాగమని, రమణకు విరమణ జరగలేదని, ఈ గ్రంథం కొనసాగింపు రెండవభాగంగా పుష్పగిరి శ్రీనివాసుడనే పేరుతో మరో గ్రంథం రావాల్సి ఉందని పుష్పగిరి పీఠాధిపతులు, జగద్గురు వులు అభినవోద్దండ విద్యాశంకరభారతీ మహాస్వామిజీ భావిస్తున్నామన్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో దూరదర్శన్ ఢిల్లీ పూర్వ అదనపు డైరెక్టర్ డా. రేవూరి అనంత పద్మనాభరావు సభాధ్యక్షతన ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యాశంకర భారతీస్వామివారి కరకమలాల మీదుగా విశ్రాంత ఐఎఎస్ అధికారి, తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి. రమణాచారి రచించిన అసాధ్యాలను సుసాధ్యాలు చేసిన అద్భుత సత్యాలహారం హారే శ్రీనివాస గ్రంథాన్ని స్వామిజీ విశిష్ట అతిథులు ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖల మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆచార్య శలాక రఘునాథశర్మ, నేషనల్ బుక్ ట్రస్టు ఆఫ్ ఇండియా పాలకవర్గ సభ్యుడు జి.వల్లీశ్వర్ గ్రంథ రచయిత డా. కె.వి.రమణాచారి, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండి నిత్యానందరావు, శోభారాజు, సంస్థ అధ్యక్ష కార్యదర్శులు డా. ఆర్.ప్రభాకరరావు, రఘురామ్ తదితరులతో కలిసి ఆవిష్కరించి అనుగ్రహ భాషణం కావించారు. హారే శ్రీనివాసలో ప్రతీఒక్కరికీ స్ఫూర్తినిచ్చే ఉద్యమశక్తి ఉందనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదని స్పష్టం చేశారు. నిబద్ధత నిజాయితీ ఉన్న అధికారిగా నాటి పాలకులను ఒప్పించి మెప్పించి పలు పథకాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇది ప్రతీఒక్క పిల్లలకు అందించాల్సిన అద్భుత పురాణమని, వారు ఎదిగి ఎలాంటి నీతినియమాలను అభ్యసించాలో మచ్చుకగా తెలిసే చిన్నపాటి గ్రంథమని సెలవిచ్చారు.

తన్నీరు హరీష్‌రావు మాట్లాడుతూ రమణాచారి రచయిత డా. కె.వి.రమణాచారి తన హృదయ స్పందనలో సివిల్ సర్వెంట్‌గా 35ఏళ్ల సుదీర్ఘపయనంలో పనిచేసిన ప్రతీ పోస్టులోనూ ఒక ముద్రవేసే ఆసక్తిని, ఆ శక్తిని, అవకాశాన్ని ఆ శ్రీనివాసుడు ఇచ్చినా అన్నింటికన్నా అమూల్యమైనది, దివ్యమైనదిగా తాను భావించిన టిటిడి




హారే శ్రీనివాస గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న విద్యాశంకరభారతీస్వామిజీ, హరీశ్‌రావు, రమణాచారి, పద్మనాభరావు, నిత్యానందరావు, రఘురామ్ తదితరులు

టిటిడి కార్యనిర్వహణాధికారిగా తన అనుభవాలు, పొందిన సంతృప్తి, తిరుమలలో ఆధ్యాత్మిక భావనను, భక్తులకు సౌకర్యాలను పెంచేందుకు పడిన తపన 192పేజీల హారే శ్రీనివాస పుస్తకం చదివితే అర్థమౌతుందన్నారు. రమణాచారి వినూత్న, సృజనాత్మక ఆలోచనలకు పెట్టింది పేరన్నారు. ఆలోచనలు కార్యరూపం దాల్చేందుకు అవలంభించాల్సిన పద్ధతులు తెలుసుకునేందుకు ఈ పుస్తకం దోహదపడు తుందనడం అతిశయోక్తి కాదన్నారు. చివరిగా రమణాచారి గారి పాలనా నైపుణ్యం ఎందరికో ఆదర్శమని, ఇలాంటి మరెన్నో పుస్తకాలు తేగలరని ఆశిస్తున్నానని హరీష్‌రావు అన్నారు.

కార్యనిర్వాహక అధికారిగా తాను సంకల్పించి, చేపట్టిన ప్రతీకార్యంలోనూ నాకు పరీక్షలు శ్రీవేంకటేశ్వరుడే పెట్టాడు... పరిష్కారమూ చూపించాడని, ఒక్కసారి వెనక్కి తిరిగిచూస్తే అసాధ్యం అని ఆశవదులుకున్న మహాకార్యాలను ఆ స్వామి ఎలా సుసాధ్య చేయించాడో తలుచుకుంటే సంభ్రమం, ఆశ్చర్యం, అద్భుతం... అదే హారే శ్రీనివాసా! గ్రంథమన్నారు. సభకుముందు పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభారాజు బృందంచే అన్నమయ్య సంకీర్తనలు ఆలపించబడి విచ్చేసిన అశేష ప్రేక్షకులను భక్తిమార్గంలో పయనింపజేసి ఆధ్యాత్మికలోకంలో విహారింపజేశాయి.

## రాయల్ ఛాలెంజర్స్‌పై ఆరెంజ్ ఆర్మీ విజయం

### 42 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపు

**లక్నో, మే 23:** ఐపిఎల్ 18వ సీజన్‌లో 65వ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ గెలిచి తన పట్టును నిలబెట్టుకుంది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆరెంజ్ ఆర్మీ ఆరువికెట్ల నష్టానికి 231 పరుగులుచేసి ప్రత్యర్థి రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకు 232 పరుగుల లక్ష్యం విధించింది. అయితే ఆ తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ లక్ష్యఛేదనలో తడబాటు ఎదుర్కొంది. 189 పరుగులకే ఆలౌట్ అయ్యారు. దీనితో సన్‌రైజర్స్ జట్టు 42 పరుగుల తేడాతో విజయం సాధించింది. హైదరాబాద్ బ్యాటర్లలో ఇషాన్‌కిషన్ 94 పరుగులుచేసి అందరికీ ఆసక్తిని రేపాడు. ఆ తర్వాత అభిషేక్‌శర్మ 34 పరుగులతోరాణించారు. సీజన్ మొత్తం పేలవ ప్రదర్శన కనబర్చిన ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో మాత్రం తన బ్యాట్ పవర్ చూపించాడు. ఎస్ఆర్‌హెచ్ తరపున 94 పరుగులు (7 ఫోర్లు, 5 సిక్సులు) చేసి జట్టు తరపున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇషాన్ తో పాటు మిగతా టాప్ ఆర్డర్ బ్యాటర్లంతా వేగంగా పరుగులు చేయడంతో భారీ స్కోర్ చేయగలిగింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ 34( 3 ఫోర్లు, 3 సిక్సులు), ట్రావిస్ హెడ్ 17 (3 ఫోర్లు), క్లసీన్ 24 (2 ఫోర్లు, 2 సిక్సులు), అనికేత్ వర్మ 26 (3 సిక్సులు, 1 ఫోర్) ఇలా వచ్చిన బ్యాటర్లంతా వేగంగా పరుగులు చేశారు. 232 పరుగుల భారీ స్కోర్ టార్గెట్‌తో ఛేజింగ్‌కు దిగిన ఆర్సీబీ 19.5 ఓవర్లలో 189 పరుగులు చేసి ఆలౌటైంది. ఆర్సీబీ ఓపెనర్లు పిల్ సాల్ట్ (62), విరాట్ కోహ్లీ (43) అద్భుత ఓపెనింగ్ పార్ట్‌నర్షిప్ అందించారు. సాల్ట్ కేవలం 32 బంతుల్లో 62 పరుగులు (4 ఫోర్లు, 5 సిక్సులు) సాధించాడు. విరాట్ 43 (7 ఫోర్లు, 1 సిక్స్) పరుగులతో మంచి సపోర్ట్ అందించాడు. వీరి స్పీడ్ చూసి 231 పరుగుల లక్ష్యాన్ని ఛేజ్ చేస్తారేమో అని ఫ్యాన్స్ భావించారు. ఐతే వీరిద్దరూ ఔటయ్యాకా మిగతా బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. మయాంక్ అగర్వాల్ (11), రజత్ పటిదార్ (18), జితేష్ శర్మ (24), రొమారియో షెపార్డ్ (0), క్రునాల్ పాండ్యా (8) ఇలా బ్యాటర్లంతా చేతులెత్తేశారు. దీంతో 189 పరుగులకే ఇన్నింగ్స్ ముగించేయాల్సి వచ్చింది. ఎస్ఆర్‌హెచ్ బౌలర్లలో పాట్ కమిన్స్ 3, ఇషాన్ మలింగా 2, హర్ష్ దూబే, నితీష్ కుమార్, ఉనాద్గట్, హర్షల్ పటేల్ చెరో వికెట్ తీసుకున్నారు.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు అప్రమత్తం

### పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త :** తెలంగాణ, రాష్ట్రాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయి. మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. మరీముఖ్యంగా ఓ నాలుగు జిల్లాల్లో కుండపోత వర్షం కురిసే అవకాశముందని హెచ్చరిస్తున్నారు. సాధారణంగా మే నెలలో ఎండలు మండిపోతాయి కానీ ప్రస్తుతం పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు దక్షిణాది రాష్ట్రాల్లో వాతావరణం చూస్తే అసలిది ఎండాకాలమా? వానాకాలమా? అన్న అనుమానం వచ్చేలా వర్షాలు కురుస్తున్నాయి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని ఐఎండి హెచ్చరించింది. తెలంగాణలో అయితే భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం కూడా హెచ్చరిస్తోంది. ప్రస్తుతం ద్రోణి, ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఈనెల 27 వరకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. వీటికి నైరుతి రుతుపవనాలు తోడవడంతో తెలంగాణలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. కాగా తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురవనుండగా కొన్ని జిల్లాల్లో మాత్రం మాత్రం అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల, కుమురంభీం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి హెచ్చరించింది. ఉరుములు మెరుపులు, పిడుగులు పడటం, ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, మిగతా జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వాటిల్లో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక ఆంధ్ర ప్రదేశ్ విషయానికి వస్తే అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని ఇది మరింత బలపడి తుపానుగా మారే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. దీనికి బంగాళాఖాతంలో అల్పపీడనం, రుతుపవనాలు తోడయి భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. కోస్తాంధ్ర జిల్లాలతో పాటు, యానాంలో అక్కడక్కడ భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. రాయలసీమ ప్రాంతంలో కూడా విస్తారంగా వర్షాలు కురవొచ్చని తెలిపింది. ఈదురుగాలుల తీవ్రత ఎక్కువగా ఉండనుందని... చాలాచోట్ల గంటకు 30 60 కిలోమీటర్ల వేగంతో, అక్కడక్కడ 70 కి.మీ వరకు బలమైన గాలులు వీస్తాయని హెచ్చరించారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరిస్తోంది.

## రాష్ట్ర అభివృద్ధి, మహిళల భద్రతా చర్యలపై మిస్‌వరల్డ్ పోటీదారుల హర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, మే 23:** 72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది పోటీదారులు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇక, ఈ పోటీల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, మహిళల భద్రతా చర్యలపై మిస్‌వరల్డ్ పోటీదారులు ప్రశంసల వర్షం కురిపించారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీదారులకు..హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు., అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. మహిళలు ఎక్కడికైనా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్, టొబాగో మాట్లాడుతూ.. ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు అని ఆమె అన్నారు. ప్రపంచ అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

# ఆయుధాల వినియోగంపై నిర్దిష్ట ప్రమాణాలు పాటించాల్సిందే

### లైసెన్స్‌డ్ ఆయుధాల వినియోగం, అక్రమ ఆయుధాలను అరికట్టడంపై డిజిపి సమీక్ష

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో లైసెన్స్ ఆయుధాల సక్రమ వినియోగంతో పాటు అక్రమ ఆయుధాలను అరికట్టడంపై డిజిపి జితేందర్ శుక్రవారం సమీక్షించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో శాంతిభద్రతల అదనపు డిజి మహేష్ భగవత్‌తో పాటు రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, సైబరాబాద్ జాయింట్ సిపి (ట్రాఫిక్) గజారావు భూపాల్, జోన్ 7 డిఐజి ఎల్ఎస్ చౌహాన్, సిటీ జాయింట్ సిపి (పరిపాలన) పరిమళ హన్నా నూతన్ తదితరులు పాల్గొన్న ఈ సమావేశంలో డిజిపి మాట్లాడుతూ ఆయు ధాల వినియోగం విషయంలో కచ్చితమైన ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 7125 ఆయుధాల లైసెన్స్‌లు జారీ కాగా 9,294 ఆయుధాలు వున్నాయని తెలిపారు. గడచిన మూడేళ్ల వ్యవధిలో 510 లైసె న్స్‌లు జారీ అయ్యాయని ఆయన తెలిపారు. లైసెన్స్‌లు కలిగిన ఆయుధాలు వున్న వారు వాటిని సక్రమంగా వాడుతున్నారా? లేదా? అనే విషయాన్ని పోలీసులు తప్పకుండా పరిశీలిం చాలని, ఏ మాత్రం దుర్వినియోగం చేసినా వెంటనే రద్దు చేయాలని ఆయన ఆదేశించారు. దీంతోపాటు షూటింగ్ క్రీడాకారులకు, ఉద్యోగాలు చేసే మా జీ సైనికులకు వున్న ఆయుధాలను కూడా క్రమం తప్పకుండా పరిశీలించాలని. ఇవి కూడా దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన కోరారు. దీంతో పాటు చిరునామాలు మారే వారి విష యంలో జాగ్రత్తగా వుండాలని, నిబంధనలు పాటించని వారి విషయంలో కఠినంగా వుం డాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఇత ర ప్రాంతాల నుంచి అక్రమ ఆయుధాలు రాకుండా చూ డాలని ఆయన కోరారు. ఈ విషయంలో పోలీసులు పక్కాగా వ్యవ హరించాలని డిజిపి ఆదేశించారు. ఆయుధాల స్మగ్లర్లను ఉపేక్షించవద్దని, వారిపట్ల కఠినంగా వుండాలని డిజిపి కోరారు.



# హారర్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ఘటికాచలమ్'

**నిఖిల్ దేవా దుల** హీరోగా నటిస్తున్న సినిమా 'ఘటికాచలమ్'. ఈ చిత్రానికి కథను అందిస్తూ ఒయాసిస్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ ఎం.సి.రాజు. 'ఘటికాచలమ్' చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు దర్శకుడు అమర్ కామెపల్లి. ఈ సినిమాను మాస్ మూవీ మేకర్స్ పై ప్రముఖ దర్శకుడు మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ రిలీజ్ చేస్తున్నారు. ఈ నెల 31 "ఘటికాచలమ్ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో నటుడు రంగధామ్ మాట్లాడుతూ, 'ఘటికాచలమ్ చిత్రంలో నేను చిన్న రోల్ చేశాను. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్‌కి థ్యాంక్స్. మా చిత్రాన్ని మారుతి, ఎస్ కేఎన్ రిలీజ్ చేయడం సంతోషంగా ఉంది అన్నారు.నటుడు జోగి నాయుడు మాట్లాడుతూ, 'ఘటికాచలమ్ మంచి కంటెంట్ ఉన్న సినిమా. కంటెంట్ బాగున్న చిత్రాలను తెలుగు ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారు. ఈ చిత్రంలో నేనొక చిన్న రోల్ చేశాను. ఈ నెల 31న థియేట్రికల్ రిలీజ్‌కు వస్తున్న 'ఘటికాచలమ్ చిత్రాన్ని మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు. నటుడు షాన్ మాట్లాడుతూ, 'ఘటికాచలమ్ సినిమాలో మంచి క్యారెక్టర్ చేశాను. ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ అమర్‌కి థ్యాంక్స్. అన్నారు. డైరెక్టర్ అమర్ కామేపల్లి మాట్లాడుతూ హారర్ మూవీస్ ఇష్టం లేదనే సరైన హారర్ మూవీ చూడలేదని అనుకుంటాను. 'ఘటికా చలమ్ సినిమా టెక్నికల్‌గా హై క్వాలిటీతో ఉంటుంది. ప్రొడ్యూసర్ రాజుగారు ఇచ్చిన కథలో మంచి నావెల్టీఉంది. ఆ నావెల్టీనే టెక్నికల్‌గా హై క్వాలిటీతో మూవీచేసేందుకు స్ఫూర్తినిచ్చింది. డీవోపీ మనోజ్, ఇటాలియన్ మ్యూజిక్ డైరెక్టర్ ఫ్లేవియో..ఇలా మా టెక్నీషియన్స్ అందరూ సినిమాను ఎంతో క్రియేటివ్‌గా తీర్చిదిద్దారు. ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్స్‌కు మా చిత్రాన్ని పంపించాలని ప్రయత్నించాం. అయితే ముందు మన ఆడియెన్స్‌కు రీచ్ చేస్తే బాగుంటుంది అనిపించింది. ప్రొడ్యూసర్ ఎస్ కేన్ గారు, డైరెక్టర్ మారుతి ద్వారా "ఘటికాచలమ్ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కు వస్తుండటం సంతోషంగాఉంది. 'ఘటికాచలమ్ సినిమాను ప్రేక్షకులు తప్ప కుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం అన్నారు.



హీరో నిఖిల్ దేవాదుల మాట్లాడుతూ నేను చైల్డ్ ఆర్టిస్టుగా 70 సినిమాల వరకు చేశాను. ఇది హీరోగా నా మొదటి మూవీ.ఈ క్యారెక్టర్ నాకు ఛాలెంజింగ్ గా అనిపించింది. మా మూవీ టీజర్‌ను లైక్ చేశారు. ఇప్పుడు ట్రైలర్ కూడా మీకు నచ్చుతుందని ఆశిస్తున్నాం. "ఘటికాచలమ్ సినిమాను ఈ నెల 31న థియేటర్స్‌లో చూసి సపోర్ట్ చేయాలని కోరుతున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లా డుతూ "ఘటికాచలమ్ సినిమాను మారుతి చూసి బాగుందని చెబితే నేనూ చూశాను. ఈ సినిమాకు ప్రొడ్యూసర్ రాజు గారు మంచి స్టోరీ ఇచ్చారు. 31న "ఘటికా చలమ్ థియేటర్స్ లోకివస్తోంది. అన్నారు.

# 'థగ్ లైఫ్' నాయకుడు కంటే బిగ్గర్ హిట్ అవుతుంది: కమల్

**ఈ సంవత్సరం** భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో 'థగ్ లైఫ్' ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్



నేషనల్ వైడ్‌గా సెన్‌సేషన్ క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్' భారీగా విడుదల చేయబోతోంది. ఈ రోజు మేకర్స్ మీడియా మీట్ నిర్వహించారు.

మీడియా మీట్‌లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ, ఒక దర్శకుడిగా మణిరత్నం 'నాయకుడు' సినిమాతో ఎలా అయితే అందరినీ సర్ప్రైజ్ చేశారో.. థగ్ లైఫ్‌తో కూడ ఆయన ఆడియన్స్‌ని సర్ప్రైజ్ చేయబోతున్నారు.నేను మణిరత్నం సినిమాలో యాక్ట్ చేయను, జస్ట్ బిహేవ్ చేస్తాను. మేమంతా సినిమా అభిమానులం. సినిమాని ఎప్పుడు కూడా భుజాలపై మోస్తాం. నాజర్ ఆల్రౌండర్. మేము ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నాం. ఇంద్రుడు చంద్రుడు సినిమాకి తనికెళ్ల భరణి రాయాల్సింది. కానీ అది కుదరలేదు. ఆయనతో కలిసి మరింత ప్రయాణం చేయాలని ఉంది. ఆయన ఇంకా ఎక్కువ రాయాలని కోరుకుంటున్నాను. శింబు చైల్డ్ వుడ్ నుంచి నేను తన సినిమాలు చూస్తూ ఉన్నాను. నేను కూడా చైల్డ్ యాక్టర్ నుంచి జర్నీ స్టార్ట్ చేశాను. అందుకే మేము ఎంతో కనెక్ట్ అయ్యాం.ఇంత మంచి సినిమా మళ్ళీ మళ్ళీ రాదు. అందుకే నా శక్తి వంచన లేకుండా ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాను. జూన్ 5న సినిమా వస్తోంది. చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత మరింత గొప్పగా సెలబ్రేట్ చేసుకుందాం అన్నారు.

డైరెక్టర్ మణిరత్నం మాట్లాడుతూ, కమలహాసన్‌తో ఫస్ట్ టైం కలిసి నాయకుడు సినిమా చేశాను. మౌనరాగం సినిమా పూర్తయిన తర్వాత నిర్మాత ముక్తా శ్రీనివాసన్ వచ్చి ఒక క్యాసెట్ చేతిలో పెట్టారు. అది ఒక హిందీ సినిమా. ఆ సినిమాని తమిళ్లో చేయాలని చెప్పారు. నాకు రీమేక్ చేసే ఉద్దేశంలేదు. అయితే ఇదే మాట కమలహాసన్ గారితో చెప్పమన్నారు. నేను వెళ్లి ఆయనకు అదే చెప్పాను. అయితే నువ్వేం చేయాలనుకుంటున్నావో ఆ సినిమా చేద్దామన్న అని చెప్పారు. అలా నాయకుడు సినిమా వచ్చింది. ఈ సినిమా కూడా అలానే జరిగింది. కాల్ చేసి ఇద్దరం కలిసి ఒక సినిమా చేద్దామని చెప్పారు. అలా ఈ సినిమా జర్నీ మొదలైంది అన్నారు.

హీరో శింబు మాట్లాడుతూ, తెలుగు ఆడియన్స్ నాకు చాలా స్పెషల్. నా బిగినింగ్ కెరియర్లో మన్మథ సినిమాకి తెలుగు ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ మర్చిపోలేను. ఒజి సాంగ్ కూడా త్వరలో రాబోతుంది.థాంక్యూ సోమచ్ మణిరత్నం ఆయన క్రమ శిక్షణ, టైమింగ్ అద్భుతం. కమల్‌తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్ అన్నారు. సుహాసిని మణిరత్నం మాట్లాడుతూ, ద బెస్ట్‌టాలెంట్ కలిసి ఒక సినిమాతో మీ ముందుకు వస్తున్నారు. ప్రేక్షకుల మీద చాలా ప్రేమతో చేసిన సినిమా ఇది. ఆడియన్స్ కూడా అంత గొప్పగా ఆదరిస్తారని నమ్మకం ఉంది. సినిమాలో అందరూ అదరగొట్టేసారు. ఈ సినిమా కోసం మీలానే జూన్ ఫిఫ్త్ కోసం ఒక ఆడియన్ లాగా ఎదురుచూస్తున్నాను. హీరోయిన్ త్రిష మాట్లాడుతూ, నాకు హైదరాబాద్ సెకండ్ హోమ్ ఇక్కడికి ఎప్పుడువచ్చినా చాలా ఆనందంగా ఉంటుంది. మణిరత్నం, కమలహాసన్‌తో కలిసి వర్క్ చేసే అవకాశంరావడం గొప్పఅదృష్టంగా భావిస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా మీ అందరిని అలరిస్తుంది అన్నారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ జూన్‌లో ప్రారంభం

**మోస్ట్ సక్సెస్ ఫుల్** కాంబినేషన్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్, బ్లాక్ బస్టర్ డైరెక్టర్ హరీష్ శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఉస్తాద్ భగత్ సింగ్' జూన్ నుంచి రెగ్యులర్ షూట్ ప్రారంభం కానుంది. మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది కంప్లీట్ రీలోడెడ్, రీ ఇమాజిన్డ్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది.పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి కమర్షియల్ మాస్ అవతార్‌లో అలరించబోతున్నారు. ఇది



అభిమానులకే కాదు, యావత్ ప్రేక్షకులకు హైఓక్టేన్ కథనంతో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆశుతోష్ రానా, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, గౌతమి, నాగ మహేశ్, టెంపర్ వంశీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందిస్తున్నారు, యంగ్ డైనమైట్ ఉజ్వల్ కుల్కర్ణీ ఎడిటర్. రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ యాక్షన్ సన్నివేశాలను కొరియోగ్రాఫ్ చేస్తున్నారు.

# 'వార్ 2' టీజర్‌కు వచ్చిన స్పందన చూస్తే ఎంతో ఆనందంగా ఉంది: ఎన్టీఆర్

**మ్యాన్ ఆఫ్ మాసెస్** ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా రిలీజ్ చేసిన 'వార్ 2' టీజర్‌కు ప్రపంచ వ్యాప్తంగా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. 'వార్ 2' స్పై యూనివర్స్ ఫ్రాంచైజ్‌లో రానున్న 'వార్ 2' ఇప్పుడు ఇంటర్నెట్‌లో సెన్సేషన్‌గా మారింది. 'వార్ 2' టీజర్ మీద ప్రేక్షకులు కురిపిస్తున్న ప్రేమకు ఎన్టీఆర్ ఉప్పొంగిపోయారు.

ఈ మేరకు ఎన్టీఆర్ స్పందిస్తూ ప్రజల నుండి వస్తున్న ప్రేమ, ప్రశంసలను చూస్తుంటే నేను నటుడిని అయినందుకు చాలా సంతోషంగా అనిపిస్తోంది. మీరు చూపించే ఈ ప్రేమ నాకు చాలావిలువైనది. 'వార్ 2' మీద మీరు చూపిస్తున్న ప్రేమకు థాంక్స్. వైఆర్ఎఫ్ స్పై యూని వర్స్ చిత్రంలో నన్ను పూర్తిగా కొత్తగా చూపించారు. ఈ మూవీ కోసం మేం అంతా కూడా ఎంతో సరదాగా కలిసి



పని చేశాం. దేశంలోని ప్రతి మూల నుంచి వస్తున్న ప్రేమను చూసి నేను ఉప్పొంగిపోయాను. ఈ పాత్ర నాకు చాలా ప్రత్యేకమైనది. 'వార్ 2' కోసం ఇంతలా ఎదురు చూస్తున్నారు.. థియేటర్లో మీ స్పందన చూడటం నాకు మరింత ఆనందంగా, ఉత్సాహంగా ఉంటుంది. వైఆర్ఎఫ్ యూనివర్స్ ఎల్లప్పుడూ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇస్తుంది. వైఆర్ఎఫ్ యూనివర్స్ బాక్సాఫీస్ బెంచ్‌మార్క్‌లను సృష్టిస్తుంది. మా 'వార్ 2' ఒక్క టీజర్‌తోనే ఇంతటి ప్రభావం చూపించడం, ఆడియెన్స్‌పై ముద్ర వేయడం చూసి నేను నిజంగా సంతోషంగా ఉన్నాను. ఆగస్టు 14 నుండి థియేటర్లలో అభిమానుల సందడి చూసేందుకు నేను ఎంతగానో ఎదురు చూస్తున్నాను అని అన్నారు. ఆదిత్య చోప్రా నిర్మాణంలో అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన 'వార్ 2' లో కియారా అద్వానీ కథా నాయిక.

# 'థాంక్యూ డియర్' ఫస్ట్ లుక్ లాంచ్!

**టాలీవుడ్‌లో యువ కథానాయకుడు** ధనుష్ రఘుముద్రి నటించిన 'థాంక్ యూ డియర్' చిత్రం ఫస్ట్ లుక్ లాంచ్ ఘనంగా జరిగింది. ప్రముఖ సీనియర్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా ఈ ఫస్ట్ లుక్ విడుదలైంది. ఫస్ట్ లుక్‌ను చూసిన తమ్మారెడ్డి, చిత్ర బృందాన్ని ప్రశంసిస్తూ, ఈ సినిమా ధనుష్‌కు మంచి గుర్తింపు తెస్తుందని, యువ బృందానికి ఆశీస్సులు అందజేస్తూ, సినిమా ఘన విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా హీరో ధనుష్ మాట్లాడుతూ, 'థాంక్ యూ డియర్' తన రెండో చిత్రమని, తమ్మారెడ్డి లాంటి సీనియర్ ప్రొడ్యూసర్ తమ సినిమా ఫస్ట్



లుక్‌ను విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ సినిమా తన కెరీర్‌లో కీలకమైనదని, ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత పప్పు బాలాజీ రెడ్డి మాట్లాడుతూ, ఈ చిత్రం ధనుష్‌కు గొప్ప పేరు తెస్తుందని, తమ్మారెడ్డి లాంటి ప్రముఖులు ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం తమకు ప్రోత్సాహకరంగా ఉందని అన్నారు. సినిమా ప్రేక్షకులను ఆకర్షిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. లైన్ నిర్మాత పుణీత్ రెడ్డి మాట్లాడుతూ, తమ్మారెడ్డి భరద్వాజ లాంటి సినీ పెద్ద ఈ ఫస్ట్ లుక్‌ను విడుదల చేయడం సంతోషకరమని, సినిమాను ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించామని తెలిపారు. ఈ చిత్రం యువతని కచ్చితంగా ఆకట్టుకొని విజయవంత మవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'పెద్ది' హైదరాబాద్ షెడ్యూల్ ప్రారంభం

**గ్లోబల్ స్టార్ రామ్ చరణ్** హైలీ యాంటిసిపేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ పెద్ది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్‌తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పవర్ ఫుల్ కొలాబరేషన్, అద్భుతమైన టీంతో 'పెద్ది' భారతీయ సినిమాలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి సిద్ధంగా ఉంది. ప్రముఖ పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో నిర్మిస్తున్న పెద్ది, లెన్తీ క్రూషియల్ షెడ్యూల్ హైదరాబాద్‌లోని మ్యాసివ్ విలేజ్ సెట్‌లో ప్రారంభమైంది.

'పెద్ది' లోని రా అండ్ రస్టిక్ బ్యాక్ డ్రాప్, మూలకథను ప్రతిబింబించేలా, ప్రేక్షకులకు ఓ ప్రత్యేక అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో టీం అద్భుతమైన వర్క్ చేస్తోంది. ప్రముఖ ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా నేతృత్వంలో మ్యాసివ్ విలేజ్ సెట్ ని నిర్మించారు. ఇక్కడ భారీ యాక్షన్ సీక్వెన్స్, టాకీ పోర్షన్ ని చిత్రీకరించనున్నారు. ఇప్పటికే 30 షూటింగ్ పూర్తి కాగా, ప్రస్తుతం ప్రారంభమైన ఈ షెడ్యూల్ ద్వారా సినిమా ఓ కీలక దశను చేరుకోనుంది. 'ఉప్పెన్న' విజయం తర్వాత బుచ్చిబాబు సానా మరింత ప్రెస్టిజియస్ గా, ప్రతి విభాగాన్ని చాలా కేర్ తీసుకుంటూ గ్రాండ్ స్కేల్ లో రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ రస్టిక్ అండ్ రగ్గడ్ లుక్ లో కనిపించనున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రానికి స్టార్ డివోపీ ఆర్. రత్నవేలు సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గెలుచుకున్న నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రం 2026 మార్చి 27న రామ్ చరణ్ పుట్టినరోజున ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.





నేహా మాలిక్

# 'విశ్వంభర' ఎపిక్ బుక్ లాంచ్

**మెగాస్టార్ చిరంజీవి** మోస్ట్ అవైటెడ్ సోషియోఫాంటసీ మూవీ 'విశ్వంభర' ఇప్పటికే నేషనల్ లెవల్‌లో మంచి హైప్‌ను క్రియేట్ చేసింది. ఫస్ట్ గ్లింప్స్, ఫస్ట్ సింగిల్, ఇతర ప్రమోషనల్ మేటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.



వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్ బ్యానర్‌పై విక్రమ్, వంశీ, ప్రమోద్‌లు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది. మెగామాస్ ఇప్పుడు సరిహద్దులు దాటి గ్లోబల్‌గా మారింది. నిర్మాత విక్రమ్‌రెడ్డి విశ్వంభరను అంతర్జాతీయ వేదిక అయిన కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు తీసుకెళ్లారు. అక్కడ విశ్వంభర ఎక్స్‌క్లూజివ్ బుక్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ఈవెంట్‌లో ఆయన సినిమా కథ, భారతీయ పురాణాల ప్రాధాన్యత, బుక్ విశేషాలు గురించి వివరించారు. అలాగే సినిమా స్థాయి, విఎఫ్ఎక్స్ స్టూడియోల సహకారం గురించి కూడా చెప్పారు. టాప్ హాలీవుడ్ స్టూడియోల భాగస్వామ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్,పనులు ఇప్పటికే 90 పూర్తయ్యాయి. మిగతా పనులు వేగంగా సాగుతున్నాయి. పనులు పూర్తయ్యాక, మేకర్స్ సినిమా విడుదల తేదీని భారీ ప్రమోషన్‌లతో ప్రకటించనున్నారు. అయితే అనేది ఇప్పుడు అందరి మనసుల్లో మెదులుతున్న ప్రశ్న. ఈ చిత్రంలో త్రిషాకృష్ణన్ కథానాయికగా నటిస్తుండగా, ఆశికారంగనాథ్ కీలక పాత్రలో కనిపించనున్నారు. కునాల్‌కపూర్ మరో ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నాడు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందించగా, పాటలు అద్భుతంగా వచ్చాయి.


# 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్టే' షూటింగ్ ప్రారంభం

**యంగ్ టాలెంటెడ్ హీరో** కార్తిక్ రాజు డిఫరెంట్ కథలతో ఆడియెన్స్‌ను మెప్పిస్తున్నారు. కౌసల్యా కృష్ణమూర్తి, అథర్వ లాంటి సినిమాలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న కార్తిక్ రాజు ప్రస్తుతం కొత్త మూవీని ప్రారంభించారు. రీసెంట్ సెన్సేషన్ అనగనగా ఫేమ్ కాజల్‌చౌదరి హీరోయిన్‌గా, కార్తిక్ రాజు హీరోగా రామకృష్ణ సినిమా బ్యానర్ మీద గాలి కృష్ణ తెరకెక్కిస్తున్న చిత్రం 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్టే'. ఈ సినిమాకు రాజా దుస్సా దర్శకత్వం వహిస్తున్నారు. మల్లవరం వేంకటేశ్వర రెడ్డి, రూప కిరణ్ గంజి సహ నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కార్తికేయ శ్రీనివాస్, లైన్ ప్రొడ్యూసర్‌గా కీసరి నరసింహ (కెఎన్ఆర్), ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ గా సుబ్బు, ఆర్ట్ డైరెక్టర్‌గా రవి కుమార్ గుర్రం, మ్యూజిక్ డైరెక్టర్‌గా సురేష్ బొబ్బిలి, గీత రచయితగా కాసర్ల శ్యామ్, కెమెరామెన్‌గా గంగానమోని శేఖర్ పని చేయనున్నారు. 'అట్లాస్ సైకిల్ అత్తగారు పెట్టే' సినిమాను శుక్రవారం (మే 23) గ్రాండ్‌గా లాంచ్ చేశారు. రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమాలకు ప్రముఖ నిర్మాత సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ, భీమనేని శ్రీనివాసరావు, క్రాంతి మాధవ్, హీరో చైతన్య వంటి వారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తమ్మారెడ్డి భరద్వాజ స్క్రిప్ట్ అందజేశారు. ముహూర్తపు సన్నివేశానికి సురేష్ బాబు క్లాప్ కొట్టగా, హీరో చైతన్య కెమెరా స్విచ్ ఆన్ చేయగా, తొలి షాట్‌కి భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వం వహించారు. అనంతరం దర్శకుడు రాజా దుస్సా మాట్లాడుతూ, ఇదొక పీరియాడికల్ మూవీ. హాస్యంతో పాటు ఎమోషనల్ గానూ ఈ చిత్రం ఉంటుంది. 1980లో వరంగల్‌లో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తున్నాము. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. కార్తిక్ రాజు, కాజల్ చౌదరితో ఈ సినిమా చేస్తుండటం ఆనందంగా ఉంది. మానిర్మాత గాలి కృష్ణ సహకారం ఎప్పటికీ మర్చి పోలేను. ఈరోజు మాకోసం వచ్చిన సురేష్ బాబు, తమ్మారెడ్డి, భీమనేని శ్రీనివాసరావు, క్రాంతి



మాధవ్, చైతన్యకి కృతజ్ఞతలు తెలిపారు. ఇది వరకు దర్శకుడు రాజా దుస్సా హన్సికతో 105 మినిట్స్ అనే ఓ ప్రయోగాత్మక చిత్రాన్ని తీసి విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. హీరో కార్తిక్ రాజు మాట్లాడుతూ,80వ దశకంలో జరిగే కథతో ఈ చిత్రం రాబోతోంది. కాజల్ చౌదరి ప్రస్తుతం సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఆమెతో కలిసి నటిస్తుండటం ఆనందంగా ఉంది. మంచి కథను నాకు ఇచ్చిన మా దర్శకుడు రాజా దుస్సా, నిర్మాత గాలి కృష్ణకి థాంక్స్. మున్ముందు మా సినిమా నుంచి మరిన్ని అప్డేట్‌లు వస్తాయని అన్నారు. కాజల్‌చౌదరి మాట్లాడుతూ,ఈ చిత్రంలో నటిస్తుండటం ఆనందంగా ఉంది. కథ చాలా బాగుంటుంది. ఇదొక యూనిక్ స్టోరీ. మంచి టీంతో పని చేస్తున్నాను. తెలుగు ప్రేక్షకులు ప్రస్తుతం నా మీద ఎంతో ప్రేమనుకురిపిస్తున్నారు. ఈచిత్రంతోనూ నన్ను ఆదరిస్తారని కోరుకుంటున్నాను అని అన్నారు.

# ముక్కు మీద నలుపు పోయేదెలా?



చర్మ సమస్యలలో బ్లాక్ హెడ్స్ సర్వసాధారణం. అయితే, వీటిని తొలగించుకోకపోతే ముఖం కాంతి విహీనంగా కనిపిస్తుంది. చర్మరంధ్రాల్లో నూనె, మృతకణాలు, ధూళి చేరడం వల్ల ఇవి ఏర్పడతాయి. మరి వీటిని తొలగించుకోవడ మెలానో చూద్దామా!

**స్టీమ్ ట్రీట్మెంట్:** బ్లాక్ హెడ్స్ తొలగించడానికి సులువైన మార్గాల్లో ఆవిరిపట్టడం ఒకటి. కనీసం ఐదు నుంచి పదినిమిషాల పాటు ఇలా చేయాలి. ఆపై తడి వస్త్రంతో మృదువుగా తుడిస్తే సరి. బ్లాక్ హెడ్స్ బయటకు వస్తాయి. లేదా వీటిని తొలగించడానికి ప్రత్యేకమైన సాధనం ఉంటుంది. దాన్ని ఉపయోగించి కూడా వీటిని తీయొచ్చు.

**తేనె స్క్రాబ్:** తేనెకు సహజంగా బ్యాక్టీరియల్ గుణాలు ఎక్కువ. దీన్ని ఒక టీస్పూన్ తీసుకుని అందులో కాస్త చక్కెర కలిపి ముఖానికి రాయండి. ఇప్పుడు వేళ్లను తడుపుతూ మృదువుగా స్క్రాబ్ చేసి 10 నిమిషాల తర్వాత కడిగేస్తే సరి. ఇది చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు... బ్లాక్డ్స్‌నై తగ్గుతుంది.

**బేకింగ్ సోడా పేస్ట్:** బేకింగ్ సోడా చర్మంలోని అదనపు నూనెను తొలగిస్తుంది. ఒక టీస్పూన్ బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్ట్ చేయండి. దీన్ని బ్లాకెడ్స్ ఉన్న చోట రాసి 5 నిమిషాలు ఆరనివ్వండి. ఆపై గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే సరి. అయితే, దీన్ని వారానికి ఒకసారి మాత్రమే చేయాలి. ఇలా కొన్నాళ్లు చేస్తే సహజం మస్య దూరమవుతుంది.

**గ్రీన్ టీ మాస్క్:** ఇందులోని యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని శుభ్రపరుస్తాయి. వాడేసిన ఈ టీ పొడిని ముఖానికి రాసి 15 నిమిషాలు ఆరనివ్వండి. ఆపై చల్లని నీటితో కడగండి. ఈ మాస్క్ బ్లాక్‌హెడ్స్ తగ్గించడంతో పాటు చర్మానికి తాజాదనం ఇస్తుంది. అయితే, ఇవేవీ పనిచేయనప్పుడు సాలిసిలిక్ యాసిడ్ ఫేస్ వాష్‌ని ఎంచుకోవచ్చు. ఇది చర్మ రంధ్రాలను శుభ్రపరిచి బ్లాక్‌హెడ్స్ తొలగిస్తుంది. గ్లైకాలిక్ యాసిడ్ క్లెన్సర్. చర్మ రంధ్రాల్లో నూనె, దుమ్ము పేరుకోకుండా అడ్డుకుంటుంది. నోస్ స్ట్రిప్స్ మార్కెట్లో దొరుకుతాయి. దాన్ని ముక్కుపై వేసి పదినిమిషాల తర్వాత తీసేస్తే అవి సులువుగా వచ్చేస్తాయి. అప్పటికీ సమస్య తీవ్రంగా ఉంటే సొంతవైద్యం వదిలి చర్మ వైద్యులను సంప్రదించండి. □

# మహిళలే భాగస్వామ్యమైతే..

**ఇంటిని నడిపే ఇల్లాలి చేతికి స్టీరింగ్ ఇస్తే... వ్యవసాయం జీవనాధారంగా బతుకుతున్న వారికి సాంకేతికత పరిచయం చేస్తే... దానిలోనూ మహిళలే భాగస్వామ్యమైతే... ఇలాంటి వినూత్న ఆలోచనలకు వేదికైంది సంగారెడ్డి జిల్లా. క్షేత్ర స్థాయిలో వీటన్నింటినీ ముందుండి నడిపిస్తున్నారు అక్కడి పాలనాధికారి క్రాంతి, కార్యసాధనకోసం ఆమె అనుసరిస్తోన్న ప్రణాళికలు ఆమె మాటల్లోనే...**



"చిన్నప్పట్నుంచీ ఏ పని ప్రారంభించినా... పూర్తయ్యేదాకా వదిలిపెట్టేదాన్ని కాదు. అదే ఈ స్థాయి అధికారిగా నాకు పాలన తెచ్చిపెట్టింది. అయితే, ఈ రంగంలోకి రావడం... అమ్మానాన్నల కోరికతో పాటూ నా అభిలాష కూడా. అమ్మ లక్ష్మి ్మ, నాన్నారెడ్డి. ఇద్దరు డాక్టర్లే. అక్క కూడా ఈ వృత్తిలోనే ఉంది. మాది కర్నూలు. నేను నాలుగో తరగతి చదువుతున్నప్పుడు అమ్మ నాకో మాట చెప్పింది. మహిళగా మనం మంచి స్థానంలో ఉన్నప్పుడే అట్టడుగు స్థాయి వాళ్లకి సాయం చేయగలం అని. నాన్న మాటల్లో ఐఎఎస్ గురించి తెలుసుకున్నా. సివిల్స్ సాధించాలన్న లక్ష్యం అప్పుడు ఏర్పడిందే. అందుకే మెకానికల్ ఇంజినీరింగ్ చేసినా.. రెండుసార్లు ఓటమి ఎదురైనా.. మూడో ప్రయత్నంలో 65వ ర్యాంకు9 సాధించా. ఈ పట్టుదలకు అమ్మే నా స్ఫూర్తి. ఆమె ఎండి చేయాలనుకున్నారు. దానికోసం రాత్రుళ్లు రెండు, మూడు వరకూ చదివింది. లక్ష్యసాధన కోసం కష్టపడటం ఆమె నుంచే నేర్చుకున్నా.

**ప్రోత్సహిస్తే చాలు..** మహిళలు ఏ రంగంలో రాణించాలన్నా.. వాళ్లకి కాస్త ప్రోత్సహం ఇస్తే చాలు. దేనిలో తీసిపోరని నిరూపించుకుంటారు. మహిళా అధికారిణిగా నేనే వాళ్లకు చేయూత అందించకపోతే.. ఇంకెవరు ఇస్తారు. అందుకే నేను పనిచేసే చోట మహిళలు, యువత ఆర్థిక స్వావలంబన కోసం.. మార్గాల్ని వెతుకుతుంటా. ఆడవాళ్లు బయటికి వస్తే చాలు. తిరిగి ఇంటికి వెళ్లేదాకా వాళ్లు ఎలా ఉన్నారో అన్న బెంగే. అందుకే క్యాబ్ డ్రైవర్లుగా ఆడవాళ్లే ఉంటే.. రక్షణ కల్పించొచ్చు అనిపించింది. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా.. 34 మంది మహిళలకు ఇందులో శిక్షణ ఇపించాం. లబ్ధిదారుల ఎంపిక నుంచి.. శిక్షణ, రుణాల మంజూరు, ఉపాధి వరకూ అన్నీ జిల్లా యంత్రాంగమే చూసుకుంది. క్షేత్రస్థాయిలో సమావేశాలు, పంచాయతీ అధికారులు, శిక్షణ కోసం టీచర్లు.. ఇలా ప్రతిదీ సవాలే. అన్నింట కోసం పరుగులు పెట్టాల్సిందే. అప్పుడే ప్రతిఫలాన్ని అందుకోగలం. ఏదైనా పని చేయాలా? వద్దా? అన్న ధర్మసంకటంలో పడితే.. వెంటనే నా భర్త ఆశిష్ సలహా తీసుకుంటా. తనే నా మొదటి గైడ్. ఆయినా కలెక్టరే. కామారెడ్డిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఎప్పుడైనా ఒత్తిడి అనిపించినా.. ఏకాగ్రత లోపించినా.. ఇష్టమైన పనుల వైపు మనసు మళ్లించుకుంటా. ఇప్పటికీ వారానికోసారైనా టెన్నిస్ ఆడతా.



**డ్రోన్ ఆపరేటర్లుగా...** పంటకు పట్టే చీడపీడల్ని తొలగించ దానికి రసాయనాలు పిచికారీ చేయాలి. ఇలా చేయడానికి ఆధునిక పద్ధతులేమీ అందుబాటులో లేవు. ఉన్నా, అన్నీ ఆర్థికభారంతో కూడుకున్నవే. వీటన్నింటికి పరిష్కారంగా సాంకేతికతను పరిచయం చేయాలనుకున్నాం. 'నమో డ్రోన్ దీదీ' పథకం ద్వారా రాష్ట్రంలోనే తొలిసారి.. మహిళా సంఘాల సభ్యులకు డ్రోన్ ఆపరేటర్లుగా తర్ఫీదు నిప్పించాం. 54 మంది మహిళలకు 9 రోజులు ఈ శిక్షణ కొనసాగింది. క్షేత్రస్థాయిలో ఈ పథకం అందుబాటులోకి వస్తే.. సంప్రదాయ పద్ధతుల్లో రోజంతా చేసే పనిని.. డ్రోన్లు గంటల్లో పూర్తిచేస్తాయి. దీని కొనుగోలుకు రూ.10 లక్షల దాకా ఖర్చవుతుంది. ఇప్పటికే ఆరుగురికి 80 శాతం రాయితీతో కూడిన రుణం అందించాం. మిగతా వారికి గ్రామైక్య సంఘం, మండల సమాఖ్యల ద్వారా బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాలు ఇప్పించేందుకు ప్రణాళికలు తయారుచేస్తున్నాం. దీనివల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులతోపాటు సమయం కూడా ఆదా కానుంది. □

# వేసవిలో సౌకర్యంగా ..



అసలే బయట ఎండలు పెరుగుతున్నాయి. ఆఫీసు నుంచి ఇంటికొచ్చి , పనంతా చేసేస్తాం. ఆపై స్నానం చేసి రిలాక్స్ అవుతాం. అందుకు మనం ఎంచుకునేది సాధారనంగా నైటీయే అవుతుంది కదా! కేవలం నిద్రపోయే ముందే కాదు, కొందరు తల్లులు కూడా సౌకర్యంగా ఉంటాయని రోజంతా అవే వేసుకోవాలనుకుంటారు. అలాంటప్పుడు అనుకోకుండా బయటకు వెళ్లాలన్నా, పిల్లల్ని అలా బస్‌దాకా వెళ్లి ఎక్కించి వద్దామన్నా లేదా ఇంటి ముందు మార్కెట్‌కి వెళ్లి అత్యవసరమైన వస్తువుల ఏదైనా తీసుకొద్దామన్నా ఈ నైటీతో బయటకి వెళ్లడానికి సంకోచం. అలా అని ప్రతిసారీ అవసరం వచ్చినప్పుడు డ్రెస్ మార్చుకోవాలంటే సమయం వృథానే కదా. పైగా సాధారణ నైటీలతో వచ్చే చిక్కేంటంటే పైనుంచి కిందకి ఒకేలా ఉండి చూడడానికి కొంచెం ఎబ్బెట్టుగా ఉంటాయి. ఇలాంటి ఇబ్బందులేమీ లేకుండా త్రీ ఫోర్త్, అంతకంటే తక్కువ లెంత్‌లో కూడా చూడడానికి గౌనులా ఉండే నైట్‌వేర్‌లు ప్రస్తుతం మార్కెట్లోకి వచ్చేశాయి. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు ఓ లెగ్గింగ్ వేసుకోవచ్చు. క్రేప్, కాటన్, శాటిన్, సిల్క్, రేయాన్. లాంటి ఎన్నో రకాల్లో అందుబాటులో ఉంటున్నాయి. తక్కువ బరువుతో, అచ్చం డ్రెస్సుల్లానే ఉండే ఈ నైట్‌వేర్‌లు ఇప్పుడు ట్రెండ్ అవుతున్నాయి. సౌకర్యంగా ఉండడంతోపాటు మంచి లుక్‌నీ ఇస్తాయివి. నాచ్చయా ఆన్‌లైన్లో వెతికేయండి.











# మేలు చేసే మల్బరీ



మల్బరీ పండ్లు.. వీటినే బొంతపండ్లు అనికూడా అంటారు. ఇవి నలుపు, ఎరుపు, తెలుపు రంగుల్లో ఉంటాయి. ఈ పండ్లలో ఆరోగ్యానికి మేలు చేసే ఫైటోన్యూట్రియంట్లు ఎక్కువ. అలానే, విటమిన్లు బి 1,2,3, సి,ఇ,కెతో పాటు పొటాషియం, జింక్ దీన్నుంచి తగినంతగా శరీరానికి అందుతాయి.

✦ వీటిలో జీర్ణక్రియను మెరుగుపరిచే పీచు సమృద్ధిగా ఉంటుంది. ఇది పేగు కదలికను సులభతరం చేస్తుంది. జీర్ణసంబంధిత వ్యాధులతో బాదపడే వారు రోజువారీ ఆహారంలో నీటిని చేర్చుకుంటే ఉపశమనం ఉంటుంది.

✦ మల్బరీల్లో ఉండే పీచు బరువుని తగ్గిస్తుంది. క్యాన్సర్ కణాలను నిర్మూలించే ఆంతో సైనిన్‌లు ఇందులో పుష్కలంగా ఉండి పెద్దపేగు, చర్మ, ప్రొస్టేట్ క్యాన్సర్లను దరిచేరనివ్వవు.

✦. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్తనాళాల పనితీరుని మెరుగు పరుస్తాయి. దీంతో గుండె, ఇతర శరీర భాగాలకి రక్తప్రసరణ సరిగ్గా జరిగి రక్తపోటు అదుపులో ఉంటుంది. ఐరన్ శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఎర్రరక్తకణాలూ వృద్ధి చెందుతాయి.

✦ రోగనిరోధకశక్తిని మెరుగు పరచడంలోనూ మల్బరీలు ప్రధానపాత్ర పోషిస్తాయి. వీటిలో ఉండే విటమిన్-సి ఇన్‌ఫెక్షన్లను దరిచేరనీయదు.

✦విటమిన్-కె, కాల్షియం, ఐరన్ పోషకాలు ఎముకలు గుల్లబారకుండా కాపాడతాయి. □

**చెలి చిట్కా**

బతానీలను ఎనిమిది గంటల పాటు నానబెడితే రెండు రెట్లు విటమిన్లు పెరుగుతాయి. □

# మిలియరీ టి.బి

**ఆరోగ్య భాగ్యం**




**డాక్టర్ కె.ఉమాదేవి**
**తిరుపతి**

ఇది క్షయవ్యాధి యొక్క ఒక రూపం. ఇది ప్రాణాంతకమైన క్షయవ్యాధి. ఇది ప్రైమరీ ఇన్ఫెక్షన్ సోకిన కొన్నివారాలకి వస్తుంది. పెద్ద సంఖ్యలో బ్యాక్టీరియా రక్తంలో, లింఫ్ ద్వారా ప్రయాణించి శరీరమంతటా వ్యాపించినపుడు వస్తుంది. ఇది అనేక అవయవాల్ని ప్రభావితం చేయడం వల్ల దీన్ని డిసెమినేటెడ్ టి.బి. అని అంటారు. ఇది జనరలైజ్డ్ మాసివ్ ఇన్ఫెక్షన్ అని అంటారు. ఇది అన్ కంట్రోలబుల్ ట్యూబర్క్యులోసిస్. ఇది ఊపిరితిత్తులోని అల్వియోలార్ కణాలు దెబ్బతినడం వల్ల మానక్రోఫేజ్‌లతో చుట్టబడి గ్రాన్యులోమాని ఏర్పరుస్తాయి. ఇవి చిన్నచిన్న మిల్లెట్ గింజల మాదిరి ఉండడం వల్ల దీనికి మిలియరీ ట్యూబర్క్యులోసిస్ అని పేరు వచ్చింది. ఇది లాటిన్ పదం మిలియారియస్ నుండి వచ్చింది. 1700లో జాన్ జాకబ్ మాంగెటనఅనే శాస్త్రవేత్త మెదట దీన్ని గుర్తించడమైనది. ఇది అంటువ్యాధి అని చెప్పవచున ఇవి ఆక్టివ్, విసరల్, కేషియస్ ట్యూబర్‌కుల్స్ లేదా నోడ్యుల్స్ అని చెప్పవచ్చు. ఇది లివర్ (40%), లంగ్స్ (70%), ప్లీహం (15%) క్లోమం (5%) కిడ్నీ, ఎడ్రినల్ గ్రంథులు, ఎముక యజ్జ, పెరికార్డి యం, కండ్లు, కేంద్రీయ నాడీ మండలం, లింఫాటిక్ సిస్టమ్ వంటి అవయవాల్ని ఎఫెక్ట్ చేస్తుంది. దీన్నే క్షయవ్యాధి క్యూటిస్, అక్యుటా జెనరలిసాటా, క్షయవ్యాధి క్యుటిస్ డిస్సెమినాటా అని కూడా అంటారు. ఇది పల్మోనరీ కేసుల్లో 2%, ఎక్స్‌ట్రా పల్మోపరీ కేసుల్లో 20% వ్యాప్తి చెందిన క్షయవ్యాధి ఇది 10-30% పెద్దలు, 20-40% పిల్లల్లో వస్తుంది.

**కారణాలు :** హెచ్ఐవి పోషకాహారలోపం, అపరిశుభ్రత. రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేయని వ్యక్తుల్లో ఇది సర్వసాధారణం దీన్నే 'ఇమ్యూనోకాంప్రమైజ్' అంటారు. రక్తం, లింఫ్‌లో వేల సంఖ్యలో ట్యూబర్‌కుల్ బాసిల్లై గ్రాన్యులోమాటస్ రియాక్షన్‌ను కల్గి ఉంటాయి. దీనివల్ల ఊపిరితిత్తుల గాయాలు గ్రాన్యులోమాటస్ లోని మాక్రోఫాజ్‌లు మరియు లింఫోసైట్స్ కేసియస్ నెక్రోసిస్‌తో లేదా లేకుండా ఉంటాయి. ఇది టి.బి. కాంప్లికేషన్ వల్ల వస్తుంది. ఇది స్త్రీలలోకన్నా పురుషుల్లోనే ఎక్కువగా వస్తుంది.

**వ్యాధి లక్షణాలు :** నీరసం, ఆయాసం, జ్వరం, రాత్రిళ్ళు చెమలు కారడం, కడుపునొప్పి, రక్తంతో కఫం రావడం తలనొప్పి ఆకలి తగ్గడం, లింఫ్ గ్రంథుల వాపు, జలోదరం, ప్లూరల్ ఎఫ్యూజన్. జ్వరం ఉదయాన ఎక్కువగా రావడం ఉంటుంది. వ్యక్తిత్వంలో మార్పు, మెంటల్ ఛేంజ్స్ రావడం వంటి వ్యాధి లక్షణాలుంటాయి. రక్తహీనతతో పాలిపోయి ఉంటారు.



**పిల్లలు :** విరేచనాలు, వాంతులు, ఫిట్స్, తలనొప్పి, జాండీస్, మెడ బిగదీయడం, వెలుతుర్ని చూడలేక పోవడం లివర్, స్ప్లీన్ వాపు రావడం, పోషకాహారలోపం, బరువు తగ్గడం, దగ్గు, ఆయాసం జ్వరం, రాత్రిళ్ళు చెమటలు పట్టడం వంటి వ్యాధి లక్షణాలుంటాయి. కొందరిలో జ్వరం ఉండదు. కాని శరీరం శుషించిపోయి మెటస్టాటిక్ కార్సినోమాలాగా ఉంటుంది. దీన్ని క్రిప్టిక్ మిలియరీ టి.బి. అని అంటారు. ఇది ముసలివారిలోలో ఎక్కువగా కన్పిస్తుంది. క్లినికల్‌గా వ్యాధి తీవ్రతను బట్టి రెండు రకాలుగా ఉంటుంది. □

# శని త్రయోదశి

**ఆధ్యాత్మికం**



భూమిపై, అక్కడ నివసించే జీవజాలం పై నవగ్రహాల ప్రభావం ఎప్పుడూ వుంటుంది. అన్ని గ్రహాలలోకీ ముఖ్యంగా శనిగ్రహానికి భయపడని మనిషి వుండరు. ఎందుకంటే శని యొక్క ప్రతికూల దృష్టికి వున్న శక్తి అటువంటిది కనుక. సూర్యభగవానుడు, ఛాయాదేవికి కలిగిన పుత్రుడే శని. యమధర్మరాజు, యమునలకు అగ్రజుడు. వారములలో శనివారం ఏడవది కనుక ఆయనకు ఏడు సంఖ్య అంటే ప్రీతి. ఆయన వాహనం కాకి. శని వల మాత్రమే కాక, మనిషికి కర్మానుసారంగా కూడా కష్టాలు ప్రాప్తిస్తాయి. దానిని ధర్మబద్ధంగా అమలుచేసే వాడు ఆయన. ప్రకోపిస్తే నానా యాతనల పాలుచేయటమేకాక, కరుణించిన వాళ్ళను అందలమెక్కించే శ్రేయోభిలాషి కూడా అవుతాడని చెప్తాయి. నువ్వులు, నల్లవస్త్రం, నీలం, ఇనుము, బద్దకం, అపతిశుభ్రత అన్నవి శనికి నిలయాలు. శని మహత్మంలో బృహస్పతి, దేవతలు, ఋషులు శని ప్రభావం వల్ల పడిన ఇబ్బందుల గురించీ వర్ణింపబడింది. పార్వతీదేవి నలుగు పిండికి ప్రాణంపోసి వినాయకోద్భవం జరిగినపుడు సకల దేవతలూ ఆశీర్వదించగా, శనిదేవుడు తల ఎత్తి చూడలేదని ఆమె కోపగించుకుంది. విధిలేక ఆయన చూసినందువల్లే మానవ రూపంలోని తలను కోల్పోవలసి వచ్చిందని 'బ్రహ్మవైవర్త పురాణం'లో చెప్పబడింది. విక్రమాదిత్య మహారాజుకూడా శనిగ్రహ పీడితుడే. అయితే, ఇందరిపై ప్రభావాన్ని నిరాటంకంగా చూపగలిగిన శని హనుమంతుని విషయంలో వెనుకడుగు వేయక తప్పలేదు. యధాప్రకారం ఆయననూ పట్టి పీడించాలని ప్రయత్నించగా ఆయన అమాంతంగా పెరిగిపోయి విదిలించి కొట్టాడట. సూర్యదేవుడు అదిచూసి హనుమంతుని భక్తితో పూజించిన వారికి శనిబాధలుండవనీ దీవించాడట. శనేశ్వరుడు స్వయంభుగా వెలసిన క్షేత్రం శని శింగణాపూర్. అహమద్ నగర్ జిల్లాలో వుంది. ఈ స్థల పురాణం ప్రకారం ఒకరోజు గొర్రెలకాపరి నేలను త్రవ్వుతుండగా ఆ ఇనుపచువ్వ ఒక రాయికి తగిలి రక్తం వచ్చిందట. అతని కలలోనే శనిదేవుడు కనిపించి తానే అక్కడ వెలసానని, నిత్యపూజలు, శనివారం తైలాభిషేకం చేయించాలని చెప్పారట. అంతే కాకుండా, తనకు ఎలాంటి గుడులూ కట్టకుండా అలా బహిరంగ దేశంలోనే వుంచమని చెప్పి, ఆ ఊళ్ళో దొంగతనాలు, దోపిడీలు జరగకుండా చూస్తానని వరం ప్రసాదించాడట. అందుకే, ఇప్పటికీ అక్క ఎవరింటికీ, షాపులకీ, కార్యాలయాలకూ తలుపులు వుండవు. శనేశ్వరునికున్న అతికొద్ది క్షేత్రాలలో ముంబైలోని దేవనార్, కర్ణాటక రాష్ట్రంలోని పావగడ మరియు తూర్పు గోదావరి జిల్లాలోని మందపల్లి ముఖ్యమైనవి. శని త్రయోదశి రోజున నువ్వులనూనె, బొగ్గులు, నల్ల వస్త్రం, ఇనుము, నవధాన్యాలు ఒక నల్లటి బట్టలో కట్టి దానమివ్వాలి. లేదా పారే నీటిలో వదలాలి. కాకికి ఆహారం పెట్టడం, పేదవారికి నల్లని వస్త్రదానం చేయటం మంచిది. శనివారం రోజున ఎటువంటి నూనెలుగానీ, తోలు సంబంధ వస్తువులు, గొడుగు, నవధాన్యాలను గానీ కొనకపోవటం చేయాలి. ఏ రాశి వాళ్ళయినా శని ప్రతికూలంగా వుంటే, లేదా ఏలినాటి శని దశ నడుస్తుంటే అష్టకష్టాలు పడతారు. కాబట్టి, శని యొక్క అనుకూల దృష్టికోసం శని త్రయోదశీ పూజ వలన శనిదేవుని ప్రసన్నం చేసుకోవటానికి తోడ్పడుతుంది. ఉపవాసంతో 108 సార్లు శనేశ్వర మంత్రాన్ని జపించి శుభానుగ్రహం పొందగలరు.

**- దేగల అనితాసూరి,**

# పని సులువు చేసే గ్లిజరిన్ !

గ్లిజరిన్‌నే గ్లిజరాల్ అని కూడా పిలుస్తారు. కూరగాయల నూనెలు, జంతువుల కొవ్వుల నుంచి తీసే నేచురల్ కాంపౌండ్ ఇది. పారదర్శకంగా ఉండే ఈ ద్రవానికి రంగూ, వాసనా ఉండదు. రుచిలో మాత్రం తియ్యగా ఉంటుంది. మరి దీంతో చాలా రకాల ప్రయోజనాలే ఉన్నాయట. అవేంటో తెలుసుకుందామా !



✪. మేకప్‌ని తొలగించడానికి కఠిన రసాయనాలున్న రిమూవర్లకు బదులుగా గ్లిజరిన్ వాడొచ్చు. ఇది సులువుగా తొలగించడమే కాదు. చర్మాన్నీ పొడిబార న్వివదు. ✪ పని చేశాక తరచూ చేతుల్ని శుభ్రపరచుకోవడం తప్పనిసరి. అయితే, డబ్బులు, పెట్టి హ్యాండ్‌వాష్ కొనేబదులు మీరే దాన్ని గ్లిజరిన్ సాయంతో తయారు చేయండి. మనం స్నానం చేయడానికి వాడే సబ్బు అరిగిపోయి చివర్లో చిన్న చిన్న ముక్కలుగా మిగిలిపోతుంది. వాటిని పారేయకుండా సేకరించి ఓ డబ్బాలో వేయండి. అందులో కాసిన్ని నీళ్ల ఐదారు చుక్కల గ్లిజరిన్, రెండు చుక్కల లావెండర్ నూనె జతచేస్తే సరి హ్యాండ్ వాష్ సిద్ధమైపోయినట్లే.

✪ గ్లిజరిన్‌ని ఎక్కువగా బేబీ ప్రొడక్ట్స్‌లో వాడతారు. ఇది చర్మాన్నీ, జుట్టునీ మృదువుగా మారుస్తుంది. అంతేకాదు ఫేషియల్ క్లీనర్‌గానూ, తేమనందించే టోనర్‌గానూ ఉపయోగపడుతుంది.

✪. తాళంచెవి సరిగా పనిచేయపోయినా, డబ్బాల మూతలు ఓ పట్టాన రాకపోయినా, చేతులకు గాజులు ఎక్కకపోయినా నూనె రాయడం సహజమే. దానికి బదులుగా ఈ సారి కాస్త గ్లిజరిన్ ప్రయత్నించండి. ఏ మాత్రం జిడ్డు లేకుండానే మీ పని ఎంత సులువుగా అయిపోతుందో చూడండి.

✪ పూల పరిమళాలు ఆహ్లాదాన్నిపంచుతాయి. అలంకరణలో కనువిందు చేస్తాయి. మరి ఇవి ఎక్కువ సేపు తాజాగా ఉండాలంటే మాత్రం వాటిని ఉంచే నీళ్లల్లో రెండు చుక్కల గ్లిజరిన్ కలిపి చూడండి. □

# సెలవుల్లో సరదాగా..

వేసవి సెలవులు మొదలైన నాటి నుంచి జరిగే ప్రతి విషయమూ పిల్లలకెంతో నచ్చుతుంది. ఎన్నో మధుర అనుభూతుల్ని అందిస్తుంది. వాటిని పదిలంగా భద్రపర్చుకునే అవకాశం ఇవ్వండి. వారికి నచ్చేవన్నీ పొందుపరుస్తూ ఓ చక్కని స్క్రాప్ బుక్ తయారు చేసుకోనివ్వండి. కెమెరాలో నచ్చిన ప్రదేశాలూ, వస్తువులూ, వ్యక్తులను బంధించి.. వాటి కాపీలను అందులో జత చేస్తూ మనసు చెప్పినట్లు రాయనివ్వండి. ఎంత ఉత్సాహంగా చేస్తారో మీరే చూడొచ్చు. ఈ పని వారి సమయాన్ని చక్కగా సద్వినియోగం చేస్తుంది. చిన్నారుల ఊహలకూ, ఆలోచనలకూ ఊతం ఇస్తుంది. బంధాలనూ, చక్కగా వ్యక్తపరిచేందుకు తోడ్పడుతుంది. □



# ఐపిఎల్‌లో అత్యధికంగా..
# చెన్నై, ముంబైకే టైటిల్స్

## ప్లే ఆఫ్స్‌కు 12 సార్లు సూపర్ కింగ్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజను 18కి సంబంధించి లీగ్ దశ దాదాపు ముగింపుకు వచ్చేసింది. ఇక మిగిలింది ప్లే ఆఫ్, ఫైనల్ మ్యాచ్‌లే. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకూ జరిగిన ఐపీఎల్ సీజన్లలో అత్యధికసార్లు టైటిల్ గెల్చిన జట్లుగా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ నిలిస్తే కేకేఆర్ జట్టు మూడు సార్లు టోర్నీ గెల్చుకుంది. అయితే కొన్ని జట్లు టైటిల్ గెలవకపోయినా అత్యధిక సార్లు ప్లే ఆఫ్ చేరాయి. ఈ 18 సీజన్లలో చెన్నై సూపర్ కింగ్స్ 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఇదే జట్టు 12 సార్లు అత్యధికంగా ప్లే ఆఫ్స్ చేరింది. ఈ జట్టు తాజాగా ఐపీఎల్ 2023లో టోర్నీ గెల్చుకుంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్ తరువాత అత్యధికంగా ప్లే ఆఫ్ చేరిన జట్టుగా ముంబై ఇండియన్స్ గుర్తింపు తెచ్చుకుంది. 10 సార్లు ప్లే ఆప్ చేరగా 5 సార్లు టైటిల్ గెల్చుకుంది. ఈ జట్టు చివరిసారిగా 2020లో టైటిల్ సాధించింది. ఇక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేకపోయిన ఆర్సీబీ 10 సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈ సీజన్‌లో 12 మ్యాచ్‌లలో 17 పాయింట్లు సాధించి 2వ స్థానంలో ఉంది.

కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు ఇప్పటి వరకు 8 సార్లు ప్లే ఆఫ్‌కు చేరింది. మూడు సార్లు ట్రోఫీ గెల్చుకుంది. 2012, 2014 తరువాత గత ఏడాది 2024లో టైటిల్ గెల్చుకుంది. ఈసారి మాత్రం ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటి వరకు 7 సార్లు ప్లే ఆఫ్ చేరగా రెండు సార్లు టైటిల్ గెల్చుకుంది. 2009లో దెక్కన్ ఛార్జర్స్ పేరుతో 2016లో ఎస్ఆర్‌హెచ్ పేరుతో గెల్చుకుంది. గత ఏడాది 2024లో ఫైనల్‌లో పరాజయం చెందింది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు 6 సార్లు ప్లే ఆఫ్ చేరాయి. రాజస్థాన్ రాయల్స్ 2008లో ఓసారి టైటిల్ గెల్చుకుంది. ఈసారి ప్లే ఆఫ్ చేరలేకపోయింది. ఇక ఢిల్లీ కేపిటల్స్ ఒక్కసారి కూడా టైటిల్ గెలవలేదు. 2020లో ఫైనల్ వరకు చేరింది. పంజాబ్ కింగ్స్ లెవెన్ 3 సార్లు ప్లే ఆఫ్ చేరింది కానీ టైటిల్ గెలవలేకపోయింది. ఈసారి 17 పాయింట్లతో ఇప్పటికే ప్లే ఆఫ్ స్థానం ఖాయం చేసుకుంది. ఇక గుజరాత్ టైటాన్స్ జట్టు తొలి సీజన్ 2022లోనే ఛాంపియన్‌గా నిలిచింది. ఇప్పుడు మూడోసారి ప్లే ఆఫ్ చేరింది. లక్నో సూపర్ జెయింట్స్ రెండు సార్లు ప్లే ఆఫ్ చేరింది. ఈసారి ప్లే ఆఫ్‌కు ముందే నిష్క్రమించింది.






## జూ. ప్రపంచ కప్ షూటింగ్‌లో
# కనక్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** జూనియర్ ప్రపంచ కప్-2025లో భారత్ ఖాతాలో తొలి బంగారు పతకం చేరింది. భారత్ షూటర్ కనక్ పసిడి పతకంతో మెరిసింది. జర్మనీలోని సుహ్లాలో జరుగుతున్న అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచ కప్‌లో భాగంగా శుక్రవారం షూటర్ కనక్ భారతదేశానికి తొలి బంగారు పతకాన్ని అందించింది. గత సంవత్సరం లిమాలో జరిగిన జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజత పతక విజేత కనక్, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లో 239 పాయింట్లు సాధించి పసుపు లోహాన్ని కైవసం చేసుకుంది. ఆమె రెండుసార్లు ఒలింపియన్ మరియు ప్రస్తుత యూరోపియన్ ఛాంపియన్ అయిన మోల్డోవాకు చెందిన అన్నా డుల్సేను 1.7 పాయింట్ల తేడాతో అధిగమించింది. చైనీస్ తైపీకి చెందిన చెన్ యెన్‌చింగ్ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. అదే సమయంలో, మరో భారత షూటర్ ప్రాచి ఐదవ స్థానంలో నిలిచింది. ఇతర ఈవెంట్లలో, భారత్‌కే చెందిన వంశిక తివారీ, యశస్వి రాథోడ్ మరియు మోహికా సిసోడియా వరుసగా 15వ, 19వ, 28వ స్థానాల్లో నిలిచారు. పురుషుల స్కీట్ విభా గంలో, హర్మెహర్ సింగ్ లల్లీ తృటిలో ఫైనల్స్‌కు దూరమ య్యాడు. 117 పాయింట్లతో క్వాలిఫయర్స్‌లో ఏడవ స్థానంలో నిలిచాడు. అంతకుముందు అడ్రియన్ కర్మాకర్ 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో రజతంతో భారత్ పతక ఖాతాను తెరిచింది. స్కీట్ షూటర్ రైజా ధిల్లాన్ అద్భుతమైన ప్రదర్శనతో రజత పతకాన్ని సాధించింది. 21ఏళ్ల ధిల్లాన్ ఫైనల్స్‌లో తన 60 షాట్‌లలో 51 షాట్‌లను బద్దలుకొట్టింది, అలాగే 53షాట్‌లతో స్వర్ణం సాధించిన గ్రేట్ బ్రిటన్‌కు చెందిన ఫోబ్ బోడ్లీస్కాట్ తర్వాత రెండవ స్థానంలోనిలిచింది. ఈ ఈవెంట్‌లో ప్రస్తుత స్టాండింగ్స్ ప్రకారం భారత్ మొత్తం మూడు పతకాలతో ముందంజలో ఉంది.

# చెలరేగిన ఇంగ్లాండ్

## జింబాబ్వేపై 498 పరుగుల భారీ స్కోర్

**న్యూఢిల్లీ:** జింబాబ్వేతో జరుగుతున్న తొలి టెస్టులో ఇంగ్లాండ్ బ్యాటర్లు చెలరేగి ఆడుతున్నారు. నాటింగ్ హమ్ వేదికగా ట్రెంట్ బ్రిడ్జ్ లో ప్రారంభమైన మ్యాచ్‌లో తొలి రోజే భారీ స్కోర్ చేయడం విశేషం. పసికూన జింబాబ్వేపై ఇంగ్లాండ్ ప్రతాపం చూపించారు. ఆడుతుంది టెస్ట్ అయినప్పటికీ వన్డే తరహాలో బ్యాటింగ్ చేస్తూ ప్రత్యర్థికి చుక్కలు చూపించారు. దీంతో తొలి రోజే ఇంగ్లాండ్ 88 ఓవర్లలో 498 పరుగుల భారీ స్కోర్ చేయడం విశేషం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ కు దిగిన ఇంగ్లాండ్ కు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. తొలి వికెట్ కు ఏకంగా 231 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని మాధవీర విడగొట్టాడు. హిట్టింగ్ తో 134 బంతుల్లోనే 140 పరుగులు చేసిన బెన్ డకెట్ ఔటయ్యాడు. ఈ దశలో క్రాలీ, ఓలీ పోప్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లారు. రెండో వికెట్ కు వీరిద్దరూ 137 పరుగుల భాగస్వామ్యం నిర్మించారు. ఈ క్రమంలో సెంచరీ చేసిన క్రాలీ 124 పరుగుల వద్ద సికిందర్ రాజా బౌలింగ్ లో ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనుదిరిగాడు. ఆ తర్వాత పోప్, రూట్ కలిసి మరో సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పడం విశేషం. రూట్ 34 పరుగులు చేసి ఔటైనా పోప్ 170 పరుగులు చేసి జెయంగా నిలిచాడు. టాపార్డర్ లో ముగ్గురు సెంచరీలతో అదరగొట్టడంతో తొలి రోజు అట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 498 పరుగులు చేసింది. క్రీజ్ లో పోప్ (169), హ్యారీ బ్రూక్ (9) ఉన్నారు. జింబాబ్వే బౌలర్లలో మధవీర,సికిందర్ రాజా, ముజరభని తలో వికెట్ పడగొట్టారు.



# యూరప్‌లో జూన్ 7 నుండి హాకీ లీగ్

## భారత్ పురుషుల జట్టు ప్రకటన

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ హాకీ ప్రొ లీగ్‌కు ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. జూన్ 7వ తేదీ నుండి యూరప్‌లోని ఆమ్‌స్టెల్‌వీన్, నెదర్లాండ్స్, అంట్వెర్ప్, బెల్జియంలో భారత్ పురుషుల హాకీ జట్టు పర్యటించనుంది. 7, 9వ తేదీల్లో నెదర్లాండ్స్‌తోను, 11, 12 తేదీల్లో అర్జెంటీనాతో భారత్ జట్టు తలపడనుంది. తదుపరి 14, 15 తేదీల్లో ఆస్ట్రేలియాతోను, 21, 22 తేదీల్లో బెల్జియంతో మ్యాచ్‌లు ఆడనుంది. ఈ నేపథ్యంలో 24 మందితో కూడిన భారత్ జట్టును భారత్ హాకీ సమాఖ్య ప్రకటించింది. అనుభవజ్ఞులు, యువ ప్లేయర్లతో భారత్ హాకీ జట్టును సమతూకంగా ఏర్పాటు చేశారు. హాకీ ప్రపంచ కప్‌కు అర్హత సాధించిన నేపథ్యంలో ప్రతీ పాయింట్



కీలకం కావడంతో అన్ని మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించేందుకు పట్టుదలతో జట్టును నిర్మించింది. ఇక భారత్ పురుషుల హాకీ జట్టులో గోల్ కీపర్స్‌గా కృషన్ బహదూర్ పాఠక్, సూరజ్, డిఫెండర్లుగా సుమిత్, అమిత్ రోహిదాస్, జుగ్‌రాజ్ సంగ్, నీలమ్ సంజీవ్, హర్మన్ ప్రీత్ సింగ్, జర్మన్ ప్రీత్ సింగ్, సంజయ్, యశ్ దీప్ సివాచ్, మిడ్ ఫిల్డర్లుగా రాజ్‌కుమార్ షాల్, నీలకంఠ శర్మ, హార్తిక సింగ్, రాజిందర్ సింగ్, మన్ ప్రీత్ సింగ్, వివేక్ సాగర్ ప్రాద్, శంషేర్ సింగ్, ఫార్వర్డ్స్‌గా గుర్జాంత్ సింగ్, అభిషేక్, శైలానంద్ లక్రా, మన్‌దీప్ సింగ్, లలిత్ కుమార్ ఉపాధ్యాయ్, దిల్ ప్రీత్ సింగ్, సుఖ్‌జీత్ సింగ్ ఉన్నారు.

# కొరియా ఓపెన్‌లో మెరిసిన సంధు

**న్యూఢిల్లీ:** కోలోన్ కొరియా ఓపెన్‌లో కఠినమైన పోటీ మధ్య యువరాజ్ సంధు మెరిశాడు. ఆసియా టూర్‌లో భాగంగా కోలోన్ కొరియా ఓపెన్‌లో చోటు దక్కించుకున్న ఏకైక భారతీయుడిగా యువరాజ్ సంధు నిలిచాడు. సంధు 2వ ఓవర్ 73తో ముగించి 48వ స్థానంలో నిలిచాడు. కొరియాకు చెందిన యుజున్ జంగ్ సవాలుతో కూడిన మొదటి రౌండ్‌ను నడిపించాడు.

సంధు 10వ హోల్ నుండి ఆట ప్రారంభించి, బర్డీతో ఓపెనింగ్ చేశాడు, మరో రెండు బర్డీలు మరియు రెండు బోగీలను సాధించి మొదటి తొమ్మిదిలో వన్ అండర్‌గా నిలిచాడు. అయితే, వెనుక తొమ్మిదిలో మూడు బోగీలను పడగొట్టడం వలన అతని స్కోరు 73కి చేరుకుంది. ఇక ఇంతలో, జీవ్ మిల్కా సింగ్ మరియు ఎస్ఎస్‌పి చౌరాసియా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సింగ్ 6 ఓవర్లలో 77 పరుగులు చేసి 110వ స్థానంలో నిలిచాడు, చౌరాసియా 10 ఓవర్లలో 81 పరుగులు చేసి 137వ స్థానంలో నిలిచింది.




# స్టాక్స్ వర్సెస్ బాండ్లు..

**ముంబై, మే 23:** స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం అనేది కాస్త రిస్క్‌తో కూడిన వ్యవహారం అయినప్పటికీ, అధ్యయనం అదేవిధంగా మార్కెట్ పట్ల అవగాహన పెంచుకొని, నిపుణుల సలహాలు పాటిస్తూ ముందుకు వెళితే దీర్ఘకాలికంగా మంచి రిటర్న్లు పొందే అవకాశం ఉంటుంది. అయితే స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు అనేవి రిస్క్ వ్యవహారం అని చెప్పవచ్చు. ముఖ్యంగా అంతర్జాతీయ జాతీయ పరిణామాలు వీటిని ప్రభావితం చేస్తూ ఉంటాయి. దీంతో పాటు స్టాక్ మార్కెట్‌కు బదులుగా బాండ్ మార్కెట్ కూడా ఉంటుంది. వీటిని కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వ సంస్థలు కూడా విడుదల చేస్తూ ఉంటాయి. ఈ బాండ్ల విలువ అనేది ఆ సంస్థల పెర్ఫార్మన్స్‌ను బట్టి ఉంటుంది. ఇండియన్ బాండ్ మార్కెట్లో కూడా కనిపిస్తోంది. కార్పొరేట్ బాండ్ మార్కెట్ 2.69 లక్షల కోట్ల డాలర్ల స్థాయిని అధిగమించింది. ముఖ్యంగా సెబి రూల్స్ మార్చడంలో ఈ సారి బాండ్ మార్కెట్లో చక్కటి పెర్ఫార్మెన్స్ కనిపిస్తోంది. ముఖ్యంగా కార్పొరేట్ బాండ్ల ఫేస్ వాల్యూను రూ.10 లక్షల నుంచి రూ.10వేలకి తగ్గించడం ద్వారా చిన్న పెట్టుబడి దారులు కూడా బాండ్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం సులభంగా మారింది. మరోవైపు గ్లోబల్ బాండ్ ఇండెక్స్‌లో భారత్ ఎంట్రీ ఇవ్వడం జెపిమోర్గాన్, బ్లూమ్‌బర్గ్, ఎఫ్‌టిఎస్ఇ రుసేల్ వంటి గ్లోబల్ ఇండెక్స్‌లలో భారత్ బాండ్ మార్కెట్లో విదేశీ పెట్టుబడుల పెద్ద ఎత్తున రావడం ప్రారంభించాయి. అయితే ఆర్‌బిఐ వడ్డీరేట్లు తగ్గించినట్లయితే మాత్రం బాండ్లపై వడ్డీ ధర తగ్గుతుంది. తద్వారా తక్కువ ఆదాయం లభిస్తుంది. ఆదాయాన్ని బట్టి బేరేజు వేసుకున్నట్లయితే బాండ్లు స్థిరమైన ఆదాయం అందిస్తాయి. ఎఎఎ రేటింగ్ ఉన్న బాండ్లు ఏడు నుంచి ఎనిమిది శాతం రాబడి అందిస్తాయి. అదే స్టాక్ మార్కెట్లో అయితే రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో అధిక రాబడి కూడా లభించే అవకాశం ఉంటుంది. సాధారణంగా బాండ్లు మూడు రకాలుగా ఉంటాయి. షార్ట్ టెర్మ్: వీటిలో ప్రధానంగా ఎఎఎ షార్ట్ టెర్మ్ బాండ్లు ముఖ్యమైనవి. అలాగే రెండోది మిడ్ టెర్మ్: బాండ్లు, స్టాక్స్ మిక్స్ అయి ఉంటాయి. లాంగ్ టెర్మ్ 7 సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం ఉంటాయి.




## ఈ యేడాదిలో అత్యధిక స్కూటర్ విక్రయాలు ఇవే..

**న్యూఢిల్లీ, మే 23:** భారతదేశం వరుసగా రెండవ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీవీలర్ల మార్కెట్‌గా నిలిచింది. గత సంవత్సరం భారతదేశంలో ఎలక్ట్రిక్ త్రీవీలర్ల అమ్మకాలు దాదాపు 20 శాతం పెరిగి దాదాపు ఏడు లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. ఈ సమాచారం అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఎ) నివేదికలో అందించింది. ప్రపంచ ఎలక్ట్రిక్ త్రీవీలర్ మార్కెట్లో భారతదేశం



అత్యధిక వృద్ధిని సాధిస్తోందని పారిస్‌కు చెందిన ఎనర్జీ రెగ్యులేటర్ తన గ్లోబల్ 'ఇవి' ఔట్‌లుక్2025 లో తెలిపింది. గత సంవత్సరంతో పోలిస్తే ప్రపంచ వ్యాప్తంగా త్రీవీలర్ మార్కెట్ ఐదు శాతం క్షీణించినప్పటికీ, ఎలక్ట్రిక్ త్రీవీలర్ అమ్మకాలు 2024 నాటికి 10 శాతం కంటే ఎక్కువ పెరిగి 1 మిలియన్ వాహనాలను దాటవచ్చని అంచనా. మొత్తం త్రీవీలర్ అమ్మకాలలో ఎలక్ట్రిక్ త్రీవీలర్ అమ్మకాలు దాదాపు నాలుగింట ఒక వంతు వాటా కలిగి ఉన్నాయి. 2023 నాటికి ఇది 20శాతానికి పైగా పెరుగుతుంది. ఈ మార్కెట్ చాలా కేంద్రీకృతమై ఉంది. వీటిలో చైనా, భారత దేశం కలిసి మొత్తం ఎలక్ట్రిక్, సాంప్రదాయ త్రిచక్ర వాహనాల అమ్మకాలలో 90 శాతానికిపైగా వాటా కలిగి ఉన్నాయి. గత మూడు సంవత్సరాలుగా చైనాలో మూడు చక్రాల వాహనాల విద్యుదీకరణ 15శాతం కంటే తక్కువగా స్తబ్దుగా ఉందని నివేదిక పేర్కొంది. 2023లో భారతదేశం చైనాను అధిగమించి ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ త్రీవీలర్ల మార్కెట్‌గా అవతరించింది. 2024లో ఈ స్థానాన్ని నిలుపుకుంది. అమ్మకాలు సంవత్సరానికి 20 శాతం పెరిగి దాదాపు 700,000 వాహనాలకు చేరుకున్నాయి. 2024లోవిద్యుత్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 57శాతం వాటాను కలిగిఉంటాయి. ఇది గత సంవత్సరం కంటే మూడుశాతం ఎక్కువ. కొత్తపిఎంఇ- డ్రైవ్ పథకం కింద విధాన మద్దతు కారణంగా ఈపెరుగుతున్న ధోరణి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈపథకం కింద 2024లో వాణిజ్య ఉపయోగం కోసం 3,00,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ త్రీవీలర్లకు మద్దతు ఇవ్వడానికి బడ్జెట్ కేటాయించింది. చైనా, భారతదేశం, ఆగ్నేయాసియా ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర, త్రిచక్ర వాహన మార్కెట్లు అని, 2024లో ఈ వాహానాల ప్రపంచఅమ్మకాలలో 80 శాతంవాటాను కలిగి ఉన్నాయని ఐఇఎ తెలిపింది.

# టాటా ఏస్ వాహనాల కోసం ప్రత్యేక కిట్

**ముంబై, మే 23:** ఇటీవల కాలంలో గ్రామీణ ప్రాంత యువత కొంత మంది వస్తు రవాణాకు అనుగుణంగా ఉండే టాటా ఏస్ వాహనాలను కొనుగోలు చేసి వాటి ద్వారా జీవనోపాధి పొందుతున్నారు. అయితే వారికి టాటా ఏస్ నిర్వహణ ఖర్చు ముఖ్యంగా డీజిల్ ఖర్చు అధికంగా ఉంటుంది. ఈ ఖర్చును తగ్గించుకునేలా ఓ కంపెనీ 'ఇవి' కిట్‌ను విడుదల చేశారు. సాంప్రదాయ ఐసీఈ ఇంజిన్ నుంచి ఎలక్ట్రిక్ వాహానాలుగా మార్చడానికి రూపొందించిన రెట్రోఫిట్ కిట్‌ను సన్ మొబిలిటీ బ్లూవీల్ భాగస్వామ్యంతో విడుదల చేసింది. ఈ కొత్త ఈవీల భారీ ధర లేకుండా ఫ్లీట్ ఆపరేటర్లు ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడాన్ని సులభతరం చేస్తుందని ఆ కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. సన్ మొబిలిటీకు సంబంధించిన బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీని సమగ్రపరచడం ద్వారా ఈ కిట్లు టాటా ఏస్ వాహానాలను మార్చుకోదగిన బ్యాటరీలతో ఎలక్ట్రిక్ యూనిట్లుగా పనిచేయడానికి వీలు కల్పిస్తాయి. తద్వారా గణనీయమైన ఖర్చు ఆదాతో పాటు కార్యాచరణ ప్రయోజనాలను పొందవచ్చు. రెట్రోఫిట్ కిట్లు మొదట ఎన్‌సీఆర్ ప్రాంతంలో అందుబాటులో ఉంటాయి. భవిష్యత్‌లో ఇతర రాష్ట్రాలకు విస్తరించే ప్రణాళికలు ఉన్నాయని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. 'ఇవి' రెట్రోఫిట్టింగ్ అంటే పెట్రోల్, డీజిల్ లేదా సీఎన్‌జీ వాహానాన్ని ఎలక్ట్రిక్ వాహనంగా మార్చే ప్రక్రియ. అంతర్గత దహన యంత్రాన్ని ఎలక్ట్రిక్ మోటారుతో భర్తీ చేసి బ్యాటరీ ప్యాక్‌ను ఇన్‌స్టాల్ చేస్తారు. ఈ మార్పిడిలో వాహన అసలు నిర్మాణం, డిజైన్‌ను అలానే ఉంచుతూ మోటారు, బ్యాటరీ, తరచుగా కొత్త నియంత్రణ వ్యవస్థ వంటి కొత్త భాగాలను అమరుస్తారు. ఈ విధానం బ్రాండ్‌న్యూ 'ఇవి'ని కొనుగోలు చేయకుండా ఎలక్ట్రిక్ మొబిలిటీకి మారడానికి ఖర్చుతో కూడుకున్న మార్గాన్ని అందిస్తుంది. సీఎన్‌జీ వాహానాల నుండి మారుతున్న ఫ్లీట్ ఆపరేటర్లు నెలవారీ ఖర్చులో దాదాపు 30 శాతం తగ్గింపును ఆశించవచ్చు. డీజిల్ నుండి మారుతున్న వారు 40 శాతం వరకు ఆదా పొందుతారు. ఈ మార్పిడి ఆర్థిక ప్రయోజనాలను అందించడమే కాకుండా ఇప్పటికే ఉన్న వాహానాల జీవిత కాలాన్ని పొడిగించుకోవచ్చు. కొత్త రెట్రోఫిట్ సొల్యూషన్ ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణ వైపు ప్రభుత్వ ప్రోత్సాహానికి అనుగుణంగా ఉంటుంది. బ్రాండ్‌న్యూ వాహానాల్లో పెట్టుబడి పెట్టకుండా నియంత్రణ ప్రమాణాలను పాటించడానికి టాటా ఏస్ వాహనదారులకు ఆచరణాత్మక ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది.



# వాణిజ్యం

## ఇపిఎఫ్ఒలో అమలైన ఐదు కీలక మార్పులు

**ముంబై, మే 23:** ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఇపిఎఫ్ఒ) 2025 సంవత్సరంలో తన సభ్యుల కోసం అనేక ప్రధాన మార్పులను చేసింది. ఇది ప్రక్రియలను సులభతరం, డిజిటల్, పారదర్శకంగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మార్పులు ఉద్యోగులకు మాత్రమే అను కూలమైనవి కావు. కానీ అది వారి పొదుపు, పెన్షన్ సంబంధిత విషయాలను కూడా ప్రభావితం చేస్తుంది. ఈ ఐదు ప్రధాన మార్పులను మనం అర్థం చేసుకుందాం. ఇప్పుడు ఇపిఎఫ్ఒలో మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేయడం చాలా సులభం అయింది. మీ యూనివర్సల్ అకౌంట్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయబడి ఉంటే, మీరు మీ పేరు, పుట్టిన తేదీ, లింగం, జాతీయత, తల్లిదండ్రుల పేరు, వైవాహిక స్థితి, జీవిత భాగస్వామి పేరు, ఉద్యోగ ప్రారంభ తేదీ వంటి వివరాలను ఎటువంటి పత్రం లేకుండా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయవచ్చు. అయితే, అక్టోబర్ 1, 2017కి ముందు గీతివి సృష్టించబడిన వారు, కొన్ని సందర్భాల్లో కంపెనీ నుండి అనుమతి తీసుకోవలసి ఉంటుంది. ఈ మార్పు ఉద్యోగుల సమయం, శ్రమను ఆదా చేయడంలో సహాయపడుతుంది. గతంలోఉద్యోగాలు మారేటప్పుడు పీఎఫ్ బదిలీ చేయడం సంక్లిష్టమైన, సమయం తీసుకునే ప్రక్రియ. దీనికి కంపెనీ ఆమోదం అవసరం. కానీ జనవరి 15, 2025 నుండి ఇపిఎఫ్ఒ దానిని సులభతరం చేసింది. ఇప్పుడు చాలా సందర్భాలలో పాత లేదా కొత్త కంపెనీ ఆమోదం అవసరంఉండదు. మీ యుఎఎన్ ఆధార్‌తో లింక్ చేయబడి, వివరాలు (పేరు, పుట్టిన తేదీ, లింగం) సరిపోలితే, పీఎఫ్ బదిలీ వేగంగా జరుగుతుంది. ఇది మీ పొదుపు నిర్వహణ, కొనసాగింపును నిర్ధారిస్తుంది. జనవరి 1, 2025 నుండి ఇపిఎఫ్ఒ కేంద్రీకృత పెన్షన్ చెల్లింపు వ్యవస్థను ప్రారంభించింది. ఇప్పుడు పెన్షన్ ఎన్‌పిసిఐ ప్లాట్‌ఫామ్ ద్వారా నేరుగా ఏదైనా బ్యాంకు ఖాతాకు పంపబడుతుంది. గతంలో పెన్షన్ చెల్లింపు కోసం పెన్షన్ చెల్లింపు ఆర్డర్‌ని ఒక ప్రాంతీయ కార్యాలయం నుండి మరొక ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాల్సి వచ్చేది. దీని వలన ఆలస్యం జరిగింది. ఇప్పుడు ఈ ప్రక్రియ ముగిసింది. అలాగే, పెన్షనర్లు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్‌ను సులభంగా సమర్పించగలిగేలా కొత్త పిపిఒని యుఎఎన్‌తో లింక్ చేయడం తప్పనిసరి. అధిక జీతం ఆధారంగా పెన్షన్ తీసుకోవాలనుకునే ఉద్యోగుల కోసం పెన్షన్ నియమాలను ఇపిఎఫ్ఒ స్పష్టంచేసింది. ఇప్పుడు అందరికీ ఒకే ప్రక్రియ అనుసరించబడుతుంది. ఉద్యోగిజీతం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉండి, అతను అదనపు సహకారాలు చెల్లిస్తే అతను అధిక జీతంతో పెన్షన్ పొందవచ్చు. ప్రైవేట్ ట్రస్టులను నడుపుతున్న కంపెనీలు కూడా ఇపిఎఫ్ఒ నియమాలను పాటించాల్సి ఉంటుంది. ఈనియమం పెన్షన్‌మొత్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది. జనవరి 16, 2025న జాయింట్ డిక్లరేషన్ (జెడి) ప్రక్రియను సులభతరం చేయడానికి ఇపిఎఫ్ఒ కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. ఇప్పుడు తప్పు లేదా అసంపూర్ణ సమాచారాన్ని సరిదిద్దడం సులభం అవుతుంది. క్లెయిమ్‌ల ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా ఉంటుంది.




# ఎగుమతుల్లో భారత్ భేష్

**ముంబై, మే 23:** ఇటీవల విడుదలైన డేటా ప్రకారం దేశంలో పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి సాంప్రదాయ ఎగుమతులను అధిగమించి భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు గత మూడేళ్లల్లో బాగా పెరిగాయి. అమెరికాకు దాదాపు ఐదు రెట్లు, జపాన్‌కు దాదాపు నాలుగు రెట్లు పెరిగాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2023-24లో 15.57 బిలియన్ల డాలర్లు, 2022-23లో 10.96 బిలియన్ల డాలర్ల నుంచి 2024-25లో 24.14 బిలియన్ల డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో అత్యధిక వృద్ధిని నమోదు చేసిన మొదటి ఐదు దేశాలు అమెరికా, నెదర్లాండ్స్, ఇటలీ, జపాన్, చెక్ రిపబ్లిక్‌గా ఉన్నాయి. అమెరికాకు భారతదేశం ఎగుమతులు 2022-23లో 2.16 బిలియన్ల డాలర్ల నుంచి 2023-24లో 5.57 బిలియన్ల డాలర్లకు, 2024-25లో 10.6 బిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఎగుమతుల విషయంలో జపాన్‌లో కూడా గణనీయమైన ఎగుమతి వృద్ధి నమోదైంది. ఈ దేశానికి ఎగుమతులు 2022-23లో 120 మిలియన్ల డాలర్లకు నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 520 మిలియన్ల డాలర్లకు పెరిగాయి. ఈ వేగవంతమైన పెరుగుదల వల్ల స్మార్ట్ ఫోన్లు భారతదేశంలో అత్యధికంగా ఎగుమతి చేసిన వస్తువుల్లో ఒకటిగా మారిందని. పెట్రోలియం ఉత్పత్తులు, వజ్రాలు వంటి ఎగుమతులను అధిగమించడానికి దోహదపడిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారి తెలిపారు. ఉత్పత్తిసంబంధిత ప్రోత్సాహక (పీఎల్ఐ) పథకం వంటి ప్రభుత్వ పథకాల వల్ల వృద్ధి వేగంగా పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. 'మేక్ ఇన్ ఇండియా' సర్వీస్ నివేదిక ప్రకారం 2024లో భారతదేశ స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్, సామ్‌సంగ్ దాదాపు 94 శాతం వాటాను కలిగి ఉన్నాయి. 2024లో మేడ్ఇన్ ఇండియా స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు సంవత్సరానికి 6 శాతం పెరిగాయి. 2025లో భారతదేశంలో స్మార్ట్‌ఫోన్ తయారీ వృద్ధి అంచనా 2025లో రెండంకెలలో పెరుగుతుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.